ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

28-12-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 328, పేజీలు : 12 వెల : 6.50

**కాపులకు సిఎం పదవి కావాలనడంలో తప్పులేదు: మాజీ మంత్రి పేర్ని నాని** 2లో

**కారు ప్రమాదంలో ప్రధాని మోడీ సోదరుడు ప్రహ్లాద్ మోడీకి గాయాలు**



మంగళవారం ఫార్మా లారస్‌లో జరిగిన ప్రమాదాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

## ఫార్మా లారస్‌లో భారీ ప్రమాదం

### నలుగురు కార్మికులు మృత్యి, ఒకరికి తీవ్ర గాయాలు

### 42 నుంచి 75 లక్షల పరిహారం: యాజమాన్యం

**పరవాడ, డిసెంబరు 27, ప్రభాతవార్త:** ఫార్మాసిటిలో గల లారస్ యూనిట్-3లో పని ప్రదేశంలో ఉన్న కార్మికులు భద్రతా పరికరాలు ధరించి, భద్రతా చర్యలు మధ్య పనులు చేస్తుండగా రసాయన విస్ఫోటనం కారణంగా ప్రమాదం చోటు చేసుకుందని విచారణకు వచ్చిన ≫2

# 'సంక్షేమా'నికి లోటులేదు..

### చిత్తశుద్ధితో పథకాల అమలు

### విమర్శలు పరిశీలించి తప్పులు దిద్దుకోండి

### జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలి

### 2.79 లక్షలమంది లబ్ధిదారులకు రూ.590 కోట్లు వారి ఖాతాల్లో జమ: సిఎం జగన్



లబ్ధిదారులకు విడుదల చేసిన మొత్తాలకు సంబంధించిన భారీ చెక్కు నకలును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు 27 ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమ పథకాల అమలును ప్రభుత్వం చిత్తశుద్ధితో నిర్వహిస్తోందని సీఎం జగన్మోహనరెడ్డి అన్నారు.అయినప్పటికి పథకాల అమలుపై విమర్శలు వస్తే సీరియస్‌గా తీసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశాలను జారీ చేసారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంలో ఆరోపణలను పాజిటీవ్‌గా తీసుకుంటేనే మరింత సమర్ధవంతంగా వాటిని అమలు చేయగలమన్నారు.మనపై వచ్చే ఆరోపణల ఏమాత్రం నిజం ఉన్న సరి చేసుకునే దిశలో మనం అడుగులు వేయాలన్నారు.వివిధ కారణాలతో సంక్షేమ పథకాలు అందని వారికి సీఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయం నుంచి మంగళవారం కంప్యూటర్ బటన్ నొక్కి లబ్దిదారులకు డబ్బు జమ చేసారు.లబ్దిదారులకు విడుదల చేసిన మొత్తాలకు భారీ చెక్కు నకలును ఆవిష్కరించారు.జగనన్న చేదోడు,వైఎస్సార్ మత్స్యకార భరోసా, జగనన్న విద్యాదీవేన, వసతి దీవెన, అమ్మఒడి, వైఎస్సార్ కాపు నేస్తం సహా పలు పథకాలు ద్వారా లబ్దిని జమకూర్చారు.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2.79లక్షల మంది లబ్దిదారులకు రూ.590 కోట్లు నిధుల వారి ఖాతాల్లో జమవుతున్నాయి.అనంతరం వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా ఆయా జిల్లా కలెక్టర్లు, ఇన్‌చార్జీ మంత్రులు,లబ్దిదారులతో సీఎం జగన్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి లబ్దిదారుడికి నేరుగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నాని చెప్పారు.అర్హత ఉన్న ఏ ఒక్కరు సంక్షేమ పథకం అందక నష్టపోకూడదన్నారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు.వారి కృషి వల్లే గొప్ప వ్యవస్థ తీసుకురాగలిగామని చెప్పారు.కలెక్టర్లు బాగా పనిచేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ఏ మంచి పని చేసినా వక్రీకరిస్తున్నారన్నారు.ప్రతిదీ పాజిటీవ్ తీసుకుందామన్నారు. ఆరోపణల్లో నిజం ఉంటే మనల్ని మనం సరిచేసుకుందామన్నారు. అందులో వాస్తవం లేకపోతే ప్రెస్‌మీట్ పెట్టి గట్టిగా తిట్టండన్నారు. అలా చేస్తే వాళ్ళ తప్పు మనం ఎత్తి చూపినట్లు అవుతుందన్నారు. మన తప్పు ఉంటే ≫2



తమ ఇద్దరి పిల్లలతో నారాయణ, హరిత (ఫైల్)

## విహారంలో విషాదం

### అమెరికాలో గుంటూరు జిల్లా దంపతులు సరస్సులో గల్లంతు

### స్వగ్రామం పాలపర్రులో విషాదఛాయలు

**గుంటూరు, డిసెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు జిల్లాకు చెందిన ఎన్నారై కుటుంబంలో తీరని విషా దం చోటుచేసుకుంది. వివరాలు ప్రకారం జిల్లాలోని పెదనందిపాడు మండలం పాలపర్రుకు చెందిన ముద్దన నారాయణ, హరిత దంపతులు అమెరికాలో విహారయాత్రకు వెళ్లి గల్లంతయ్యారు. పాలపర్రు గ్రామానికి చెందిన ముద్దన నాగేశ్వరరావు కుమారుడు ముద్దన నారాయణ అనపర్రు గ్రామానికి చెందిన హరితతో 15ఏళ్ల క్రితం వివాహం జరిగింది. 2016నుంచి అమెరికాలో నారాయణ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా చేరారు. వీరికి ఇద్దరు కుమార్తెలు హర్షిత(12), పూజిత(6) ఉన్నారు. అక్కడి అరిజోనా ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. ఇదిలా ఉండగా, సోమవారం సాయంత్రం అమెరికాలోని ఆర్జోన్లో క్రిస్మస్ వేడుకలకు వెళ్తూ మార్గమధ్యంలో కారు దిగి నడిచి వెళ్తుండగా, సరస్సులోకి జారిపడి గల్లంతయ్యారు. గమనించిన స్థానికులు అధికారులకు సమాచారం అందించటంతో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హరితను గుర్తించిన రెస్క్యూటీం సీపీఆర్ చేసి ఆమె ప్రాణాలను కాపాడేందుకు ప్రయత్నించారు. అయినా ఫలితం దక్కలేదు. ఆమె మృతి చెందింది. కాగా నారాయణ ఆచూకీ ≫2

## మంత్రి విడదల రజనికి హైకోర్టు నోటీసులు

**విజయవాడ,డిసెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడుదల రజనికి రాష్ట్ర హైకోర్టు నోటీసులు జారీ చేసింది.గ్రానైట్ తవ్వకాలకు ఎన్‌వోసీ జారీ అంశంలో మంత్రి విడదల రజినికి హైకోర్టునోటీసులు జారీ చేసింది.ఇదే కేసులో కడప ఎంపీ అవినాష్‌రెడ్డి మామ ప్రతాప్‌రెడ్డికి కూడా హైకోర్టు నోటీసులు జారీ చేసింది.పల్నాడు జిల్లా మొరకపూడిలో 91 ఎకరాల అసైన్డ్ భూమిలో గ్రానైట్ తవ్వకాలకు సంబంధించి పలు ఆరోపణలు వచ్చాయి. ఈభూముల్లో గ్రానైట్ తవ్వకాలకు సంబంధించి రజనీ హస్తం ఉందంటూ ఒక పిటిషన్ హైకోర్టులో దాఖలైంది.దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ఈ అంశంపై పూర్తిస్థాయిలో ≫2

## జల్లికట్టుపై ఆంక్షలు

### కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల హెచ్చరిక

**చిత్తూరు, డిసెంబరు 27 ప్రభాతవార్త:** జిల్లాలో ఎక్కడైనా జల్లికట్టు నిర్వహిస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పేకాట ఆడుతున్న వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు లాటరీ విక్రయదారులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఎస్పీ రిశాంత్‌రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం ఎస్పీ రిశాంత్‌రెడ్డి జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ రిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ విజిబుల్ పోలీసింగ్ పెంచే విధంగా పోలీసులు విధులు నిర్వహించాలన్నారు. అలాగే ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత పెంచి చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై గట్టి నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలు తీసకోవడం వల్ల కలిగే దుష్ఫలితాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్‌లో వున్న వాహనాల వేలంను సత్వరం పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహిళా పోలీసులకు కేటా ≫2




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on Select models/ variants. ^Gold coin offer is valid on selected variants of Alto 800, S-Presso, WagonR, Celerio and Alto K10 value of coin may vary depending on variant. Gold coin offer is valid on booking and Invoicing done before 31st December 2022. **Terms & Conditions apply. Creative visualization. Finance scheme details mentioned in the Advertisement are at the sole discretion of the financier and terms and conditions as specified by the financier shall apply. Credit at the sole discretion of the bank. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. The black glass is the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Price applicable on the date of invoice shall be applicable. Above offers are valid till 31st December 2022.



## కాపులకు సిఎం పదవి కావాలనడంలో తప్పులేదు..

### మాజీ మంత్రి పేర్ని నాని సంచలన వ్యాఖ్య

### ప్రజలు సిఎంకు అనూహ్యంగా మద్దతిస్తున్నారని వెల్లడి

**విజయవాడ,డిసెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రజానీకం సీఎం జగన్‌కు అనుహ్య స్దాయిలో మద్ద తుగాఉన్నారని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. ప్రజాబలం సంపూర్ణంగా ఉందన్న ఆత్మవిశ్వాసం ఉన్నందునే తమ పార్టీ ఏ రాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోదన్నారు.సీఎం జగన్‌కు జనాదరణ తగ్గిం దని,జనం వ్యతిరేకంతో ఉన్నట్లు టీడీపీ,సీపీఐ, సీపీఎంలు కలలు కంటున్నాయన్నారు. జగన్ అంటే వారి వెన్నునుంచి భయం పుట్టుకు వస్తోందన్నారు. అందుకే జతకట్టి పోటీ చేద్దామనుకుం టున్నా రన్నారు. టీడీపీకి ప్రజల్లో బలం ఉంటే ఒంటరిగా పోటీ చేయాలన్నారు. సీపీఐ,సీపీఎంలు పేదలకు అన్యాయం చేసేందుకు కుట్రలు పన్నుతున్న టీడీపీ కొంగు పట్టుకుని వ్రేలాడుతున్నాయన్నారు. చంద్ర బాబు చెప్పినట్లు ఆడుతున్నారన్నారు.కాపులకు సీఎం పదవి ఇవ్వాలనే డిమాండ్‌లో తప్పులే దన్నారు.కాపుల సంక్షేమానికి తమ ప్రభుత్వమే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. కాపులుసంపూర్ణంగా తమపార్టీతోనే ఉన్నా రన్నారు. టీడీపీ,ఇతర విపక్షాల అఖిల పక్ష సమా వేశంలో ఆయా పార్టీల నాయకుల మాటలకు ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో తీవ్రస్దా యిలో ప్రత్యుత్తరమిచ్చారు. సీపీఐ రామకృష్ణ, నారాయణ చంద్రబాబు ఎక్కడ చిందు వేయమంటే అక్కడ వేస్తారన్నారు.ఈ కుహనా మేధావులు చంద్ర బాబు పక్కన చేరి పూటకో పొంతనలేని మాట మాట్లాడతారన్నారు. సోనియాగాంధీతో ఈ నాయ కులంతా కుమ్మక్కయి ఎన్ని కుట్రలు చేసినా తట్టు కుని జగన్ అధికారంలోకి వచ్చారన్నారు. మీ ధర్నా లకు వైకాంగ్రెస్ పార్టీలో చిన్న కార్యకర్త కూడా భయ పడేదిలేదన్నారు.జీతాలు ప్రతి నెల ఉద్యో గుల ఖాతాల్లో పడుతున్నాయన్నారు. జీతాలు రాక పోతే ఉద్యోగులు ఊరుకుంటారా? అని ప్రశ్నిం చారు. కోర్టు మొట్టి కాయలు వేసినా జనసేనకు బుద్ధి రావడం లేదన్నారు.ప్రతి ఆదివారం జగన్‌ను తిట్టడానికి ఒక అడ్డ గాడిద వస్తోందన్నారు. అడ్డ గాడిదలకు కూడా వాక్‌స్వాతంత్ర్యం ఉన్నట్లేగా అంటూ మండిపడ్డారు. కుప్పంలో ఇల్లు కట్టుకోవా లనే భయాన్ని చంద్రబాబులో కలుగ చేసింది సీఎం జగన్ అన్నారు. చంద్రబాబు అంటే వల్లమాలిన ప్రేమ ఉన్న కొంత మంది సమావేశమై ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేసారన్నారు.పైపెచ్చు వాక్ స్వాతంత్ర్యం లేదంటూ పచి అబద్దాలు మాట్లాడా రన్నారు.వారు చెప్పింది నిజమైతే ఇంత స్వేచ్ఛగా మాట్లాడ కలిగే వారేనన్నారు. జగన్‌కు ఓటు వేసి తప్పు చేసారని అచ్చెన్న వాగారని,అంతగా టీడీపీకి బలం ఉంటే స్దానిక సంస్దల్లో పోటీ చేయకుండా ఎందుకు పారిపోయారన్నారు.పేదల వర్గాలకు చెం దిన 31లక్షల మందికి ఇళ్ళ స్దలాలు ఇస్తుంటే చంద్ర బాబు అడ్డంకులు సృష్టించారన్నారు.సీపీఐ రామ కృష్ణ అప్పుడే ఎక్కడికి పోయారన్నారు.పేదల పక్ష పాతమంటే ఇదేనా అని ప్రశ్నించారు.

## ఢిల్లీకి వెళ్లిన సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం జగన్ మంగళవారం సాయంత్రంవిజయవాడ విమానాశ్రయం నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. బుధవారం ఆయన ప్రధాని నరేంద్రమోడీతో బేటీ అవుతారు.ఈ బేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలతో పాటుగా త్వరలో ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన జీ20సదస్సుకు సంబంధించి నిర్వహించిన సమావేశాల విషయాన్ని ప్రస్తావిస్తారు.జీ-20 సదస్సులు మన రాష్ట్రంలో విశాఖలో జరుగనున్నాయి.పోలవరం ప్రాజెక్టుకు సవరించిన నిధుల మేరకు నిధులు కేటాయింపు,తక్షణ సహాయకంగా రీఎంబర్‌మెంటు నిధులు కేటాయింపు చేయించే దిశలో కేంద్రం స్పందించాలని సీఎం జగన్ డిమాండ్ చేయనున్నారు.విభజన హామీనుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు,రామాయపట్నం పోర్టుకు నిధుల కేటాయింపు,అన్నింటికి మించి ప్రత్యేక హోదా అంశాన్ని సీఎం జగన్ ప్రధాని మోడీ దృష్టికి తీసుకుని వెళ్ళనున్నారు.సీఎం జగన్ ఢిల్లీ చేరుకోగానే ఆయనకు విమానాశ్రయంలో వైకాంగ్రెస్ ఏంపీలు ఘన స్వాగతం పలికారు. ముందుగా ప్రకటించాల్సిన షెడ్యూల్ మేరకు బుధవారం నర్సీపట్టణం వెళ్ళాల్సి వుంది. అయితే ఈ పర్యటన ఈ నెల 29కి వాయిదా పడింది.

## ‘సంక్షేమా’నికి లోటులేదు..

≫ సరిదిద్దుకుందామన్నారు.అందులో తప్పుకుడా లేదన్నారు.అలా చేయకపోతే ప్రజల్ల రాంగ్ మేసేజ్ పోతుందన్నారు.మనం ప్రజా సేవకులం,పాలన అంటే సేవ అనే విషయాన్ని ప్రతి కలక్టరు గుర్తు పెట్టుకోవాలన్నారు.అర్హత ఉండి సంక్షేమ పథకాలు పొందని వారికి అవకాశం ఇచ్చామన్నారు.పలు సంక్షేమ పథకాల లబ్దిదారులకు నిధులు జమ చేస్తు న్నామన్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.ఈ మాదిరిగా సంక్షేమ పథకాలు ఇవ్వడం దేశ చరిత్రలోనే లేదని సీఎం జగన్ అన్నారు.లంచాలు,వివక్షకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. మూడున్నరేళ్ళలో లబ్దిదారుల ఖాతాల్లో రూ.1,85 లక్షల కోట్లు జమచేసారు. డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.3.30లక్షల కోట్లు అందించామన్నారు. సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర కలె క్టర్లేదని ఆయన పలు పర్యాయాలు ప్రస్తావించారు. గత ప్రభుత్వంలో ఏ పార్టీ అని అడిగి పథకాలు ఇచ్చేవారు.లంచాలు లేకుండా గత ప్రభుత్వం ఏ పథకం ఇవ్వలేదు. సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వారికి సంబంధిత లబ్ది చేకూరు స్తున్నామన్నారు.నిష్పక్షపాతంగా,పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోన్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలను క్యాలెండరును అనుసరించి అమలు చేస్తున్నామన్నారు.ఈ క్రమంలో అర్హత ఉండి, సంక్షేమ పథకాలు అందని వారు తిరిగి దర ఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామన్నారు. అలా దరఖాస్తు చేసుకున్న వారి ఇ తగిన అర్హతను పరిశీలించి ఏటా రెండు సార్లు లబ్దిని చేకూర్చుతు న్నామని తెలిపారు.ప్రతి ఏటా జూలై,డిసెంబరుల్లో ఆయా పథకాలకు సంబందించి నిధులను వారి ఖాతాల్లో జమచేసా_మన్నారు.కొత్తగా వైఎస్సాఆర్ పెన్షన్ కానుక కింద కొత్తగా 2,99,085 మంది లబ్దిదారులను ఎంపిక చేసామన్నారు.కొత్తగా 7,051 పైగా బియ్యం కార్డులు ఇచ్చామన్నారు. దీంతో బియ్యంకార్డుల సంఖ్య మొత్తంగా 1,45, 47,036పైగాచేరుకుందన్నారు.కొత్తగా 3,035 మందికి పైగా ఆరోగ్యశ్రీకార్డులు మంజూరు చేశా మన్నారు.దీంతో ఈ సంఖ్య 1,41,12,752కి చేరుకుందన్నారు.దీని వలన రాష్ట్ర ప్రభుత్వంపై ఏటా అదనంగా రూ.931కోట్ల భారం పడుతుం దన్నారు.67వేల మంది రైతు కుటుంబాలకు ఇన్‌పుట్ సబ్సిడీ సహా, జగనన్న విద్యా దీవెన,వసతి దీవెన,సున్నా వడ్డీ, మత్స్యకార భరోసా,కాపు నేస్తం,వాహనమిత్ర తదితర 12 పథకాలకు సంబంధించి పథకాలు అందని వారికి లబ్దిని అందించామన్నారు.ఈబీసీ నేస్తం కింద 6965 మందికి,జగనన్న చోదోడు కింద 15,215 మందికి,మత్స్యకార భరోసాకింద 16,277 మందికి, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి కింద 49,481మందికి, జగనన్న విద్యాదీవెన కింద 17,150మందికి, జగనన్న వసతి దీవెన కింద 25,644 మందికి, వైఎస్సార్ సున్నా వడ్డీ కింద2.04,891 మంది అర్బన్ మహిళలకు,2,04,891 మందికి వైఎస్సా ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు ఖరీఫ్,2020లో 1,233 మంది రైతులకు సున్నావడ్డీ పంట రు ణాలు, రబీ 2019-20లో 71,వైఎస్సార్ కాపు నేస్తం కింద 1,249,వైఎస్సార్ వాహన మిత్ర 236, నేతన్న నేస్తం42 మందికి అంటే మొత్తంగా సుమారు 3.40లక్షల మంది అర్హత ఉండి,ఆయా పథకాల పరిధిలో అర్హత ఉండి లబ్ది చేకూరని వారికి నేడు ప్రయోజనం కల్పించామన్నారు. గతంలో 39లక్షల మందికి పెన్షన్ ఇస్తే ఇప్పుడు 62.70లక్షలు పెరిగిందంటే,60శాతం మంది ఎక్కువగా పెన్షన్ అందిస్తున్నామన్నారు.జనవరి నుంచి పెన్షన్ పథకం ద్వారా లబ్దిదారులకు రూ. 2750 అందజేస్తున్నట్లు తెలిపారు. గతం ప్రభు త్వం హయంలో పెన్షనులకు రూ.400 కోట్లు ఖరు చేస్తే మన ప్రభుత్వం ఇప్పుడు రూ.1700 కోట్లు నెలకు ఖర్చు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున, ఏపీ అగ్రిమిషన్ వైఎస్ చైర్మన్ కెఎస్ జవ హర్‌రెడ్డి,వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణదివ్వేది, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్, బీసీ, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మి, హేండ్‌లూమ్స్ టెక్స్‌టైల్స్ ముఖ్యకార్యదర్శి కె.సునీత,రవాణా కార్యదర్శి పిఎస ప్రద్యుమ్న,మత్స్యశాఖ కమిషనర్ కె.కన్న బాబు, కాపు సంక్షేమాభివృద్ధి సంస్ద ఎండీ రేఖారాణి,సెర్ప్ సీఈవో ఏఎండీ ఇంతియాజ, గృహనిర్మాణ గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేకకార్యదర్శి బీఎం దీవాన్,గ్రామ,వార్డు సచివాలయాల శాఖ కమిష నర్ షన్మోహన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



## తిరుమలలో సుప్రీం సిజెఐ జస్టిస్ చంద్రచూడ్

**తిరుమల, డిసెంబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా జస్టిస్ డివై చంద్రచూడ్ దంపతులు తిరుమలకు చేరుకున్నారు. మంగళవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్న ప్రధాన న్యాయమూరి జస్టిస్ డివై చంద్రచూడ్‌కు టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇన్‌ఛార్జి ఇఒ ఎకె సింఘాల్, అధికారులు స్వాగతం పలికారు.

## జల్లికట్టుపై ఆంక్షలు

≫ యించిన టాస్క్‌లను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించేలా పర్యవేక్షించాలన్నారు. పోలీసు స్టేషన్లలో వున్న యుఐ కేసులను తగ్గించుకోవడంతో పాటు పెండింగ్‌లో వున్న కేసులను త్వరితంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అరెస్టులు, చార్జ్‌షీట్లు, సమన్లు, నాన్‌బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో వుంచకుండా సత్వరం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశం అనంతరం ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఇద్దరు కరుడు కట్టిన అంతర్‌రాష్ట్ర ముఠా దొంగలను అరెస్టు చేసి వారి నుండి 55 లక్షల రూపాయలు విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకొన్న పెనుమూరు ఎస్ఐ అనిల్ కుమార్, ఎన్ఆర్‌పేట ఎస్ఐ యు.ప్రతాప్‌డ్డిలకు క్యాష్ రివార్డులు అందించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో అడ్మిన్ అడిషనల్ ఎస్పీ పి.జగదీష్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ జి.నాగేశ్వరరావు, ఎస్‌బి డిఎస్పీ శ్రీనివాసులురెడ్డి, డిఎస్పీలు శ్రీనివాసమూర్తి, సుధాకర్‌రెడ్డిలు, ఇతర డిఎస్పీలు, డిసిఆర్‌డి ఇన్స్‌పెక్టర్ శరత్‌చంద్ర, సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## మంత్రి విడదల రజనికి హైకోర్టు నోటీసులు

≫ వివరణను ఇవ్వాలని మంత్రి విడుదల రజినికి నోటీ జారీ చేసింది.ఈ కేసులో ఆ ప్రాంత తహసీ ల్దార్‌కు హైకోర్టు నోటీసులు ఇచ్చింది.ఈ విషయం లో కచ్చితమైన సమాచారం ఇవ్వాలని హైకోర్టు మంత్రిని ఆదేశించింది.ఎసైన్డ్‌ను ఎలా గ్రానైట్ తవ్వకాలకు కేటాయించారనే అంశంపై సమగ్ర నివేదికను హైకోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. కేసు విచారణను మరో మూడు వారాలు వాయిదా వేసింది. ఈ లోపుగానే మంత్రి రజని కోర్టు జారీ చేసిన నోటీసులకు బదులు ఇవ్వాల్సి ఉంటుంది.

### వారం - వర్జ్యం

**28-12-2022 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి మూల

షష్ఠి రా.12-47; శతభిషం సా.06-55

వర్జ్యం రా.01-00 ల 02-31

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## ఫార్మా లారస్‌లో భారీ ప్రమాదం

≫ ఫ్యాక్టరీస్ అధికారులు ప్రాధమిక నిర్ధారణకు వచ్చారు. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందగా ఒకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనపై పోలీసులు, మిగిలిన కార్మికులు తెలిపిన వివరాలు మేరకు సోమవారం మధ్యాహ్నం సమయంలో ఫార్మా లారస్ పరిశ్రమ యూనిట్3లో యంబి 6లో రియాక్టర్ నుంచి డ్రైయర్‌కు వచ్చే మెటీరియల్ డ్రైయర్ దగ్గర జామ్ అయ్యిందని దానిని క్లీయర్ చేయడానికి ఐదుగురు కార్మికులు అక్కడకు చేరుకుని పనిచేస్తుండగా మధ్యాహ్నం 3-4 గంటల మధ్య అనుకో కుండా అక్కడ జరిగిన రసాయన విస్ఫోటనం కారణంగా మంటలు వ్యాపించి బ్లాక్‌లో ఉన్న రబ్బరు ట్యూ బులు, ఎలక్ట్రికల్ కేబుల్స్ అంటుకుని మంటల తీవ్రత ఎక్కువగా అయ్యింది. కార్మికులు పని ప్రదేశంలో భద్ర తా పరికరాలు ధరించినప్పటికిని ఎగిసి పడిన మంటల ధాటికి అక్కడ ఉన్న ఐదుగురుకు తీవ్రగాయాలు అయ్యాయని తెలిపారు. వారిని వెంటనే గాజువాకలో ఒక ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స కోసం తరలించగా అక్కడకు చేరుకునే లోపుగానే నలుగురు మృతి చెందారని తెలిపారు. మృతిచెందిన కార్మికుల మృతదేహాలను విశాఖలో గల కెజిహెచ్‌కు తరలించారు. ఒక కార్మికుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని అతని పరిస్థితి కూడా విషమంగా ఉందని అంటున్నారు. మృతిచెందిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లాకు చెందిన బి.రాంబాబు (32), అనకాపల్లి జిల్లా కోటపాడుకు చెందిన రాపేటి రామకృష్ణ, చోడవరంకు చెందిన మజ్జి వెంకటరావు, గుంటూరుకు చెందిన తళశిల రాజేష్‌బాబు (36)లు మృతి చెందారని తీవ్రంగా గాయపడిన సతీష్ అనే కార్మికుడు రంగారెడ్డి జిల్లాకు చెందినవాడని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్పటికి మంగళవారంరాత్రి వరకు పరిస్థితి విషమంగానే ఉన్నట్టు తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన స్కిల్డు కార్మికుల కుటుంబాలకు పరిశ్రమ యాజమాన్యం 75లక్షల రూపాయలు, అన్‌స్కిల్డు కాంట్రాక్టు కార్మికులకు 42 లక్షల రూపాయాలు చొప్పున నష్టపరిహారం అందించనున్నామని మృతదేహాలకు దహన సంస్కారాల ఖర్చును కూడా పరిశ్రమ యాజమాన్యమే భరించనుందని పరిశ్రమ యాజమాన్య ప్రతినిధి తెలిపారు. మృతుల కుటుంబసభ్యులకు వారి అర్హతకు తగ్గ ఉద్యోగం తమ పరిశ్రమలో ఇవ్వ డానికి యాజమాన్యం అంగీకరించిందని కార్మికసంఘం నాయకులు తెలిపారు. పరిశ్రమలో ప్రమాదం జరిగిన ప్రదేశంలో డిఎస్‌పి శ్రీనువాసరావు, అనకాపల్లి అర్‌డిఓచిన్ని కృష్ణ, తహశీల్దార్ ప్రకాశరావు, సిఐ ఈశ్వరరావు, ఫ్యాక్టరీస్ డిపార్టుమెంట్ అధికారులు, కాలుష్య నియంత్రణామండలి తదితరులు పరిశీలించి ప్రమాదం జరిగిన తీరుపై విచారణ జరుపుతున్నారు. మరోవైపు ప్రమాదం జరిగిన పరిశ్రమను సిఐటియు, సిపిఎం, సిపిఐ, తెలుగుదేశం, జనసన పార్టీ నాయకులు సందర్శించి మృతుల కుటుంబాలకు తగిన విధంగా నష్టపరిహారం చెల్లించాలని భవిష్యత్‌లో ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## విహారంలో విషాదం

≫ కోసం గాలింపుచర్యలు ముమ్మరంచేశారు. ఈమేరకు పాలపర్రులో నారాయణ తల్లిదండ్రులకు సమాచారం అందించింది. **విహార యాత్రకు వెళ్తున్నాం: తండ్రికి చివరి ఫోన్ కాల్:** కాగా సోమవారం రాత్రి అమెరికా నుంచి నారాయణ తన తండ్రికి ఫోన్‌చేసి మాట్లాడారు.‘ తామంతా విహార యాత్రకు వెళ్తున్నాం’ అని చెప్పాడని, ఇంతలోనే ఘోరం జరిగిందంటూ నారాయణ తండ్రి కన్నీటి పర్యంతమయ్యారు. అంతే కాదు ఈ ఏడాదిలోనే జూన్‌నెలలో నారాయణ, భార్య పిల్లలతో తనస్వగ్రామానికి వచ్చారని, కొద్దిరోజులు ఊళ్లోని బంధువులతో ఆనందంగా గడిపారని అంటూ స్థానికులు గుర్తుచేసుకుంటూ విషాదంలో మునిగి పోయారు.కాగా నారాయణ సామాన్య వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. అమెరికాలో జరిగిన ఈ ఘటన తో పాలమర్రు గ్రామం విషాద ఛాయలు అలముకున్నాయి. కాగా పాలపర్రుగ్రామంలోని నారాయణ కుటుం బసభ్యులు శోకసంద్రంలో ఉండిపోయారు. నారాయణ, హరిత దంపతుల మృతదేహాలను గ్రామానికి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు.



కారు ప్రమాదం

## ప్రధాని మోడీ సోదరుడు ప్రహ్లాద్ మోడీకి గాయాలు

### గాయపడిన కుటుంబసభ్యులు, మైసూరు సమీపంలో దుర్ఘటన

**మైసూరు, డిసెంబరు27:** ప్రధాని నరేంద్రమోడీ సోదరుడు ప్రహ్లాద్ మోడీ ప్రయాణిస్తున్న కారు ప్రమా దానికి గురైంది. ఈ ఘటనలో ప్రహ్లాద్ మోడీతో పాటు ఆయన కుటుంబసభ్యులకు స్వల్పగా యాలయ్యాయి. వీరందరినీ మైసూర్‌లోని ఎస్‌జె ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మధ్యాహ్నం 2 గంటల సమయంలో తన కుటుంబ సభ్యులతో కలిసి కర్ణాటకలోని బందిపురా వెళ తుండగా మైసూరు సమీపంలో ప్రహ్లాద్ మోడీ ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమా దంచోటు చేసుకుంది.

ఈ ఘటన సమయంలో కారులో ప్రహ్లాద్ మోడీతో పాటు ఆయన భార్య, కొడుకు, కోడలు, మను మడు ఉన్నారు. ప్రమాదంలో కారులో ఉన్న అందరికీ స్వల్ప గాయాలు కావడంతో ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం ధ్వంసమైంది. సమాచారం అందుకున్న మైసూరు ఎస్పీ సీమా లట్కర్ ఆసుపత్రికి వెళ్లారు.

### వార్తాఫలం

**మేషం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**వృషభం:** కుటుంబంలో ఐకమత్యం లోపిస్తుంది.క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** ప్రయాణం లాభిస్తుంది. ఉద్యో గులకు స్థాన చలన సూచనలున్నాయి.

**కర్కాటకం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**సింహం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.దేవాలయాలు సందర్శిస్తారు.

**కన్య:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. చిరు వ్యాపారులకు లాభదాయకం.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. గృహ ప్రాప్తి.

**వృశ్చికం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుం టాయి. చిరు వ్యాపారులకు సామాన్యం.


**వృశ్చికం:** ఆదాయానికి మించిన ఖర్చులుం టాయి. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**మకరం:** చేజారిపోయాయి అనుకున్న వస్తు వులు తిరిగి లభిస్తాయి. వాహన యోగం.

**కుంభం:** స్త్రీలకు శుభ యోగం. స్థిరాస్తులు కొనుగోలు చేసే సూచనలున్నాయి.

**మీనం:** భూ వివాదాలు తీరి లబ్ది పొందుతారు. ముఖ్యమైన నిర్ణయం అమలు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 66.24 కోట్లు

మరణాలు-66.87 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 156

మరణాలు - 0

**తెలంగాణలో**

తాజా కేసులు- 5

మృతులు -0

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:27/12/22

| DAY - SINGAM SERIES Dr No:167 | DAY - KUIL SERIES Dr No:167 |
|---|---|
| 1st Prize Rs.100000/- 542964 | 1st Prize Rs.100000/- 657341 |
| 2nd Prize Rs.7000/- 31502 | 2nd Prize Rs.7000/- 29185 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06495 06713 11067 14754 22006 | 01334 08124 26973 44711 46057 |
| 55647 65576 81221 85817 93846 | 64481 66426 81836 81872 87059 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0763 2003 2058 2418 4291 4325 6569 | 1160 2650 4379 6373 6707 7569 7794 |
| 8218 8611 8954 | 7869 7874 8670 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1108 1413 1995 2415 3333 6268 6426 | 0478 1907 3939 4208 4496 5602 6748 |
| 8373 9325 9411 | 7709 7943 8316 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0048 1345 3016 4375 5777 7045 8843 | 0004 1083 2595 3932 5159 7208 9398 |
| 0337 1544 3020 4390 5863 7098 8897 | 0015 1133 2663 3964 5161 7408 9417 |
| 0367 1814 3158 4632 6127 7108 8965 | 0028 1286 2741 4106 5440 7462 9444 |
| 0526 1966 3260 4801 6223 7196 9205 | 0049 1484 2900 4202 5796 7472 9476 |
| 0543 1989 3339 4819 6248 7559 9208 | 0100 1616 2945 4259 5899 7801 9554 |
| 0556 2141 3642 4872 6343 8205 9339 | 0131 1634 2970 4275 6046 7915 9705 |
| 0635 2151 3857 4913 6458 8314 9559 | 0161 1646 2974 4367 6050 7978 9708 |
| 0707 2193 3876 4914 6499 8326 9684 | 0192 1903 2977 4421 6076 8074 9909 |
| 0925 2252 3976 4942 6589 8421 9722 | 0273 1946 3072 4616 6119 8583 9922 |
| 0939 2268 4046 5037 6594 8478 9875 | 0274 1986 3260 4816 6158 8766 9964 |
| 1048 2332 4167 5168 6697 8705 | 0363 2069 3302 4845 6202 8905 |
| 1100 2764 4239 5318 6784 8773 | 0382 2246 3534 4847 6249 9039 |
| 1110 2873 4249 5325 6826 8813 | 0388 2451 3610 4915 6486 9043 |
| 1202 2888 4288 5396 6830 8828 | 0419 2530 3728 4934 6614 9158 |
| 1244 2949 4292 5707 6855 8829 | 0971 2576 3891 5045 6758 9300 |

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:27/12/22

| DAY - ROSA SERIES Dr No:167 | DAY - DEER SERIES Dr No:167 |
|---|---|
| 1st Prize Rs.100000/- 884738 | 1st Prize Rs.100000/- 243926 |
| 2nd Prize Rs.7000/- 88920 | 2nd Prize Rs.7000/- 82710 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 24767 44023 44507 48318 53465 | 04380 35256 43563 51042 78031 |
| 58465 65812 76110 77918 86002 | 79044 87734 88380 94928 99422 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1137 2322 3291 4018 4216 5415 5695 | 0647 0925 2371 4662 5941 6328 6771 |
| 7320 8176 9866 | 8837 8935 9681 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1015 2463 2551 3104 4196 4509 6081 | 1619 2251 2667 4669 7418 8379 8949 |
| 6667 6822 6895 | 9138 9198 9484 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1432 2343 3644 5226 6583 8268 | 0148 1781 3347 4313 5903 7287 8474 |
| 0057 1538 2376 3737 5295 6731 8317 | 0186 1862 3385 4438 6037 7416 8551 |
| 0088 1542 2563 3884 5466 6958 8517 | 0281 1881 3446 4572 6142 7451 8970 |
| 0159 1552 2567 3925 5547 6983 9040 | 0300 2175 3456 4581 6173 7747 9021 |
| 0255 1635 2655 3945 5648 6985 9561 | 0525 2385 3505 4648 6176 7879 9063 |
| 0299 1711 2696 4137 5667 7052 9589 | 0642 2426 3639 4723 6215 7936 9182 |
| 0360 1763 2717 4395 5759 7297 9669 | 0846 2703 3798 4834 6309 8117 9403 |
| 0535 1774 2798 4586 5764 7696 9695 | 0963 2571 3824 5306 6396 8172 9455 |
| 0565 1797 2897 4614 5770 7790 9725 | 1094 2777 3837 5419 6617 8173 9520 |
| 0574 1842 2953 4700 5802 7818 9744 | 1608 2843 3917 5468 6701 8278 9733 |
| 0631 2035 2981 4822 6261 7863 | 1678 2903 4019 5512 6714 8289 |
| 0667 2072 3036 4823 6301 7894 | 1699 2971 4056 5519 6756 8323 |
| 0676 2109 3100 4841 6440 7895 | 1718 2997 4181 5696 6799 8338 |
| 1037 2204 3149 4932 6528 8019 | 1727 3019 4249 5771 6876 8394 |
| 1149 2213 3579 5045 6555 8078 | 1740 3115 4259 5788 7179 8450 |

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:27/12/22

| DAY - THANGAM SERIES Dr No:167 | DAY - VAIRAM SERIES Dr No:26 |
|---|---|
| 1st Prize Rs.100000/- 459159 | 1st Prize Rs.50000/- 164973 |
| 2nd Prize Rs.7000/- 26497 | 2nd Prize Rs.7000/- 79049 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10477 11992 21472 31467 34957 | 23508 44231 47657 47755 63641 |
| 54233 56085 79268 87111 87918 | 74569 75931 84748 89921 91566 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1305 1401 1801 2458 2667 2900 4212 | 0262 0321 3943 5646 6381 6958 7632 |
| 6169 9121 9438 | 8033 9451 9634 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0163 0871 1131 2176 4513 5821 6157 | 0223 1219 1468 1802 3367 6515 6735 |
| 7460 8391 8742 | 7573 8710 9638 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0089 1644 3190 4082 5027 6677 8879 | 0023 1731 3437 4713 6008 7629 9269 |
| 0289 1666 3204 4171 5062 6701 8941 | 0086 1772 3808 4876 6061 7659 9273 |
| 0299 1949 3233 4234 5086 6885 9092 | 0150 1892 4072 4889 6063 7745 9319 |
| 0488 1987 3277 4287 5270 6897 9132 | 0269 2176 4154 4983 6156 7857 9374 |
| 0557 2023 3359 4381 5326 7185 9143 | 0361 2273 4184 5235 6366 7936 9385 |
| 0655 2205 3393 4397 5395 7321 9490 | 0393 2321 4209 5283 6427 7967 9527 |
| 0669 2236 3429 4514 5577 7397 9545 | 0500 2334 4251 5325 6475 8041 9582 |
| 0694 2375 3466 4609 5767 7520 9658 | 0586 2515 4332 5345 6666 8143 9637 |
| 0748 2467 3520 4661 5882 7529 9919 | 0650 2560 4394 5429 6762 8224 9752 |
| 0897 2512 3529 4731 5923 8002 9921 | 0854 2609 4499 5515 6867 8684 9830 |
| 1154 2681 3640 4754 6101 8305 | 0865 2642 4526 5540 7056 8839 |
| 1218 2764 3897 4889 6268 8360 | 1105 2755 4540 5628 7172 8845 |
| 1354 2765 3898 4890 6298 8434 | 1317 2852 4546 5637 7176 8894 |
| 1493 2835 3928 5013 6491 8646 | 1417 3046 4601 5651 7313 8937 |
| 1515 2905 4003 5024 6543 8806 | 1460 3202 4651 5884 7595 9254 |

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:27/12/22

| DAY - NALLANERAM SERIES Dr No:167 | DAY - MANI SERIES Dr No:26 |
|---|---|
| 1st Prize Rs.50000/- 293323 | 1st Prize Rs.50000/- 435604 |
| 2nd Prize Rs.7000/- 11544 | 2nd Prize Rs.7000/- 66887 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03799 12183 32721 38362 55794 | 01627 10226 16209 24226 33250 |
| 63069 67770 83378 85068 88707 | 37211 37554 47183 76836 92376 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0096 0455 2709 2963 3594 4946 6125 | 1221 3439 3559 3873 4104 4810 5276 |
| 6971 8914 9452 | 5539 5682 7148 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0118 1851 2875 2984 3361 4168 4355 | 0100 0659 1401 2203 3785 6466 6651 |
| 5878 7580 9720 | 6937 8100 8208 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0229 1842 2855 4173 6008 7392 8941 | 0036 1291 3170 4418 6001 7339 9366 |
| 0364 1866 3124 4175 6185 7437 9106 | 0187 1304 3181 4507 6070 7391 9482 |
| 0476 1924 3138 4367 6637 7452 9120 | 0258 1732 3215 4734 6254 7559 9621 |
| 0596 2053 3144 4406 6648 7722 9261 | 0264 1908 3415 4820 6309 7828 9630 |
| 0726 2296 3148 4609 6731 7804 9388 | 0291 1978 3475 4925 6473 8010 9635 |
| 0876 2367 3351 4632 6769 7826 9475 | 0302 2144 3516 4942 6713 8093 9680 |
| 0888 2464 3375 4733 6812 8020 9597 | 0334 2153 3561 5007 6755 8167 9710 |
| 0939 2518 3503 5073 6908 8090 9774 | 0602 2192 3778 5150 6825 8213 9897 |
| 1037 2541 3719 5135 6921 8159 9831 | 0620 2410 3957 5289 6854 8627 9967 |
| 1114 2542 3737 5447 6947 8229 9840 | 0656 2463 4029 5346 6909 8634 9989 |
| 1206 2578 3785 5492 6961 8324 | 0692 2802 4049 5546 7126 8697 |
| 1228 2657 3969 5521 6967 8691 | 0829 2856 4115 5634 7189 9045 |
| 1421 2679 3996 5580 6978 8783 | 0868 2971 4293 5663 7265 9059 |
| 1627 2765 4039 5819 7022 8820 | 0890 3086 4317 5701 7272 9149 |
| 1722 2810 4162 5960 7078 8934 | 0914 3147 4403 5907 7334 9331 |

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:27/12/22

| DAY - KUMARAN SERIES Dr No:167 | DAY - VISHNU SERIES Dr No:167 |
|---|---|
| 1st Prize Rs.50000/- 433418 | 1st Prize Rs.50000/- 938222 |
| 2nd Prize Rs.7000/- 55122 | 2nd Prize Rs.7000/- 72800 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07397 10821 13873 19846 19950 | 04020 08957 12723 40952 55844 |
| 21057 32566 37239 59277 88478 | 61633 62492 83008 95028 98626 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0076 0796 1454 1646 2553 3709 6150 | 0621 1394 2686 3173 6731 7268 8164 |
| 7308 7853 8641 | 8560 8605 9966 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0429 0774 1037 3272 3687 4349 4452 | 1200 2777 2857 2885 2973 4549 5714 |
| 6312 6652 8183 | 7231 8036 9487 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0228 1341 2790 4156 5493 7469 9438 | 0066 2153 3378 5209 6899 8024 8897 |
| 0349 1589 2876 4352 5540 7673 9440 | 0231 2224 3395 5257 6926 8292 8923 |
| 0439 1654 2923 4405 6037 7951 9601 | 0333 2463 3472 5323 6984 8316 9189 |
| 0517 1663 3110 4434 6203 8039 9711 | 0480 2480 3900 5639 7001 8332 9368 |
| 0522 1781 3162 4480 6320 8363 9719 | 0540 2517 3919 5682 7131 8441 9373 |
| 0585 1816 3415 4565 6414 8681 9746 | 0603 2560 4180 5752 7270 8470 9478 |
| 0630 1831 3665 4591 6471 8733 9752 | 0760 2577 4183 5876 7394 8538 9530 |
| 0637 1835 3702 4670 6531 8802 9763 | 0908 2610 4190 5910 7413 8587 9590 |
| 0653 2026 3707 4686 6658 8819 9783 | 1049 2703 4261 5973 7510 8659 9615 |
| 0706 2113 3729 5085 6852 8843 9943 | 1120 2809 4373 6020 7653 8690 9803 |
| 0997 2128 3765 5320 6895 8979 | 1556 2876 4666 6368 7787 8695 |
| 1052 2342 3865 5379 7001 9044 | 1882 2978 4874 6477 7880 8717 |
| 1069 2394 3879 5413 7152 9116 | 1947 3012 4918 6502 7985 8785 |
| 1122 2426 3883 5417 7171 9144 | 2077 3131 4955 6511 7990 8814 |
| 1186 2547 4041 5481 7380 9241 | 2101 3371 5050 6725 8018 8894 |

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:27/12/22

| SWARNALAXMI SERIES Dr No:167 | DAY - LION SERIES Dr No:26 |
|---|---|
| 1st Prize Rs.50000/- 321117 | 1st Prize Rs.50000/- 153806 |
| 2nd Prize Rs.7000/- 43406 | 2nd Prize Rs.7000/- 86859 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19645 21701 32841 43905 54144 | 18736 29341 29621 31365 42749 |
| 54837 65266 76634 87402 98527 | 53725 64662 75270 86350 97268 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0854 0905 1540 1861 1891 7532 7715 | 0524 3216 4727 4865 5552 6405 6973 |
| 8736 8876 9547 | 6985 7486 8821 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0478 1558 2298 2455 6186 6482 7077 | 0360 0461 0746 2553 3375 3500 4771 |
| 7217 8130 9172 | 7932 9417 9445 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0002 1824 2968 4582 6262 7674 9106 | 0212 1723 4182 5287 6333 7628 8759 |
| 0150 1841 3107 4784 6325 7808 9223 | 0329 2106 4229 5613 6507 7660 8852 |
| 0324 2057 3130 4807 6334 7868 9292 | 0393 2158 4332 5648 6508 7713 8950 |
| 0348 2071 3461 4999 6365 7903 9302 | 0517 2227 4533 5848 6687 7825 8994 |
| 0614 2085 3534 5355 6436 8098 9344 | 0535 2269 4579 5941 6689 7900 9077 |
| 0632 2101 3553 5436 6497 8252 9449 | 0608 2826 4715 6009 6710 7954 9192 |
| 0968 2106 3876 5450 6692 8331 9607 | 0802 2930 4836 6027 6756 7956 9195 |
| 0980 2157 3919 5626 6838 8566 9907 | 0947 2952 4862 6084 6881 8003 9387 |
| 1097 2325 4053 5727 6886 8610 9932 | 0959 2981 4864 6167 7028 8046 9790 |
| 1107 2454 4240 5782 7110 8650 9982 | 1020 3046 4954 6168 7058 8047 9948 |
| 1246 2556 4259 6027 7216 8719 | 1069 3058 5053 6170 7107 8297 |
| 1263 2668 4311 6090 7388 8787 | 1157 3094 5077 6171 7136 8308 |
| 1325 2669 4462 6192 7439 8903 | 1282 3432 5106 6251 7280 8467 |
| 1386 2779 4491 6213 7588 8947 | 1445 4117 5200 6307 7284 8517 |
| 1769 2925 4500 6259 7590 9060 | 1545 4172 5220 6331 7297 8585 |


# బిసిలకు విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు 50%కి పెంచాలి: కృష్ణయ్య




మంగళవారం అంగళ్లు వద్ద జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న రాజ్యసభ ఎంపి క్రిష్ణయ్య, సభకు హాజరైన కురబ కులస్తులు

**కురబలకోట,డిసెంబరు 27 ప్రభాతవార్త :** బిసిలకు విద్య, ఉద్యోగ, రిజర్వేషన్లలో జనాభా ప్రకారం 50శాతంకు పెంచేందుకు పార్లమెంటులో బిసిబిల్లు పెట్టి చట్ట సభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలని జాతీయ బిసిసంఘం అధ్యక్షులు,రాజ్యసభమెంబర్ ఆర్.క్రిష్ణయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం అంగళ్ళువద్ద ఉన్న కేవీఎస్ఆర్ పంక్షన్‌హాలులో ఏపి కురబ రాష్ట్రసంఘం మహాసభ అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు అధ్యక్షతన జాతీయ మహా సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా ప్రకారం బిసి రిజర్వేషన్లను విద్యా, ఉద్యోగ రంగాల్లో స్థానిక సంస్థలఎన్నికల్లో కేంద్రంలో 27నుంచి 50శాతం పెంచాలని చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రిజర్వేషన్లపై విధించిన గరిష్ట పరిమితి 50శాతంను సుప్రీంకోర్టు తొలగించినందున ఎలాంటి న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోధాలు లేవని రిజర్వేషన్లలోజనాభా ప్రకారంపెంచాలని ఆయన డిమాండ్ చేశారు.కులవృత్తిని దూరం కాకుండా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించేందుకు కృషి చేయాలన్నారు. కురబల పిల్లల విద్య కోసం గురుకులాలు, స్కాలర్‌షిప్‌లు ఫీజు రియంబర్స్‌మెంటు సౌకర్యాలు ప్రభుత్వం కల్పించ చిందన్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో రాణించాలంటూ కురబలు సంఘటితమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాధికారం సాధిస్తేనే సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. ఇలాంటి సభలను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేసి కురబలను చైతన్యవంతులుగా చేయాలన్నారు. కర్ణాటకకు చెందిన మాజీమంత్రులు విశ్వనాథ్, రేవన్నలు మాట్లాడుతూ దేశంలో 13కోట్లమంది కురబలు ఉన్నారని సంఘటిత పోరాటాల తోనే రాజ్యాధికారం దక్కుతుందన్నారు. తంబళ్ళపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కురబ కులస్తులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని వారి సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషిచేస్తానని తెలిపారు. భక్త కనకదాస్ విగ్రహం ఏర్పాటుకు, కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ప్రభుత్వస్థలాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకొంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాష్ట్ర కురబల సంఘం జబ్బల శ్రీనివాసులు మాట్లాడుతూ కురబల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పోరాడుతానని తెలిపారు. సమస్యలను తమ దృష్టికి తేవాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కురబసంఘం నాయకులు సమర్పించారు. అనంతరం ఎంపి క్రిష్ణయ్య, ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డిలను జ్ఞాపికతో బహూకరించి సన్మానించారు. వారితోపాటు వివిధ రాష్ట్రాలనుంచి కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రా, కేరళాల నుంచి వచ్చిన కురబసంఘం నాయకులను సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు. అధిక సంఖ్యలో కురబలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో చలపతి, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఆపహాస్యం పాలవుతున్న ప్రజాస్వామ్యం
### అఖిల పక్ష సమావేశంలో సిపిఐ రామకృష్ణ



**విజయవాడ,డిసెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ప్రజాస్వామ్యం అపహా స్యం పాలవుతుందని సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కె.రామకృష్ణ ఆరోపించారు.ఆయన టీడీపీ ఏర్పాటు చేసిన అఖిల పక్షంలో మాట్లాడుతూ ఈతరుణంలో అన్ని విపక్షాలు ప్రజాస్వామ్య హక్కుల కోసం కలిసి పోరాడాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో నిరసనలు, ఆందోళన జరగకుండా పోలీసులను ప్రభుత్వం కాపలా పెడుతుందన్నారు.వారి దుశ్చర్యలు హద్దు లేదన్నారు.హత్య చేసిన మృతదేహాన్ని డోర్ డెలవరీ చేసిన ఎంఎలేసీ అనంతబాబు చిత్రపటానికి పాలాభిషేకాలా? అని ప్రశ్నిం చారు. బెయిల్‌పై విడుదల కావడం ఘన కార్యమని సన్మానాలు చేస్తారా? అంటూ విరుచుకుపడ్డారు ఇదే సదస్సులో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైకాంగ్రెస్ పార్టీ అరాచకాలను కలిసికట్టుగా ఆపకపోతే ప్రజాస్వామ్మం ఖూనీ అవుతుందన్నారు,ధర్నాలకే ఈ ప్రభుత్వం భయపడుతుందని చెప్పారు. ప్రజలే ప్రభుత్వానికి నోటీసులిచ్చే పరిస్థితులు వస్తాయని తెలిపారు.రాష్ట్రంలో ఉగ్రవాదం వైకాంగ్రెస్ ప్రేరేపితంగా సాగుతుందని జనసేన నాయకుడు కందుల దుర్గేశ్ ఆరోపించారు.ప్రభుత్వం చేస్తున్న దుందుడుకు చర్యలను ప్రతిఘటించకపోతే జనం నష్టపోతారన్నారు.క్షేత్రస్థాయి నుంచి విపక్షాలన్ని ఉమ్మడి కార్యచరణను అమలు చేయాలన్నారు.నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్షాలు కలిసికట్టుగా ముందుకు నడవాలన్నారు.ఎన్నికల్లో విడిగా పోటీచేసినా,కలిసి పోటీ చేసినా ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం జరగాలన్నారు.




చేయిచేయి కలిపి ప్రతిన చేస్తున్న అచ్చెన్నాయుడు, సీపీఐ కె,రామకృష్ణ, సీపీఎం వి.శ్రీనివాసరావు, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు, జనసేన నాయకుడు కందుల నగేష్

# వచ్చే ఎన్నికల్లో వలంటీర్లు జవాబుదారీ తనంతో పని చేయాలి
## ఎంఎల్ఏ మధుసూదనరెడ్డి



మంగళవారం వలంటీర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ మధుసూదన రెడ్డి

**శ్రీకాళహస్తి,డిసెంబరు 27 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతర శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజా అండ శ్రీరామరక్ష అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పేడు, తొట్టంబేడు సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ పరిశీలకులు శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి విచ్చేసారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వంద మందికి సహాయం చేస్తుంటే జనాలకుచెప్పలేని పచ్చ మీడియా అబద్ధపు కల్పనలను భూతద్దంలో చూపుతూ ప్రతిపక్షానికి మేలుచేకూర్చటానికి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. జగనన్న పాలనలో పేద ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ప్రభుత్వ పథకాలతో కుటుంబాలు సజావుగా సాగుతు న్నాయని చక్రపాణి రెడ్డి అన్నారు. అయితే ప్రజల్ని మభ్య పెట్టేందుకు కొన్ని పత్రికలు పని గట్టుకొని కూర్చొన్నాయని ధ్వజమెత్తారు.కానీ పేద ప్రజలు జన నాయకుడు జగనన్న పాలనే కావాలని కోరుకుంటున్నారని ఈ విషయాన్ని ప్రతి వాలంటీర్ ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు.2024 ఎన్నికల్లో ఓటురూపంలో 175 స్థానాలు గెలిపించుకుంటే విమర్శకులకు బుద్ధి వస్తుందని వివరించారు.ఈ బాధ్య తను వాలంటీర్లు జవాబుదారి తనంతో నిర్వహించాలన్నారు. నిరుద్యోగులను ఆదరించి వాలంటీర్లుగా నియమించి నెల నెలా వారికి వేతనాలు చెల్లిస్తున్నారని ఎన్నికల్లో బాధ్యతాయుతంగాపనిచేయాలని చక్రపాణి రెడ్డి సూచించారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి మాట్లాడుతూ నాడు వారధి నిర్మాణాల్లో రామునికి ఉడుతా సాయంగా నిలిచారని నేడు జగనన్న ఏర్పరచుకున్న వాలంటీర్ల వ్యవస్థ రాబోవు ఎన్నికల్లో కీలకంగా వ్యవహారించాలని పిలుపు నిచ్చారు.కరోనా కాలంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వాలంటీర్లు అందించిన సహాయ సహాకారాలు ఎంత పొగిడినా తక్కువే అన్నారు. పచ్చ మీడియా పిచ్చి రాతలు ఎదుర్కోవాలంటే ప్రతి వాలంటీర్ ఓ టివి ఛానల్‌లా పని చేయాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు సంబంధించి వాలంటీర్లు ఇంటింటికివెళ్ళి వివరించాలి.ప్రతి వాలంటీర్ తమ పరిధిలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని పరిష్కరం కాలేదంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాబోవు కాలం మనకు యుద్ధం. యుద్ధ సమయంలో సైనికులు పని చేసినట్లు ఎన్నికల కాలంలో ప్రతి వాలంటీర్ సమయస్ఫూర్తితో, సంయమనంతో,సమన్వయంతో పని చేయాలని పిలుపు నిచ్చారు. వాలంటీర్ తమకు అప్పగించిన 50 ఇళ్ళలో ఏమైనా సమస్యలున్నాయా? ప్రభుత్వం గురించి ఏమనుకుంటున్నారు. క్రమపద్ధతిలో పరిష్కరిస్తామంటూ ప్రజలకు నచ్చ చెప్పాలని సూచించారు. మనం ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిపాలిస్తున్న తీరు గత 30 సంవత్సరాల్లో చూసారా? అని ప్రజలకు చైతన్య పరచండని సూచించారు.ప్రజల కోసం ప్రజల్లో ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్న తీరును ప్రజలకు తెలియ జేయాలని ఎంఎల్ఏ వాలంటీర్లకుదిశ దశ నిర్దేశం చేసారు. మీరందరూ జగనన్న కుటుంబసభ్యులన్న విషయం మరువరాదన్నారు.వాలంటీర్ల వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ వారి ఆత్మధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయటానికి చంద్రబాబునాయుడు ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఏర్పేడు,తొట్టంబేడు మం డల కన్వీనర్లు, వాలంటీర్లు, వైకాపా నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో అధికారంపై ప్రజావేటు తప్పదు: అచ్చెన్నాయుడు

**విజయవాడ,డిసెంబరు27ప్రభాతవార్తప్రతినిధి:** ఒక్కచాన్స్ అంటూ జనాన్ని నమ్మిస్తేనే ప్రజలు జగన్ ఓటు వేసారని,వచ్చే ఎన్నికలు ఆయన అధికారంపై వేటు వేస్తారని టీడీపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్ననాయుడు వ్యాఖ్యానించారు.రాష్ట్ర సంపదను సీఎం దోచుకుంటున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రేరిపిత ఉగ్రవాదం,ప్రజాస్వామ్య పరిరక్షణ అంశంపై విజయవాడలో అఖిల పక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సీపీఐ.సీపీఎం, జనసేన, కాంగ్రెస్ పార్టీల తరపున నేతలు హాజరయ్యారు.ఈ సందర్భంగా అచ్చెన్న మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం పోలీసులతో ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తోందన్నారు.దోపిడీ చేస్తున్నప్పుడు ప్రశ్నించడం మన హక్కు అని చెప్పారు. ప్రభుత్వాన్ని ఎవరైనా ప్రశ్నించే పోలీసులు అర్ధరాత్రి వచ్చి అరెస్ట్ చేస్తున్నారని ఆరోపించారు.కేసులు పెట్టినా,జైళ్ళ వెళ్ళినా ప్రజాసంక్షేమం కోసం పోరాడుతున్నామన్నారు.జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువగా ఉందన్నారు.ప్రజావేదిక కూల్చివేతత ప్రారంభమైన వైకాంగ్రెస్ పార్టీ విధ్వంసం, ఇప్పటం గ్రామం వరకు సాగిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ ఘన విజయాన్ని ఎవ్వరు ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చెన్నాయుడు, సీపీఐ కె. రామకృష్ణ, సీపీఎం వి.శ్రీనివాసరావు, కాంగ్రెస్‌నగర అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు, జనసేన నాయకుడు కందుల నగేష్ చేయి..చేయి కలిపి సంఘటిత ఉద్యమం నిర్వహిస్తామని ప్రతిన చేసారు.

# తిరుమలకు వస్తే మాస్క్ తప్పని సరి!

● జనవరి 1,2 తేదీల్లో సిఫార్సులేఖలు తేవద్దు ● 3.50లక్షల లడ్డూలు ముందుగా నిల్వ ● పదిరోజుల వైకుంఠ ద్వారదర్శనాలకు టిటిడి సిద్ధం



**తిరుమల,డిసెంబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** కరోనా వైరస్ వ్యాప్తి పరిస్థితులు నెలకొంటున్నందున ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా 'మాస్క్' ధరించి రావాలని తిరుమల తిరుపతి దేవస్థానం విజ్ఞప్తి చేసింది.ముఖ్యంగా రానున్న జనవరి 1వతేదీ ఆంగ్ల నూతన సంవత్సరం, జనవరి 2 వైకుంఠ ఏకదశి, 3ద్వాదశి పర్వదినాల్లో తిరుమలకు అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రతి భక్తుడు మాస్క్ ధరించాల్సిందేనని పేర్కొంది. పవిత్రమైన, మోక్షమార్గం పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు ఆన్‌లైన్‌లో టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో టోకెన్లు కలిగిన భక్తులు ఈ నిబంధనలు పాటించాలని కోరారు. కరోనా వైరస్ వ్యాప్తి ప్రభావం ఉన్నందున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కోవిడ్ మార్గదర్శకాలు జారీ చేశాయి. పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమలలో భక్తులకు చేపట్టిన దర్శనం విధానం, సౌకర్యాలు, పాటించాల్సిన నిబంధనలపై మంగళవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి సీనియర్ అధికారులు, మీడియాప్రతినిధులతో కలసి టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇన్‌ఛార్జి ఇఓ అనిల్ కుమార్‌సింఘాల్, తిరుపతి జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహ కిశోర్, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, ఆలయ వర్గాలతో కలసి కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి పలు అంశాలను ఛైర్మన్ సుబ్బారెడ్డి వెల్లడించారు. తిరుమల ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సామాన్యభక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని, తదనుగుణంగా క్యూలైన్లు, తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పదిరోజులు పాటు అధికసంఖ్యలో సామాన్యభక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తామన్నారు. ఉచిత టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు పొందిన భక్తులు ఆయా రోజుల్లో సమయానికి తిరుమలలోని కృష్ణతేజ అతిథిగృహం వద్ద రిపోర్టుచేయాలన్నారు. భక్తులు సులభంగా తిరుమలలోని పలు ప్రాంతాలకు చేరుకునేందుకు వీలుగా కౌంటర్ల వద్ద క్యూఆర్ కోడ్ ఏర్పాటుచేశామన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు 2.05లక్షలు జారీ చేశామన్నారు. తిరుమలలో దర్శనం, వైకుంఠద్వార దర్శన టిక్కెట్లు లభ్యత తదితర వివరాలు ముందే తెలుసుకునేలా భక్తులకు టిటిడి సమాచారం అందిస్తుందని, టిక్కెట్లు లభ్యత దొరికితేనే తిరుమలకు రావాలని సూచించారు. భక్తులు కిలోమీటర్లు మేర క్యూలైన్లలో తిరుమలలో నిలబడే అవసరం లేదన్నారు. నూతన సంవత్సరం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల కారణంగా డిసెంబర్ 29నుంచి 2023 జనవరి 3వ తేదీ వరకు వసతి అడ్వాన్స్ బుకింగ్‌రద్దుచేయడం జరిగిందన్నారు. వివిఐపిలు, విఐపిలు రాజ్యాంగహోదాలో ఉన్న వారు స్వయంగా వస్తేనే విఐపి బ్రేక్ దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు. ఒక విఐపికు రెండు గదులు మాత్రమే కేటాయిస్తామన్నారు. 2,3,తేదీల్లో సిఫార్సు లేఖలు స్వీకరించబడవన్నారు.

**2న స్వర్ణరథం, 3న చక్రస్నానం:** వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల సందర్భంగా తిరుమలలో జనవరి 2వ తేదీ ఉదయం స్వర్ణరథం, 3వతేదీ ఉదయం చక్రస్నాన మహోత్సవం జరుగుతుందన్నారు. ముందుగానే భక్తులకు 3.50లక్షల లడ్డూలు నిల్వఉంచుతామన్నారు. వెనుకబడిన ప్రాంతాల వారికి వైకుంఠ ద్వార దర్శనం చేయిస్తామని, రాష్ట్రంలోని గిరిజన, వెనుకబడిన ప్రాంతాలకు చెందిన పేదవర్గాలవారికి రోజుకు వెయ్యిమంది లెక్కన 10రోజులకు 10వేల మందికి వైకుంఠద్వార దర్శనం చేయిస్తామని ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. 4వేలమంది సిబ్బంది, 3,500మంది శ్రీవారి సేవకులతో జనవరి 1, 23తేదీల్లో వైకుంఠ ద్వార దర్శనాల సమయంలో సేవలందించేందుకు నియమించనున్నామన్నారు. తిరుపతిలో 9చోట్ల ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ సర్వ దర్శనం టోకెన్లు జనవరి 1వ తేదీ మధ్యాహ్నం జారీచేయడం జరుగుతుందన్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఎప్పటికప్పుడు నాలుగు భాషల్లో అన్ని వివరాలు సమాచారం ప్రసారం చేయడం జరుగుతుందన్నారు. భక్తులు సంయమనంతో, ప్రశాంతంగా టోకెన్లు పొందాలని విజ్ఞప్తి చేశారు.



హోంగార్డులతో చర్చిస్తున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

## దళారీలను నియంత్రిద్దాం: హోంగార్డులతో చైర్మెన్ సమీక్ష

**శ్రీకాళహస్తి, డిసెంబరు 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారీల వ్యవస్థకు చెక్ పెట్టి భక్తుల మనోభావాలకు అనుగుణంగా పరిపాలనను అందించుటకు కొత్తగా వచ్చిన హోంగార్డులు సహకరించాలని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. మంగళవారం ఆలయంలోని సమావేశం భవనంలో చైర్మెన్ హోంగార్డులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాయానికి వచ్చే భక్తులకు భద్రత కల్పించటమే కాకుండా ఆలయ పవిత్రకు భంగం కల్గకుండా చూసుకోవాలని సూచించారు.ఇక్కడ హోంగార్డులు సెక్యూరిటి సిబ్బందితోనూ, సిబ్బందితో సమన్వయంతో పని చేయాలని సూచించారు. పొరబాట్లకు తావు లేకుండా పరిపాలనలో చొరవ చూపాలని సూచించారు. ఇక్కడ దళారి వ్యవస్థపై ప్రతి రోజూ కథనాలు వెలువడు తున్నాయి. వారిని ఆదుపు చేయాలి. అంతేకాకుండా భక్తుల మనోభావాలను పరిగణలోకి తీసుకొని సుదర్శనం, సత్వర దర్శనం కోసం సహకరించాలని సూచించారు.తరచూ ఆలయానికి వచ్చే భక్తులను మభ్యపెట్టి మోసగిస్తూ దర్శనాల పేరిట దందా సాగుతుందన్నారు. అలాంటి వారిని ఉపేక్షించవద్దన్నారు. ఇక దేవాదాయశాఖ ఆదేశించిన మేరకు ఏ ఒక్కరిని కూడా టిక్కెట్లు లేకుండా అనుమతించవద్దని, అలాగే ఆలయం లోపలకు సెల్‌ఫోన్‌ను అనుమతించరాదన్నారు. ఆలయ పవిత్రతను కాపాడాల్సిన గురుతర బాధ్యత మనపై ఉందనే విషయాన్ని విస్మరించరాదన్నారు.ఇక ఆలయంలో వస్త్రధారణ నిబంధనలను అమలుచేస్తున్నామని ఎవ్వరైనా సరే పంచెకట్టుకొని వస్తే అనుమతించాలని లేకుంటే అనుమతించవద్దని ప్యాంట్‌పై పంచె ధరించి వస్తే అనుమతించవద్దన్నారు. క్యూలైన్లలో తోపులాట అనేది లేకుండా హోంగార్డులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాహుకేతు పూజలు,అభిషేకాల సమయంలో,ప్రత్యేక దర్శనాల సమయంలో ఒకరి తరువాత మరొకరు వచ్చే విధంగా క్రమబద్ధీకరించాలని సూచించారు. తిరుపతి తిరుమలలో పని చేసిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఇక్కడ మంచి సేవలు అందించాలని పిలుపు నిచ్చారు. మీ సేవలకు ధర్మకర్తల మండలి పూర్తిసహాయ సహకారాలు అందిస్తామని వివరించారు.ఆలయ ప్రతిష్టనుపెంచే విధంగా పనిచేయాలని చైర్మెన్ శ్రీనివాసులు సూచించారు.

## 1.50కోట్ల ఉపాధి పనిదినాలు
### అల్లూరి జిల్లా డ్వామా పిడి డా.రమేష్‌రామన్



రాజవొమ్మంగిలో పాత్రికేయులుతో మాట్లాడుతున్న జిల్లా డ్వామా పిడి డా.రమేష్‌రామన్

**రాజవొమ్మంగి, డిసెంబరు 27, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో 2022-23సం.లో భాగంగా 1.50 కోట్లు ఉపాధిహామీ పని దినాల కల్పన లక్ష్యంలో 93లక్షలు పనిదినాలు పూర్తి అయ్యాయని జిల్లా డ్వామా పిడి డా.రమేష్‌రామన్ అన్నారు. మంగళవారం రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఉపాధిహామీ కార్యాలయంలో జరిగిన ఫీల్డ్‌అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు సమావేశానికి ఆకస్మికంగా ఆయన వచ్చారు. ఈసందర్భంగా ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ రూ. 375 కోట్లు విలువైన ఉపాధిహామీ పనుల్లో రూ.200 కోట్లు మెటీరియల్ పని ఉం దన్నారు. ఉపాధిహామీ జాబ్‌కార్డుకు ఆధార్ అనుసంధానం లేకపోతే వేతనం ఇవ్వ బడదని అన్నారు.జిల్లాలో 2.18 లక్షలు జాబ్‌కార్డులు ఉన్నారని వెల్లడించారు. డిసెం బరు నెల11 తేదీ వరకూ రూ.60 కోట్లు వేతనదారులకు పనిచేసినందుకు చెల్లిం చడం జరిగిందన్నారు. 4లక్షల 65వేల మంది వేతనదారులు ఉన్నారన్నారు. అమృత సరోవర్‌పథకంలో జిల్లాలో 75చెర్వుల అభివృద్ధిపనులు చేయాల్సి ఉండగా, 44 చెర్వులు పూర్తి అయ్యాయన్నారు. ఒక్కొక్క చెర్వుకు రూ.10లక్షలు ఉపాధిహామీ నిధులను వెచ్చించడం జరిగిందన్నారు. ఉపాధిహామీ కొత్తగా వినియో గిస్తున్న ఎన్.యం.యం.యస్‌యాప్‌ను జనవరి ఒకటోతేదీ నుండి ఖచ్చితంగా వినియోగించాలన్నారు. సుస్థిర ఆస్తులు అయిన చెర్వులు,మట్టి రహదారులు, పుం తరోడ్లు పనులు చేస్తున్నట్లు వివరించారు. వేతనదారులకు ఫలసాయాలను ఇచ్చే చెట్లును ఇవ్వాలనే లక్ష్యంతో రంపచోడవరం డివిజన్‌లో మునగ,పాడేరు డివిజన్‌లో కాఫీ, సిల్వర్ ప్లాంట్,పనసకావాలని వేతనదారులు అంటున్నారన్నారు. అన్ని ప్రాంతాల్లో జీడిమామిడి మొక్కలు కావాలంటున్నారని తెలిపారు. అన్ని రకాల మొక్కలు కలిపి సుమారు 3 లక్షలమొక్కల వేతదారులకు అందించడానికి నర్సరీ లను సిద్ధం చేసి రాబోయేసంవత్సరానికి ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి ఏపిఓ సురేష్‌కుమార్, జెఇ శ్రీనివాస్‌రెడ్డి, టిఏలు సుబ్బారెడ్డి, లక్ష్మమ్మ, పెంటన్న దొర, దుర్గాశ్రీను,రాజబాబు,లోవకుమారి, తులసి తేజస్విని పాల్గొన్నారు.

# వైకుంఠద్వార దర్శనాలు అందరికీ మహాలఘునే!
## ప్రొటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే దర్శనం
## రోజుకు 80వేలమంది భక్తులకు వైకుంఠద్వార దర్శనం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శ్రీవైష్ణవాలయాలలో అత్యంత పవిత్రమైన, ప్రాధాన్యత ఉన్న వైకుంఠద్వారదర్శనానికి సంబంధించి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజులు పాటు తెరచి భక్తులకు దర్శనాలు కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమైంది. గోవిందుడు కొలువై ఉన్న ఆనందనిలయానికి ఆనుకునే ఉన్న వైకుంఠద్వారం మోక్షమార్గం 2023 జనవరి 1వతేదీ అర్ధరాత్రి దాటిన తరువాత ఆగమోక్తంగా తెరవనున్నారు. ప్రతి ఏడాది ధనుర్మాసంలో ఏకాదశి,ద్వాదశి ఘడియల్లో మాత్రమే వైకుంఠద్వారం తెరిచి భక్తులకు ముక్తిని కల్పించడం పరిపాటి. అయితే గత ఏడాదినుంచి పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలు చేయిస్తున్నారు. 2023 జనవరి 2వ తేదీ నుంచి 11వరకు పదిరోజులు వైకుంఠ ద్వారాలు తెరచి రోజుకు 80వేలమంది భక్తులకు దర్శనం చేయించాలని నిర్ణయించారు. ఇందులో సమయనిర్దేశిత సర్వదర్శనం 50వేలు టిక్కెట్లు,300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు 25వేలు, వెనుకబడిన ప్రాంతాల భక్తులు, విఐపిలకు కలిపి మరో 10వేల టిక్కెట్లు జారీచేయనున్నారు. అన్ని రకాల ఆర్జితసేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు. తిరుమలలో భక్తులకు కల్పించే అన్ని రకాల దర్శనాలను రద్దుచేస్తారు. శ్రీవాణి దాతలతో సహా అందరికీ ఆ పదిరోజులు మహాలఘుదర్శనంలోనే స్వామివారిని వీక్షించేలా చూడనున్నారు. జనవరి 2వతేదీ వేకువజామున 1.30గంటలకే వివిఐపిల దర్శనాలు మొదలు కానున్నాయి. ఆ తరువాత ఉదయం 5గంటలనుంచే సామాన్యభక్తులకు సర్వదర్శనంలో వైకుంఠద్వార దర్శనం కల్పిస్తారు. తిరుమల స్థానికుల కోసం ప్రత్యేకంగా కేటాయించిన కౌంటర్‌తోబాటు తిరుపతిలోని తొమ్మిదికేంద్రాల్లో రోజుకు 50వేల ఎస్ఎస్‌డి టోకెన్లు జారీ చేస్తారు. ఆధార్‌కార్డు తప్పనిసరిగా చూపి ఈ టోకెన్లు పొందాల్సి ఉంది. వైకుంఠ ఏకాదశిరోజు ప్రొటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే దర్శన టిక్కెట్లు టిటిడి కేటాయించనుంది. 1,2తేదీల్లో ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించరు. 3.50లక్షల లడ్డూలు సిద్దంచేయనున్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం, వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా డిసెంబర్ 29వతేదీ నుండి జనవరి 3వరకు వసతికి ముందస్తు బుకింగ్ రద్దుచేశారు. జనవరి 2వతేదీ వైకుంఠ ఏకాదశిన తిరుమలలో ఉదయం స్వర్ణరథం ఊరేగింపు ఉంటుంది. 3వతేదీ స్వామివారి పుష్కరిణిలో చక్రస్నాన మహోత్సవం నిర్వహిస్తారు. వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాలలో భక్తులకు దర్శనాలు, సౌకర్యాలు, మిగిలిన ఎనిమిదిరోజుల్లో వైకుంఠద్వార దర్శనాలపై ఇప్పటికే పూర్తి ఏర్పాట్లులో టిటిడి ,పోలీసు, జిల్లా అధికారులు నిమగ్నమయ్యారు.

# ఆగమోక్తంగా కోయిల్ ఆళ్వారు తిరుమంజనం



**తిరుమల,డిసెంబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం ఉదయం కలియుగవైకుంఠం తిరుమల శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని టిటిడి అధికారులు మహాయజ్ఞంలా నిర్వహించారు. ప్రతి ఏడాది నాలుగుసార్లు తిరుమల వెంకన్న ఆలయంలో ఆలయ శుద్ధి నిర్వహిస్తారు. 2023 జనవరి 2వతేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం ఉదయం 6గంటల నుంచి ఆలయంలోపల పవిత్రంగా శుద్ధి చేశారు. ఆనందనిలయం మొదలుకుని మహాద్వారం వరకు ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామాగ్రి తదితర వస్తువులను పవిత్రమైన జలంతో శుద్ధి చేశారు. అనంతరం మూలవిరాట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇన్‌ఛార్జి ఇఓ అనిల్‌కుమార్‌సింఘాల్, బోర్డు సభ్యులు మధుసూదన్ యాదవ్, ఇన్‌ఛార్జి అదనపు ఇఓ వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, అర్చకులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డిని పరామర్శించిన విజయమ్మ

**జూపాడుబంగ్లా, డిసెంబరు 27 ప్రభా తవార్త:** తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వణాధికారి ధర్మారెడ్డి కటుంబ సభ్యులను మంగళ వారం విజయమ్మ పరామర్శిం చారు. ఇటీవల చంద్రమౌళిరెడ్డి గుం డెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే.ఆయన మృతిపట్ల ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. వెఎస్ విజయమ్మ ధర్మారెడ్డి సతీమణితోపాటుగావారి కుమార్తెను పరామర్శించారు. మాజీ రాజ్యసభ్యుడు కెవిపి రామచంద్రరావు, నెల్లూరు ఎంఎల్సీ వంకట నారాయణరెడ్డి, టిడిపినాయకులు గాలి చిన్న బాబు, కాల్వబుగ్గ సాయిబాబా మందిరం గురూజీ శ్రీశిసాయి గురూజీ, నందికొట్కూరు మున్సిపల్ ఛైర్మెన్ సుధాకరరెడ్డిలు ధర్మారెడ్డిని పరామర్శించారు. నంద్యాల జిల్లా ఎస్‌పి రఘువీరారెడ్డి చంద్రమౌళిరెడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన ధర్మారెడ్డిని ఓదార్చారు.అదే విధంగా కర్నూలుజిల్లా జాయింట్ కలెక్టర్ రామసుందర్‌రెడ్డి,ఆయన సతీమణి ధర్మారెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. జూపాడుబంగ్లా జెడ్పీటిసీ పోచా జగదీశ్వరరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి,వైకాపా నాయకులు పోచా హేమశేఖరరెడ్డి, తర్తూరు సర్పంచ్ నాగిరెడ్డి, ధర్మారెడ్డి తమ్ముడు నాగేశ్వరరెడ్డిలు ఉన్నారు.



చంద్రమౌళిరెడ్డికి నివాళులర్పిస్తున్న విజయమ్మ

వార్త

నిశ్చలమైన, ప్రశాంతమైన మనస్సే
మనిషికి గొప్ప భాగ్యం.
-సెయింట్ ఆగస్టీన్

# నష్టాల సాగు ఇంకెన్నాళ్లు?

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడపదాటలేదంటారు. వ్యవసాయం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దంపడుతుంది. కోట్లాది రూపాయలతో ఎన్నోరాయితీలతోపాటు రైతుల సంక్షేమం కోసం మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల జీవనవిధానంలో ఆశించిన మార్పు రావడంలేదు. రానున్న ఐదేళ్లలో రైతుల ఆదాయం రెట్టింపుచేస్తామని కేంద్ర పెద్దలు బహిరంగంగానే ప్రకటించి ఐదేళ్లు గడిచిపోయినా రెట్టింపు సంగతి దేవుడెరుగు నష్టాలు పెరిగిపోతున్నాయి. ఎవరెన్ని మాటాడినా, ఇంత చేశామని చెప్పుకుంటున్నా దేశంలో రైతుల పరిస్థితి నానాటికి దిగజారిపోతున్నది.కారకులు ఎవరైనా, కారణాలు ఏమైనా రైతులు ఎంతోకాలంగా బలైపోతూనే ఉన్నారు. 'నీ చేతన్ నా చేతన్ వరమడిగిన కుంతిచేతన్, వాసవి చేతన్... అరయంగా కర్ణుడీల్గె ఆర్వురి చేతన్' అన్నట్లు రైతుల ఈదుస్థితికి ఎంతోమంది మరెన్నో విభాగాలతోపాటు ప్రకృతిచేస్తున్న విన్యాసాలు కూడా కారణమవుతున్నాయి. గత దశాబ్దంగా ప్రకృతి రైతుల పట్ల పగబట్టి వ్యవహరిస్తున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టితో దేశంలోని రైతులు అల్లాడిపోతున్నారు. కొన్నిరాష్ట్రాల్లో అతివృష్టికి గురైతే మరికొన్ని రాష్ట్రాల్లో అనావృష్టి గురవుతున్నాయి. ఒకే రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో పరిస్థితి తీవ్ర అనావృష్టి కాగా, మరికొన్ని జిల్లాలు అతివృష్టితో అల్లాడిపోతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వం చేతనైనంత చేయూతనిస్తుంది. తోటి మానవులుగా ఎందరో వ్యక్తులు, ఎన్నో స్వచ్ఛందసంస్థలు చేతనైనంత సహాయం చేస్తున్నాయి. కానీ అతివృష్టితో, వరదలతో సర్వం కోల్పోయిన వారిని ఈ సహాయాలు ఎన్నిఅయినా తాత్కాలిక ఉపశమనం కలిగిస్తాయే తప్ప నష్టాలఊబి నుండి వారిని బయటకు తీసుకురాలేవు. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల పట్ల కొంత శ్రద్ధ చూపెడుతున్నారు. రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలు ప్రవేశపెట్టి ఏదో చేయాలనే తపన పడుతున్నారు. రైతులపక్షపాత ప్రభుత్వంగా తమ పాలనను అభివర్ణించే ప్రయత్నం కూడా చేస్తున్నారు.కాని రైతులను దగాచేస్తున్న దళారులను మరికొందరి మోసగాళ్లపై ఉక్కుపాదం మోపడంలో మాత్రం తెలుగు రాష్ట్రాల అధినేతలు అంతగా సఫలీకృతం కావడం లేదు. రైతులకు కావలసింది మాటలు, బాటలు, వాగ్దానాలు కాదు. ఎవరి దయాదాక్షిణ్యాలమీదనో బతకాలని దేశంలో ఏరైతు కోరుకోడు. వారికి న్యాయబద్ధంగా రావలసింది, కావలసింది అందేలా చూడాల్సిన బాధ్యత అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. అందులో పాలకులువైఫల్యం చెందుతున్నారు. ఈ వైఫల్యాలు అన్నదాతల ఆత్మహత్యలకు, వ్యవసాయరంగం కుదేలైపోవడానికి ప్రధాన కారణం. ఈ విషయాన్ని విస్మరించి ఏదేదో చేస్తామని ప్రకటించడం ఎంతవరకు న్యాయమో పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి.మొత్తం వ్యవసాయరంగానికి మూలం విత్తనాలు, ఎరువులు.అలాగే మొలచిన మొక్కలను చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహారక మందులు, పెరుగుదలకు ఉపయోగపడే ఎరువులు అత్యంత ప్రధానమైనవి. నాణ్యమైన విత్తనాలను సరసమైన ధరలకుసకాలంలో అందించాలి. ఆ ప్రయత్నం చేస్తున్నట్లు పాలకులు చెప్పుకుంటున్నా వాస్తవపరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. నకిలీ, నాసిరకం విత్తనాలు దేశమంతా సరఫరా అవుతున్నాయి. తలతాకట్టుపెట్టి అప్పోసొప్పోచేసి మొత్తం పెట్టుబడిపెట్టి శ్రమంతాచేసిన తర్వాత కోతకు వచ్చే సమయంలో అవి నాసిరకానివో, నకిలీవో అనితేలితే రైతులు కుప్పకూలిపోతున్నారు. అప్పులుచేసే మార్గంలేక, మళ్లీ అప్పుపుట్టక, మరో తోవకానరాక, ఆత్మాభిమానం చంపుకొని అప్పులవారి ముందు తలవంచుకొనలేక అన్నదాతలు ఆత్మార్పణ చేసుకుంటున్నారు. ఒకరుకాదు, ఇద్దరు కాదు వేలాదిమంది నేలతల్లిని నమ్ముకున్న హాలికులు అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు. రైతులు ఇలా మోసపోకుండా రైతులను దగాచేసే వారిని కట్టడి చేసేందుకు పటిష్టమైన విత్తనచట్టాన్ని తీసుకువస్తామని పాలకులు ఏనాటినుంచో హామీల మీద హామీలు ఇస్తున్నారు. అవి కాగితాలకు, ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. ఈ విషయంలో కేంద్రపెద్దలు ఎందుకు శ్రద్ధ తీసుకోవడం లేదో అర్థంకాదు.ప్రస్తుతం ఉన్నవిత్తన చట్టం రైతులకంటే దళారుల రక్షణకే ఉపయోగపడేలా ఉంది. దీనిని మార్చాలని విత్తనచట్టం రైతులకు కవచంలా ఉండేలా రూపొందించాలని రైతులు చేస్తున్న విజ్ఞప్తులు అటకెక్కించారనే చెప్పొచ్చు. ఏళ్లతరబడి ఆ చట్టం పార్లమెంటులో నిద్రపుచ్చుతున్నా పట్టించుకునే నాధుడే లేడు. పార్లమెంటు ఆమోదం పొంది చట్టం రూపం దాల్చకుండా ఈ నకిలీ వ్యాపారస్తులే అడ్డుపడుతున్నారనే ప్రచారానికిబలం చేకూరేలా ప్రస్తుత ధోరణులున్నాయి. రైతులకు ఆదాయాన్ని రెట్టింపుచేయకపోయినా కనీసం రైతులకు కొంత మేరకైనా రక్షణకల్పించి ఈ విత్తనచట్టానికి విముక్తి కల్పించాలి.రైతులను ఇలా దగాచేసివారి జీవితాలతో ఆటలాడుతున్న నకిలీ వ్యాపారులను 'టాడా'వంటిచట్టాన్ని ప్రయోగించి నిరోధించాలి. రాజకీయాలకు అతీతంగా ఆశ్రితపక్షపాతం లేకుండా కొరడా ఝుళిపించగలిగితే రైతులకు న్యాయం చేసినవారవుతారు.అలాగే ఎరువుల విషయంలోనూ గిట్టుబాటుధర విషయంలోనూ కేంద్రపెద్దలు శ్రద్ధచూపగలిగితే రైతులకు కొంతలోకొంత మేలు చేసినవారవుతారు. ఇంత పెద్ద జనాభాకు కావలసిన ఆహారోత్పత్తులు వారి 'చెమట' పుణ్యమనే విషయాన్నిపాలకపెద్దలు విస్మరించరాదు. రైతుల సంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటున్నపాలకులు చట్టాలే వారిని సంహరిస్తుంటే చూస్తుండడం భావ్యంకాదు.

ప్రార్థనకు ముఖ్యమైది హృదయం
కాని, కంఠం కాదు.



మహాత్మాగాంధీ

దయగల హృదయం, దీవించే
చేతులు అవే మనకు దైవభిక్ష.



స్వామి చిన్మయానంద

## ప్రజావాక్కు



### ప్రక్షాళన అవసరం

నిరుద్యోగం,పేదరికం పెరిగిపోతుండడంతో మనిషి అప్పనంగా లభించే ఆదాయం కొరకు మార్గాలు వెతుక్కుంటున్నాడు. రాజకీయాలను అందుకు ఒక అనుకూలమైన మార్గంగా ఎంచుకుంటున్నారు. దాని బలంతో మానవత్వాన్ని మరిచి హింసను ప్రవృత్తిగా చేసుకొని దోపిడీలకు, దౌర్జన్యాలకు, హత్యలకు తెగబడుతున్నారు.విస్తారంగా లభిస్తున్న మద్యం, మాదకద్రవ్యాలు అతడిని మరింతగా ప్రేరేపిస్తున్నాయి. సుపారీల సంస్కృతికి లోబడిపోతున్నాడు. దానితో అతడు అవినీతిని ఆశ్రయిస్తూ అక్రమ సంబంధాలు నెరపుకుంటూ అందులోనే వినోదిస్తూ కరడుగట్టిన నేరస్తుడిగా మారిపోతున్నాడు. డబ్బుకోసం ఇతరులనే కాకుండా సొంత కుటుంబ సభ్యుల్ని చంపేందుకు కూడా వెనుకాడడంలేదు. ఇటువంటి క్రూరులపట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించరాదు. వారికి ఉరిశిక్షలు వేయించాలి.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### రైతు సమస్యలకు పరిష్కారం చూపాలి

రాష్ట్రంలో, దేశంలోఅత్యధికంగా ప్రతి రైతు కుటుంబంపై రూ. 2.45 లక్షల అప్పు ఉందంటే రైతు కుటుంబాల దయనీయ పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అప్పుల ఊబిలో కూరుకుపోయి బలవన్మరణాలకు పాల్పడుతున్న రైతుల విషాద వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి.70శాతం జనాభా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న రాష్ట్రంలో ఇలాంటి దుస్థితి కొనసాగరాదు. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు తక్షణం రాష్ట్రంలో రైతాంగ సమస్యలపై దృష్టిసారించాలి. రైతు సంఘాల నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి పరిష్కార మార్గాలు ఆలోచించాలి. సాగునీటి వనరుల సద్వినియోగానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. పోలవరం ప్రాజెక్టుతోసహా అన్ని పెండింగ్ ప్రాజెక్టులు ఒక నిర్దిష్ట గడువులోపు పూర్తి చేసి ప్రతి ఎకరాలకు సాగు నీరు అందించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సజ్జల వ్యర్థ ప్రేలాపనలు!

రుషికొండ అక్రమ తవ్వకాలపై రాష్ట్ర హైకోర్టు కమిటీ వేయడం మంచిదేనని ప్రభుత్వ సలహాదారు సజ్జల వ్యాఖ్యానించడం విడ్డూరంగాఉంది. నిన్నటి వరకు అక్కడకు ఎవరినీ వెళ్లకుండా నిర్బంధాలు విధించారు.కోర్టులో సమర్థించుకుంటూ వాదనలు వినిపించారు. కమిటీ నివేదిక తప్పు పడితేబాధ్యులు ఎవరు? ప్రభుత్వం మరల సుప్రీంకోర్టుకు పోకుండా నివేదికను గౌరవిస్తుందా?ఇలాంటి సున్నిత అంశంపైసలహాదారు తగుదునమ్మా అంటూ మీడియా ముందుకు రావడం ఏమిటి?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### రాయితీల పునరుద్ధరణ అవసరం

రైళ్లలో గతంలో సాధారణ ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని 58 ఏళ్లు నిండిన మహిళలకు 50 శాతం, 60 ఏళ్లు నిండిన పురుషులకు 40శాతం రాయితీలను కల్పిస్తున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి అమలవుతున్న ఈ రాయితీలను కరోనా పుణ్యమాని సీనియర్ సిటిజన్స్ రాయితీలను రైల్వేశాఖ నిలిపివేసింది. తర్వాత అంతటా సాధారణ పరిస్థితులు నెలకొన్నా రాయితీల పునరుద్ధరణ జరగలేదు. ఇక ఈ రాయితీల వల్ల ప్రభుత్వానికి ఎంతో భారమవుతోందని,కాబట్టి ఇకపై ఎటువంటి రాయితీలను ఇవ్వడం కుదరదని రైల్వే మంత్రి చేసిన ప్రకటన సీనియర్ సిటిజన్లకు తీవ్రనిరాశే మిగులుస్తోంది.సీనియర్ సిటిజన్లకు వారి వయస్సు,ఆర్థికపరిస్థితి దృష్ట్యా ఉచిత ప్రయాణం, ఉచిత వైద్య సౌకర్యం, 24గంటలు అంబులెన్స్ సర్వీసులు, ఉచిత నర్సింగ్ వంటి సౌకర్యాలు ప్రవేశపెట్టాలని ఎప్పటినుంచో డిమాండ్ వినిపిస్తోంది.ఈ దిశగా ఇండియన్ ఎయిర్ లైన్స్ విమాన ధరలలో సీనియర్ సిటిజన్లకు 50 శాతం రాయితీలు ప్రవేశపెట్టింది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### విశ్వసనీయత ఎక్కడ?

ముఖ్యమంత్రి నా ప్రభుత్వంలో లంచాలు లేవని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉంది. ఏకంగా మంత్రులపై ఆధారాలతోసహా అవినీతిఆరోపణలువస్తున్నాయి.సదరు మంత్రులు ఆత్మరక్షణలో పడి పొంతనలేని, వితండ వాదనలకు దిగుతున్నారు. మరోవైపు,అంత ఆదర్శపాలన అయితే జి.ఓలను రహస్యంగా ఉంచడం ఎందుకు? రాజ్యాంగ సంస్థ కాగ్ అడిగిన సమాచారం ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి గతంలో వినలేదే? నిత్యం అధికారులు కోర్టు గుమ్మం ఎక్కవలసిన దుస్థితి ఎన్నడూ చూడలేదే? ఇంకా చెప్పాలంటే ప్రభుత్వ ప్రతి నిర్ణయం వెనుక పెద్ద దోపిడీ ఆలోచన ఉంది. అందుకే సొంత పార్టీ వారితో సహా ఎవరూ ఈ ప్రభుత్వాన్ని విశ్వసించడం లేదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### నేరాల వైరస్‌కు కళ్లెం వేయలేమా?

సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న గంజాయి స్కాంలకు డ్రగ్స్‌లకుస్త్రీలపై జరుగుతున్న హత్యాచారాలకు కళ్లేమే లేకుండాపోయింది. ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ పోలీసు వ్యవస్థకు కట్టడి చేయడం సవాల్‌గా మారింది. సైబర్ నేరగాళ్లను హైదరాబాద్ పట్టణానికి మచ్చ తెస్తున్నారు. చీకటి వ్యాపారస్తులను రాజకీయాలకు అతీతంగా కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రేమించుకునే యువతీయువకులలో ఆలోచనా విధానం మారాలి.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మన ఊరు, మన బడి లక్ష్యాన్ని చేరుకునేదెప్పుడు?

*ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయక వాటిలో సౌకర్యాలు కల్పించకపోవడం మరొకవైపు ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీలను ప్రభుత్వం నియంత్రణ చేయలేకపోవడం వలన పేదలకు నాణ్యమైన ప్రాథమిక విద్యఅందని ద్రాక్షలాగే రాష్ట్రంలో మిగిలిపోయింది. పేదలకు కనీస నాణ్యమైన ప్రాథమిక విద్యను ప్రభుత్వరంగంలో అందించలేకపోతే ప్రభుత్వం చెబుతున్నట్లుగా రాష్ట్రంలో పెరిగిన సంపదకి జరిగిన అభివృద్ధికి అర్థంఏమి ఉంటుంది. 2020 నీతి ఆయోగ్ ప్రకటించిన సుస్థిరాభివృద్ధి సూచిక డాష్ బోర్డు నివేదిక ప్రకారంగా నాణ్యమైన విద్యను అందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో 10వస్థానంలో ఉండటం గమనార్హం.*



డాక్టర్ తిరునహరి శేషు

దేశంలోనూ, రాష్ట్రంలోనూ మానవ వనరుల నాణ్యతను పెంచడానికి గుణాత్మకమైన మార్పును సాధించడానికి సామాజిక అవస్థాపనా నిర్మాణంలో భాగమైన విద్య, ఆరోగ్య రంగాలను ప్రభుత్వాలు బలోపేతంచేయాలి.స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల కాలంలో విద్యాఆరోగ్య రంగాలను బలోపేతం చేయడం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన విధానాలు ప్రత్యేక పథకాలు ఆశించిన స్థాయిలో విజయవంతం కాకపోవడం వలన కోట్లాది పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులోకి రాకపోవటం విచారకరం. విద్యారంగంలో ప్రైవేటీకరణ ప్రారంభమైన తరువాత కార్పొరేట్‌శక్తుల ప్రవేశంతో విద్య అత్యంత ఖరీదైన వస్తువుగా మారుతుంటే మరొకవైపు ప్రభుత్వరంగంలో విద్యావ్యవస్థ ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నానాటికి హీనస్థితిలోకి నెట్టివేయబడుతుంది.విద్యావ్యవస్థలో సమూల మార్పుల కోసం భారత ప్రభుత్వం జాతీయ నూతన విద్యావిధానాన్ని ప్రవేశపెడుతున్న తరుణంలో నాణ్యమైన విద్యను ముఖ్యంగా ప్రాథమిక విద్యను పేదలు అందుకోవాలంటే ప్రభుత్వరంగంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల రూపురేఖలను మార్చాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు చేపట్టాలి.తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ నాయకత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చింది. నిధులు,నీళ్ల నియామకాలతోపాటు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయితే కెజి నుండి పిజి వరకు నాణ్యమైన ఉచిత కార్పొరేట్ ఇంగ్లీష్ మీడియం విద్య అందిస్తామని కీలక హామీని ఇచ్చారు. సమైక్యాంధ్రప్రదేశ్‌లో ఆంధ్ర ప్రాంతంలో ఏర్పాటు అయిన విద్యాసంస్థలు ఇక్కడ ఏర్పాటు కాలేదు. ప్రాథమిక పాఠశాల నుండి విశ్వవిద్యాలయాల వరకు ఆంధ్ర ప్రాంతంతో పోలిస్తే తెలంగాణ ప్రాంతం వివక్షతకు గురైందనే చెప్పాలి. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంత బిడ్డలు నాణ్యమైన విద్యకు దూరమైనారు కాబట్టే రాష్ట్రంఏర్పాటైన తర్వాత ప్రభుత్వరంగంలో నాణ్యమైన విద్య అందుతుందని, విద్యావ్యవస్థ సమూల ప్రక్షాళన కావించబడుతుందని ఆశించారు. కానీ నేతల మాటలు, వాగ్దానాలు నీటిమీద రాతలుగానే మిగిలిపోతూ ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో విద్యావ్యవస్థను ప్రక్షాళన చేయడం కోసం ప్రభుత్వబడులను ప్రభుత్వ విద్యావ్యవస్థలను బలోపేతం చేయడానికి హామీమేరకు కెజి నుండి పిజి వరకు ప్రభుత్వ రంగంలో విద్యను అందచేయడానికి, ప్రభుత్వం చేపట్టిన చర్యలు పెద్దగా ఏమీ లేవనే చెప్పాలి. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో విద్యావిధానం రూపొందించకపోగా ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం ఉన్నత విద్యలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు అనుమతి ఇచ్చి విద్యావ్యవస్థను మరింత దిగజార్చిందనే భావన వ్యక్తం అవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో దరిదాపు 26,065 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 1300 పాఠశాలలో విద్యార్థులు లేరనే సాకుతో మూసివేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా ఈ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను కల్పించడంతో పూర్తిస్థాయిలో బోధన సిబ్బందిని నియమించడంలో ప్రభుత్వం విఫలమైంది. శౌచాలయాలు,ఫర్నిచర్ బోర్డులు, తాగునీరు,విద్యుత్ డిజిటల్ సౌకర్యాలు వంటశాలలు, పాఠశాల భవనాల నిర్మాణం లాంటి సౌకర్యాల కల్పనపై ప్రభుత్వం దృష్టిపెట్టలేదు. కానీ తెలంగాణ రాష్ట్రానికి భిన్నంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించడానికి డ్రాప్ అవుట్స్‌ని తగ్గించడానికి మనబడి నాడు,నేడు కార్యక్రమాన్ని 2019లోనేచేపట్టింది. అదేవిధంగా ఢిల్లీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో తీసుకువచ్చిన సంస్కరణలు సర్వోదయ పాఠశాల ఏర్పాటుతో ఆ రాష్ట్రాలలోని



ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఎదగటం, ఫలితాలు సాధించడంతోపాటు ఎన్రోల్మెంట్ కూడా పెరిగింది అనే విషయాన్ని గమనించాలి. మరొకవైపు కేంద్రప్రభుత్వం కూడా దేశంలోని 14,597ప్రభుత్వపాఠశాలలను ఎంపిక చేసుకొని సౌకర్యాలను మెరుగుపరచడానికి మౌలిక వసతులు కల్పన కోసం 27,360కోట్ల రూపాయల వ్యయంతో పిఎం అనే వినూత్న పథకాన్ని ప్రకటించింది. కానీ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించడానికి మౌలికవసతుల కల్పనకు 2022-23 రాష్ట్ర బడ్జెట్‌లో మన ఊరు, మనబడి మన బస్తీ మనబడి కార్యక్రమం కింద రూ.7289 కోట్లను కేటాయించింది. ఈ పథకం కింద మొదటిదశలో 9123 పాఠశాలలో చేపట్టే 12 రకాల మౌలిక సదుపాయాల కల్పన కోసం 3417 కోట్ల రూపాయలను కేటాయించింది. కానీ ఇప్పటివరకు కేవలం 1200 పాఠశాలలో మాత్రమే పనులను పూర్తిచేశారు. మన ఊరు, మనబడి పథకం కింద మొదటి దశలో ఎంపిక చేసిన పాఠశాలలోనే పనులను పూర్తి చేయలేకపోయిన ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో సౌకర్యాల కల్పనకు ఎంత సమయం పడుతుందో చెప్పలేని స్థితిలో ప్రభుత్వం ఉంది.ప్రభుత్వ బడ్జెట్‌లో నిధులు కేటాయించినప్పటికీ వాటిని విడుదల చేయడంలో, ఖర్చు చేయడంలో శ్రద్ధ కనపరచకపోవడం వలన పాఠశాలలో సౌకర్యాలు కల్పనకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం పనులను మధ్యలో నిలిపివేసి వెళ్లిపోవడంతో పథకం లక్ష్యం నీరుగారిపోతుంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం వలన ప్రభుత్వ పాఠశాలలో దుస్థితి అందులో చదువుకుంటున్న విద్యార్థుల పరిస్థితి నానాటికి దుర్భరంగానే మారిపోతుంది. తెలంగాణ రాష్ట్రంలో 2124 పాఠశాలలో మరుగుదొడ్లు అలాగే 11,124 పాఠశాలలో తాగునీరు సౌకర్యాలు లేవు అని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజ్యసభలో నివేదికను సమర్పించారు. బాసర ట్రిపుల్ ఐటిలోని పరిస్థితులు సరూర్‌నగర్ జూనియర్ కళాశాలలో నెలకొన్న పరిస్థితులే రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలో ఉన్నాయనేది వాస్తవం. నిబంధనల ప్రకారం ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక టాయిలెట్ ఉండాలి. కానీ సరూర్‌నగర్ జూనియర్ కళాశాలలో 700 మంది విద్యార్థులు ఉంటే ఒకే ఒక టాయిలెట్ ఉన్నటువంటి అధ్వానమైన పరిస్థితులలో తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాలలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా మరుగదొడ్ల సౌకర్యం లేకపోవడం వల్ల ఆడపిల్లలు తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వపాఠశాలలో సౌకర్యాలను మెరుగుపరచడానికి చర్యలు చేపట్టకపోవడం శోచనీయం. బాసర విద్యార్థులు సరూర్‌నగర్ విద్యార్థులు ఉద్యమించిన తరువాతనే ఆయా విద్యాసంస్థలలో సౌకర్యాలు మెరుగైనాయి. కాబట్టి ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు మౌలిక వసతులుకల్పించే విధంగా పౌర సమాజం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వపాఠశాలలో సౌకర్యాలే కాక ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ నియామకాలు చేపట్టకపోవడం మరొకపెద్ద సమస్యగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ఒకే ఒకసారి టీచర్ రిక్రూట్మెంట్ టెస్ట్ ద్వారా ఎనిమిది వేల ఉపాధ్యాయ నియామకాలు మాత్రమే చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి ముఖ్యంగా పాఠశాల విద్యకునిధులు పెంచడమే కాదు. కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చుచేస్తూ లక్ష్యాలను చేరుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. 2021-22 బడ్జెట్‌లో పాఠశాల విద్యకు 11735 కోట్ల రూపాయలు కేటాయిస్తే 2022-23 బడ్జెట్‌లో ఆ కేటాయింపులను 13,725కోట్లకు పెంచారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగం వాటా 6.2శాతంగానే ఉంది. కాబట్టి రాష్ట్ర బడ్జెట్ ఏర్పాటు చేస్తారు. విద్యారంగానికి 10శాతం నిధులు కేటాయించి ఖర్చు చేసినప్పుడే ఆశించిన వాస్తవిక ఫలితాలు సాధించే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఎనిమిది సంవత్సరాల కాలంలో గురుకుల రెసిడెన్షియల్ విద్యాసంస్థలు ఏర్పాటే పెద్ద విజయంగా ప్రభుత్వం భావిస్తుంది. కానీ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయక వాటిలో సౌకర్యాలు కల్పించకపోవడం మరొకవైపు ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీలను ప్రభుత్వం నియంత్రణ చేయలేకపోవడం వలన పేదలకు నాణ్యమైన ప్రాథమిక విద్యఅందని ద్రాక్షలాగే రాష్ట్రంలో మిగిలిపోయింది. పేదలకు కనీస నాణ్యమైన ప్రాథమిక విద్యను ప్రభుత్వరంగంలో అందించలేకపోతే ప్రభుత్వం చెబుతున్నట్లుగా రాష్ట్రంలో పెరిగిన సంపదకి జరిగిన అభివృద్ధికి అర్థంఏమి ఉంటుంది. 2020 నీతి ఆయోగ్ ప్రకటించిన సుస్థిరాభివృద్ధి సూచిక డాష్ బోర్డు నివేదిక ప్రకారంగా నాణ్యమైన విద్యను అందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో 10వస్థానంలో ఉండటం గమనార్హం. ●

# రష్యా, ఉక్రెయిన్ శాంతిబాట పట్టాలి..

కనుమ ఎల్లారెడ్డి

దాదాపు పది నెలలకుపైగా యుద్ధ వాతావరణంలో రెండు దేశాలు ఉన్నాయి. అయితే రష్యా కాస్త మెత్తబడినట్లుగా కనిపిస్తోంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికా పర్యటనతో రష్యా ఆలోచనలోపడింది. దౌత్య మార్గాల ద్వారా యుద్ధాన్ని ముగిస్తామని పుతిన్ వ్యాఖ్యానించడం గమనార్హం. ఇప్పటికే రష్యా యుద్ధంలో చాలా నష్టపోయింది. ఇక ఉక్రెయిన్ సంగతి సరేసరి. నష్టపోయిన ప్రాంతాలను మరమ్మతులు చేయడం, రెండు దేశాలకు భారమే. రష్యా ఆర్థిక స్థితిలో ఉన్నా, ఎటొచ్చి ఉక్రెయిన్ పరిస్థితే అగమ్యగోచరం. అందు నిమిత్తమే జెలెన్‌స్కీ స్వయంగా అమెరికా వెళ్లి బైడెన్ సంప్రదించి అక్కడ సభలో మాట్లాడి అందరి అభిమానాన్నిపొందాడు. ఉక్రెయిన్‌కు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని, యుద్ధంలో దెబ్బతిన్న ప్రాంతాలకు మరమ్మతులు, వాటి నిర్వహణకు భారీగా నిధులు ఇవ్వనున్నామని ప్రకటించారు. ముఖ్యంగా ఉక్రెయిన్ రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తామని అందునిమిత్తం అమెరికా వారికి ఆయుధాలు సమకూర్చుతుందనేది నగ్న సత్యం. ఉక్రెయిన్ ఇంతవరకు లొంగకపోవడం అమెరికా చేస్తున్న సహాయసహకారాలే ఆ విషయం జెలెన్‌స్కీ అమెరికాలో పర్యటనతో తేటతెల్లం అయింది. అందుకు అమెరికా కూడా ఉక్రెయిన్‌కు భారీ సహాయం అందిస్తానని మాటఇచ్చింది. ఇవన్నీ నిశితంగా గమనించిన రష్యా, ఉక్రెయిన్‌తో యుద్ధం ఇప్పుడిప్పుడే ముగియదు అనుకున్నాడో ఏమో వెంటనే ఆయనలో మానవత్వం నిద్రలేచి యుద్ధాన్ని ముగిస్తానని చెప్పడం, అందుకు దేశాల దౌత్య మార్గాలే శరణ్యమని కీలక ప్రకటన చేశాడు. జెలెన్‌స్కీ అమెరికా కాంగ్రెస్‌లో మాట్లాడిన మాటలు పుతిన్ కళ్లు తెరిపించాయని భావించవచ్చు. నూతన సంవత్సరంలో కూడా అణుదాడులు ఉంటాయని చెప్పి వెంటనే మాట మార్చడం చూస్తుంటే పుతిన్ మెత్తబడినట్లుగా కనిపిస్తోంది. యుద్ధంలో రష్యా సైనికులు నానా బాధలు అనుభవిస్తున్నారు. పడరాని అగచాట్లు పడుతున్నారు. సైనికుల ధీనగాథ వర్ణనాతీతం. ఇది చూసైనా పుతిన్ మనసు మారాలి. ఇప్పుడు అమెరికాతో సంభాషించే అవకాశం రష్యాకు వచ్చింది. యుద్ధం చేయాలనే కోరిక తమకులేదని, మా ఆందోళన, పరిస్థితి అమెరికా కాని పశ్చిమ దేశాలు కాని సరైనరీతిలో అర్థం చేసుకోలేదని అందుకే యుద్ధం ఉధృతమైందని పుతిన్ వ్యాఖ్యానించారు. కనీసం మా మాట వినడానికి కూడా వాళ్లు ఇష్టపడటం లేదని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ తెలిపారు. యుద్ధం వల్ల నష్టం అని మాకు తెలుసు అయినా ఉక్రెయిన్ దేశాల సహాయం ఆర్థించి యుద్ధం ఉధృతం చేసింది. ఇప్పటికీ మేము చర్చలకు సిద్ధంగా ఉన్నామని అయినా ఉక్రెయిన్ వాటి మిత్రపక్షాలు రష్యాను దెబ్బతీయాలని లక్ష్యంతో పనిచేశాయని అందుకే యుద్ధం భీకరంగా తయారైందని రష్యా ఆరోపణ. యుద్ధం ముగింపునకు తాము కిడ్స్ కోరుకుంటున్నామని ఇదే మాట భారత ప్రధాని నరేంద్రమోడీతో నేను చెప్పానని ఈ సందర్భంగా పుతిన్ వ్యాఖ్యానించారు. రష్యా యుద్ధం ముగించాలంటే దౌత్యమార్గం ద్వారా రెండు దేశాలు అర్థవంతమైన చర్చలు జరపాలి అనే వ్యాఖ్య ద్వారా అమెరికా స్పందించింది. పుతిన్‌తో మాట్లాడేందుకు బైడెన్ సిద్ధంగా ఉన్నారని అమెరికా అధికార ప్రతినిధి కీర్బి వెల్లడించారు. యుద్ధం ఇంతవరకు రావడం రష్యా చేసిన క్రియలే కారణం. రష్యా తేలికగా ఉక్రెయిన్‌ను లొంగదీసుకోవచ్చు అనే మిషతో ఉంది.కాని అందుకు విరుద్ధంగా ఉక్రెయిన్ పోరాడటం రష్యాను ఆలోచనలో పడవేసింది. తరచి చూస్తే ఉక్రెయిన్ ధైర్యమంతా అమెరికానే. అమెరికా అండతోనే అది ముందుకు సాగింది. అమెరికాతోపాటు అనేక దేశాలు ఉక్రెయిన్‌కు అండగా నిలిచాయి. ఉక్రెయిన్ దెబ్బ తిన్నా చాలినన్ని ఆర్థిక సహకారం, అంతేస్థాయిలో ఆయుధాలు అందుకున్నారు. అది గ్రహించే పుతిన్ ఇక యుద్ధం కొనసాగించ కూడదు అని నిర్ణయించుకున్నారు. ఇప్పుడు రష్యా ఒక అడుగు ముందు వేయాలి. యుద్ధానికి ముగింపు దౌత్య మార్గాల ద్వారా సాధ్యమనే విషయాన్ని గ్రహించి అమెరికాతో ఫలవంతమైన చర్చలు జరిపితే సత్ఫలితాలు వస్తాయి. ఇక కొద్ది రోజులలో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న దరిమిలా రష్యా పంతాలు, ఆధిపత్య ధోరణులు విడనాడి శాంతితో అడుగు ముందుకు వేయాలి. అదే రష్యా చేస్తే ఖచ్చితంగా సత్ఫలితాలు ఉంటాయి. రష్యా, ఉక్రెయిన్ పౌరులు కూడా సంతోషిస్తారు. ప్రస్తుత తరుణంలో దేశాలు ఐక్యతతో ఉండాలి. సమస్యలు ఉత్పన్నం కాకూడదు. కలిసికట్టుగా ఉంటేనే మంచిది అని తలంచి రెండు దేశాలు అడుగు ముందుకు వేయాలి. ఇప్పుడు రష్యా నుంచే శాంతి చర్చల మాట వినిపిస్తోంది. కాబట్టి ఉక్రెయిన్ దీనిని అవకాశంగా తీసుకుని చర్చలు ప్రారంభించాలి. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య అమెరికా సహా దేశాలు, ఆ దేశ ప్రజల భద్రత గురించి నిర్ణయాలు తీసుకుంటే మంచిది. రెండు దేశాలు తీవ్రంగా నష్టపోయాయి. రెండు దేశాల సైనికులు కూడా యుద్ధంపట్ల ముభావంగా ఉన్నారు. కనుక కొత్త సంవత్సరంలో విశ్వశాంతికి అడుగుపడుతుందని రష్యా, ఉక్రెయిన్ యుద్ధం పరిసమాప్తి కావడం ప్రపంచ దేశాలకు నూతన సంవత్సరం కానుకగా ఉండాలి. ●

# మాతృభాష పరిరక్షణ ఎన్నికల వాగ్దానమేనా?

ఒబ్బిని సన్యాసిరావు

తమిళనాడులోని సాలెంలో డి.ఎమ్.కె.పార్టీకి చెందిన ఓ 85 ఏళ్ల కార్యకర్త, కేంద్ర ప్రభుత్వం హిందీని తమిళనాడులో అమలుకి పూనుకున్నందుకు నిరసనగా ఆత్మహత్య చేసుకున్నాడన్న వార్త తమిళ భాషాభిమానులు అప్రతిహాతంగా తమ భాషా పరిరక్షణా ఉద్యమంలో భాగంగా కొనసాగిస్తున్న దృఢమైన నిబద్ధత గల నిరసనలకు తార్కాణమని చెప్పవచ్చు. అలాగే తమిళ ప్రజలు భాషని ఎంత పవిత్రంగా ఆరాధిస్తారో, పూజిస్తారో అన్నది ఈ సంఘటన తెలియచేస్తుంది. ఎన్నికల రుతువు ఆగమన వేళ, తాజాగా ఇక్కడ తెలుగుజాతి, తెలుగు ప్రజలు అన్న పదాలు రాజకీయ పక్షాల సభల్లో ప్రతిధ్వనిస్తుంది. ఓ పక్క తెలుగువారి తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పడిన రాజకీయ పార్టీ తెలంగాణ పదాన్ని భారత్‌గా మార్చుకున్నా సరే. రాజకీయ పక్షాలన్నీ రకరకాలుగా ప్రచార వాహన సామగ్రి సమకూర్చుకోవడం, రకరకాల నినాదాలు సిద్ధం చేసుకోవడం,నానా విధాల ఎత్తుగడలు ప్రదర్శించడం ఉధృతిగా జరుగుతున్నాయి. అయితే ఏ కోశానా ఈ మొత్తం రాజకీయ పక్షాల్లో తెలుగుజాతి భాషా సంస్కృతుల మనుగడ గురించి గాని, ఉనికి గురించి కాని, వాటి పరిరక్షణ గురించి కాని ఎటువంటి ప్రస్తావన రావడం లేదు. తేటతెల్లంగా మాతృభాష మునిగిపోతున్న దృశ్యాలు కళ్లముందు కదలాడుతున్నా సరే. జాతి గౌరవం గురించి, చరిత్ర గురించి కాని ఇసుమంతైనా స్పృహలేదు. వేదన లేదు. తమ సొంత భాషలో ఘనమైన పుట్టుదెప్పులతో పరస్పర వాగ్బాణాలతో గెలుపు ప్రయోజనాల దిశగా సాగిపోతుంటారు. వర్తమానమంతా రాజకీయ పక్షాల ఆర్థిక నేరారోపణల రుతువుగానే ప్రదర్శించబడుతుంది. సాధారణంగా పాత్రికేయ వృత్తిలో భాగంగా ఎంతో మంది రాజకీయ నాయకులని కులుస్తున్నప్పటికీ, వాళ్లని వెంటాడే దృశ్యం ఏమిటంటే, ఎంతగా రాజకీయ నాయకులు విదేశాలలో నివసించడం జరిగినా, దేశ, దేశాలు చుట్టుముట్టినా, తప్పనిసరిగా ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కొని, వాళ్లందరూ తిరిగి తమ స్వదేశాలకు, సొంత ప్రాంతాలకు తిరిగి వచ్చేస్తుంటారని, అలాకాకపోతే ఆ నాయకులు, ప్రజల మధ్య లేక శక్తులు ఉడిగిన వారైపోతుంటారని ఓ పాత్రికేయుడు తన అనుభవాన్ని వివరించడం జరిగింది. ఈ నేపథ్యం దృష్ట్యానైనా పాలకులు తమ సొంత





ప్రాంత జాతిభాషా సంస్కృతుల మనుగడనీ, ఉనికినీ కాపాడవలసిన నైతిక బాధ్యత వహించవలసి ఉంది. ఇటీవల హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఎన్నికలలో హిందుత్వం మీద హిమాచలత్వం గెలిచిందని అక్కడి విశ్లేషకులు నిఖార్సుగా అభిప్రాయపడ్డారు. అక్కడి ప్రజలు తమ ప్రాంత భాషా సంస్కృతులు, వేషభాషలు, ఆహార విహారాలు, పండుగలూ, పబ్బాలు మొదలైన వాటికి ప్రాధాన్యమిచ్చి బయటి వాతావరణ ప్రలోభాలకి లోనుకాకుండా సొంత నేల సంస్కృతికి విలువిచ్చి ఓట్లు వేశారని తెలిసింది. ఈనేపథ్యంలో కూడా తెలుగు పాలకులు తెలుగుజాతి సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉంది. ఇటీవలి కాలంలో భారతీయ నర్సుల విశిష్టమైన సేవలను గుర్తించి తమ దేశానికి ఆహ్వానించిన సందర్భంగా ఫిన్లాండ్ దేశం కుటుంబాలతో ఆ దేశం వలస వెళ్లిన వాళ్లకి, వివిధ సదుపాయాల కల్పనలో భాగంగా పిల్లల పగటి సంరక్షణతోపాటు, అక్కడి స్థానిక భాష నేర్చుకోవడానికి అయ్యే ఖర్చులో సగభాగం భరిస్తుందని చెప్పుకొచ్చారు. ఇలా ప్రతిచోటా, ప్రతి సన్నివేశంతో స్థానికతతోపాటు, జాతి ఆచార వ్యవహారాలతోపాటు భాషా సంస్కృతుల పరిరక్షణలు కూడా మనకి ద్యోతకమవుతున్నాయి. దేశ సాంస్కృతిక విజ్ఞాన వారసత్వ సంపదని పరిచయం చేయడంతోపాటు పునరుద్ధరించాలన్న సంకల్పంతో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కూడా నూతన విద్యా విధానంలో భాగంగా కొత్త కోర్సులు రూపకల్పనచేస్తుంది ఇంగ్లీష్ తోపాటు ఆధునిక భారతీయ భాషల్లో. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఓ తీర్పులో ప్రతీ ఒక్కరి చిన్న చిన్న మూలుగులని కూడా వింటుందని అన్నారు. వ్యక్తి స్వేచ్ఛ, ప్రాథమిక హక్కుల పరిరక్షణలో భాగంగా వ్యక్తి స్వేచ్ఛా హక్కు చాలా విలువైనదని, తోసిపుచ్చడానికి వీలులేదని, మన రాజ్యాంగం గుర్తించిందని కూడా వక్కాణించారు. సాంకేతికంగా చూస్తే అర్టిఫిషియల్ మేధస్సుతో గూగుల్, వందకిపైగా భారతీయ భాషలలో ఇంటర్నెట్‌ని కూడా అభివృద్ధి చేస్తున్నది. ఆరంభశూరత్వం అపవాదుని తొలగించుకొని తెలుగు రాష్ట్రాలు, మృగ్యమైపోతున్న తమ మాతృభాషని పరిరక్షించుకోవడం అన్నది నిర్వివాదాంశం. అందుకు అన్ని రాజకీయ పక్షాలు తమతమ ఎన్నికల వాగ్దానాలలో భాగంగా తెలుగు భాషా పరిరక్షణని తప్పనిసరి చేయాలి. ఉద్యమ గాలులు వీస్తూనే ఉన్నాయి. మాటలు మూగబోయి పిడుగులు పడేవరకు తాత్సారం చేయకూడదు. ●

# కరెన్సీ నోట్లపై బాపూజీ బొమ్మను తీసేయండి: గాంధీ ముని మనవడు



**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** ఇటీవలే సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీని ఆర్‌బిఐ విడుదల చేసింది. దీన్ని రిటైల్, హోల్‌సేల్ లావాదేవీలకు వినియోగిస్తూ, ప్రయోగాత్మకంగా కొన్ని పట్టణాల్లో పరీక్షిస్తున్నారు. ఈ రూపీపై మహాత్మా గాంధీ ఫోటో లేకపోవడంతో గాంధీ ముని మనవడు తుషార్ అరుణ్ గాంధీ తన అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యంగ్య ధోరణిలో వ్యక్తంచేశారు. కొత్తగా ప్రవేశపెట్టిన డిజిటల్ కరెన్సీపై బాపై బొమ్మ వేయనందుకు ఆర్‌బిఐకి, భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఇప్పుడు దయచేసి ఆయన ఫోటోని పేపర్ కరెన్సీపైనా తొలగించండి అంటూ ఆయన ట్విట్టర్లో పేర్కొన్నారు. తుషార్ గాంధీ ట్వీట్‌పై కేంద్ర ప్రభుత్వం స్పందిస్తుందో, లేదో చూడాల్సి ఉంది. కానీ ఎక్కువ మంది ట్విట్టర్ యూజర్లు తుషార్ గాంధీకి వ్యతిరేక కామెంట్లు చేయడం గమనించొచ్చు. ఒక్క గాంధీ ఫోటోనే ఎందుకు వేయాలి సర్, ఆ మాటకొస్తే కరెన్సీ నోట్లు, కాయిన్లపై అందరు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలను వేయాల్సిందేనంటూ ఓ యూజర్ స్పందించాడు. పేపర్ కరెన్సీ వినియోగానికి ప్రత్యామ్నాయంగా డిజిటల్ కరెన్సీని సిబిడిసి పేరుతో ఆర్‌బిఐ తీసుకొచ్చింది.

దీని వల్ల ఎన్నో వ్యయాలు ఆదా అవ్వడంతో పాటు, నగదు నిర్వహణ రూపంలో ఉన్న సమస్యలను పరిష్కారం లభించనుంది.

ప్రస్తుతం వినియోగంలో ఉన్న అన్ని రకాల కరెన్సీ నోట్ల డినామినేషన్లలో ఈ-రూపీ కూడా అందుబాటులోకి రానుంది. ఈ రూపీ వచ్చినా భౌతిక కరెన్సీ నోట్లు కూడా చలామణిలో ఉంటాయి.

# టెన్షన్ పెడుతున్న చైనా - తైవాన్ కీలక నిర్ణయం

**తైపీ, డిసెంబరు 27:** చైనా నుంచి యుద్ధం, ఆక్రమణల ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో తైవాన్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో యేడాది మిలిటరీ సర్వీసును తప్పనిసరి చేస్తూ మంగళవారం ఆదేశాలు జారీచేసింది. చైనా నుంచి ఏనాటికైనా ఆక్రమణ తప్పదనే భయాందోళనలో ఉండింది ఈ చిన్న ద్వీపదేశం. ఈ నేపథ్యంలో అధ్యక్షురాలు సాయ్ ఇంగ్ - వెన్ స్వయంగా ఈ ప్రకటన చేయడం విశేషం. తైవాన్‌పై చైనా బెదిరింపులు తీవ్రంగా కనిపిస్తున్నాయి. యుద్ధం కావాలని ఎవరూ కోరుకోరు. కానీ, నా టోలి పౌరులాలా, శాంతి ఆకాశం నుంచి ఊడిపడదని గుర్తించాలి అంటూ ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. సరిహద్దులో త్వరగతిన మారుతున్న పరిస్థితుల ఆధారంగా, నాలుగు నెలల మిలిటరీ సర్వీస్ సరిపోదు. అందుకే దానికి ఏడాదికి పొడిగించాలని నిర్ణయించాం. 2024 నుంచి యేడాది మిలిటరీ సర్వీస్ తప్పనిసరి కానుంది. 2005 జనవరి 1వ తేదీ తర్వాత జన్మించిన వాళ్లందరికీ కొత్త కొనసాగింపు వర్తిస్తుందని సామ్ ఇంగ్ వెన్ ప్రకటించారు. రెండు రోజులు కిందట తైవాన్ సమీపంలో చైనా సైనిక విన్యాసాలు నిర్వహించింది,. వాషింగ్టన్, తైపీలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నాయని, సైనిక విన్యాసాలను చైనా సమర్థించుకుంది కూడా తైవాన్‌లో ఒకప్పుడు యేడాది మిలిటరీ సర్వీస్ నిబంధన ఉండేది. కానీ తర్వాతి కాలంలో దానిని నాలుగు నెలల కాలపరిమితికి కుదించారు. అయితే సరిహద్దులో సైనిక చర్యల ద్వారా చైనా కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో డ్రాగన్ కంట్రీ నుంచి ఏనాటికైనా యుద్ధం తప్పదనే భావనలోకి చేరుకుంది తైవాన్. తమను తాము స్వపరిపాలన, ప్రజాస్వామిక దేశంగా తైవాన్ ప్రకటించుకుంది. కానీ తైవాన్ తమ భూభాగానికే చెందుతుందని డ్రాగన్ కంట్రీ ప్రకటించుకుంటూ వస్తోంది. ఈ నేపథ్యంలో తైవాన్‌కు అండగా అమెరికా ప్రకటనలు ఇవ్వడం, అక్కడి ప్రతినిధులు తైవాన్ గడ్డపై పర్యటించడం చైనాకు కోసం తెప్పిస్తోంది. ఈ పరిస్థితులకు తోడు చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ఈ మధ్యకాలంలో దూకుడు ప్రదర్శిస్తున్నారు. తైవాన్ సరిహద్దులో వరుసపెట్టి మిలిటరీ ఆపరేషన్స్ నిర్వహిస్తుండడంతో తరచుగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా తరహాలో చైనా కూడా తమ భభ్రాగంపై దురాక్రమణకు పాల్పడవచ్చనే ఆందోళన వ్యక్తం చేస్తోంది తైవాన్.



# అమెరికాలో 60 దాటిన 'మంచు' మరణాలు



**వాషింగ్టన్, డిసెంబర్ 27:** వాతావరణంలో నెలకొన్న విపత్కర పరిస్థితుల వల్ల అమెరికా, కెనడాల్లో బాంబు సైక్లోన్ ఏర్పడింది. వేగంగా వీచే చలిగాలులు, భారీగా మంచు కురియడం బాంబు సైక్లోన్ లక్షణాలుగా భావిస్తారు. దాంతో, రహదారులు, భవనాలు, కాలనీలు మంచులో కూరుకుపోతాయి. జనం ఎటూ కదల్లేని స్థితి ఏర్పడుతుంది. అత్యవసర పరిస్థితుల్లో వాహనాల్లో రహదారులపైకి వెళ్లినవారు మంచులో కూరుకుపోయి మరణిస్తున్న ఘటనలు నమోదవుతున్నాయి. బాంబు సైక్లోన్ వల్ల అమెరికాలో ఇప్పటికే 60మందికిపైగా మరణించారు. కెనడాలోనూ మంచు తుఫాన్ ధాటికి మరణిస్తున్నవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.. అమెరికా, కెనడాలను బాంబు సైక్లోన్ వణికిస్తోంది. అమెరికాలోని పలు రాష్ట్రాల్లో మంచు పేరుకుపోయింది. రహదారులపై వాహనాలు కూడా కనిపించనంతగా మంచు కురుస్తోంది. అమెరికాలోని 48 రాష్ట్రాల్లో మైనస్ డిగ్రీలు నమోదవుతున్నాయి. పలు నగరాల్లో మైనస్ 40 డిగ్రీలకన్నా తక్కువ ఉష్ణోగ్రత నమోదవుతోంది. నప్లెప్‌లో మైనస్ 52, మియామీలో మైనస్ 50 డిగ్రీలకు ఉష్ణోగ్రత పడిపోయింది. బఫెల్లో ప్రాంతంలో రోజున్నరపాటు నిరంతరాయంగా మంచు కురిసింది. గంటకు 71 మైళ్ల వేగంతో చలి గాలులు వీయడంతో బీభత్స వాతావరణం నెలకొంది. న్యూయార్క్‌లోని స్నైడర్‌లో 56 అంగుళాలు, వాటర్‌టౌన్‌లో 34 అంగుళాలు, మిషిగన్‌లోని బరగాలో 42 అంగుళాలమేర మంచు కురిసింది. మంచు తుఫాన్ వల్ల అమెరికాలో మృతిచెందినవారి సంఖ్య 60 దాటింది. ఒక్క న్యూయార్క్‌లోనే మృతుల సంఖ్య 28కి చేరింది. పశ్చిమ న్యూయార్క్‌లోని కొన్ని ప్రాంతాలు 8 అడుగులమేర మంచులో కూరుకుపోయాయి. ఏకధాటిగా మంచు కురుస్తుండటంతో జనం రోడ్లమీదికి రాలేకపోతున్నారని న్యూయార్క్ గవర్నర్ తెలిపారు.

> మైనస్ 40 డిగ్రీలకు చేరిన శీతల వాతావరణం
>
> కెనడాలోనూ ముదిరిన మంచు తుఫాను
>
> పలు ఎయిర్‌పోర్టులు మూసివేత
>
> 16 వేల విమాన సర్వీసులు రద్దు

అమెరికాలోని తూర్పు రాష్ట్రాలన్నీ డీప్ ఫ్రిజ్‌లో పెట్టినట్లుగా ఉన్నాయని ఆ దేశ నేషనల్ వెదర్ సర్వీసెస్(ఎన్‌డబ్ల్యూఎస్) పేర్కొంది. అమెరికాలోని పది రాష్ట్రాలకు తుఫాన్ హెచ్చరికలు జారీ చేశారు. వీటిలో మాంటెన్నా, నార్త్ డకోటా, సౌత్ డకోటా, మిన్నెసోట, ఇండియానా, మిషిగాన్, నెబ్రాస్కా, ఐయోవా, విస్కన్సన్, న్యూయార్క్ ఉన్నాయి. అమెరికాలోని 20 కోట్లమందిపై బాంబు సైక్లోన్ ప్రభావం ఉంది. అంటే అమెరికా జనాభాలోని 60 శాతం ప్రజలు దీని ప్రభావంలో ఉన్నారని అర్థం. దాదాపు 15 లక్షలమంది విద్యుత్ సరఫరా లేక ఇబ్బందిపడుతున్నారు. గురువారం నుంచి సోమవారం వరకు 16,000 విమాన సర్వీసులను రద్దు చేశారు. పలు ఎయిర్‌పోర్టులను మూసివేశారు. న్యూయార్క్‌లోని బఫెల్లో ప్రాంతంలో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. వాహనాల్లో ప్రయాణిస్తున్నవారిపై విపరీతంగా మంచు కురుస్తుండటంతో మృతి చెందిన ఘటనలు నమోదయ్యాయి. విద్యుత్ సబ్‌స్టేషన్లు 18 అడుగుల మంచులో కూరుకుపోవడంతో కరెంట్ సరఫరా నిలిపివేశారు. అమెరికాలోని 12 రాష్ట్రాల్లో మరణాలు నమోదయ్యాయి. బాంబు సైక్లోన్ కెనడాలోనూ బీభత్సం సృష్టిస్తోంది. ఒంటారియో, క్యూబెక్ రాష్ట్రాలో వేలాదిమంది విద్యుత్ సరఫరా లేక చీకట్లో మగ్గుతున్నారు. భారీగా మంచు కురియడంతో వాంకోవర్, టొరొంటో, మాంట్రియల్ ఎయిర్ పోర్టుల్ని మూసివేశారు. సాస్‌కచ్చేవాన్ రాష్ట్రంలో ఉష్ణోగ్రత మైనస్ 50 డిగ్రీలకు పడిపోయింది. బ్రిటీష్ కొలంబియా మొదలుకొని న్యూఫౌండ్‌ల్యాండ్ వరకూ కెనడాలోని మిగతా ప్రాంతాలు కూడా బాంబు సైక్లోన్ ప్రభావంతో గజగజా వణికిపోతున్నాయి.

మంచు తుఫాన్ ధాటికి కెనడాలోనూ ఇప్పటికే కొన్ని మరణాలు నమోదయ్యాయి. కెనడా సమీపంలోని గ్రేట్ లేక్స్ నుంచి మెక్సికో సరిహద్దు సమీపంలోని రియో గ్రాండే వరకూ ఈ బాంబు సైక్లోన్ ప్రభావం చూపుతన్నదని వాతావరణ నిపుణులు తెలిపారు.

# చిరుత పులి దాడి 15 మందికి గాయాలు

**డిస్పూర్, డిసెంబరు 27:** ఇటీవల కాలంలో నగరలు, పట్టణాల్లో చిరుతపులుల సంచారం పెరిగిపోయింది. తాజాగా అస్సాంలోని జోర్హాట్‌లో ఓ చిరుతపులి దాడులతో ప్రజలను భయాందోళనకు గురిచేసింది. ఈ దాడుల్లో 15 మంది గాయపడగా, వీరిలో ఐదుగురు అటవీశాఖ సిబ్బంది కూడా ఉన్నారు. గత 24 గంటల్లో ఇక్కడి రెయిన్ ఫారెస్ట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఆర్‌ఎఫ్‌ఆర్‌ఐ) నివాసితులతో పాటు పరిసర ప్రాంతాల్లోని మహిళలు, చిన్నారులపై చిరుత దాడి చేసింది. ఈ చిరుతకు సంబంధించిన కొన్ని విడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆర్‌ఎఫ్‌ఆర్‌ఐ క్యాంపస్‌లో సంచరిస్తున్న ఆ చిరుతపులి, కంచె దూకి ఓ వ్యాన్‌పై దాడి చేసింది. ఓ కారులోంచి ఈ విడియోను తీసిన కొందరు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. చిరుతదాడిలో ముగ్గురు అటవీ సిబ్బందితో పాటు 13 మంది గాయపడ్డారని జోర్హాట్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ మోహన్ లాల్ మీనా తెలిపారు. గాయపడిన వారందరినీ స్థానిక ఆసుపత్రిలో చేర్చారు. వారు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని ఎస్పీ తెలిపారు. ‘మా బృందం ఆ ప్రాంతానికి చేరుకున్న సమయంలో చిరుతపులి మా ఇద్దరు సిబ్బందిపై దాడి చేసింది. మా రెండవ బృందం కూడా సంఘటనా స్థలానికి చేరుకుంది. మేము పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాము. చిరుతపులిని శాంతింపచేసేందుకు ప్రయత్నిస్తున్నాము. మా మూడు బృందాలు ఇప్పుడు ఇక్కడకు చేరుకున్నాము అని అటవీ శాఖ అధికారి ఒకరు తెలిపారు.

# బిఎఫ్7 వేరియంట్ తీవ్రత తక్కువే

**బెంగళూరు, డిసెంబరు 27:** దేశంలో కలవరం రేపుతోన్న బిఎం7 వేరియంట్ తీవ్రత తక్కువగానే ఉన్నప్పటికీ సీనియర్ సిటిజన్లు, చిన్నారులు, గర్భిణులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని కర్ణాటక ఆరోగ్యమంత్రి డాక్టర్ కె.సుధాకర్ విజ్ఞప్తి చేశారు. చైనా, జపాన్, అమెరికా సహా పలు ప్రపంచదేశాల్లో కరోనా కేసులు విజృంభిస్తున్న నేపథ్యంలో కరోనాను ఎదుర్కొనేందుకు సన్నద్ధతలో భాగంగా ఏర్పాటు చేసిన మాక్‌డ్రిల్ కార్యక్రమం సందర్భంగా బెళగావిలో మంత్రి మాట్లాడారు. కరోనా కేసులు పెరిగితే ఎదుర్కొనే అంశంపై సన్నద్ధతలో భాగంగా అన్ని జిల్లాలు, తాలుకాల్లో ఈ మాక్ డ్రిల్స్ నిర్వహించినట్లు తెలిపారు. బిఎఫ్7 వేరియంట్ అనేది ఒమిక్రాన్‌కు ఉపరకం. ఇతర వేరియంట్‌లతో పోలిస్తే దీని వ్యాప్తి రేటు అధికంగా ఉన్నప్పటికీ తీవ్రత కాస్త అధికంగానే ఉన్నట్లు సూచిస్తున్నాయి. నిన్న కర్ణాటకప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేయడానికి కారణం కూడా అదే. వృద్ధులు, దీర్ఘకాలిక అనారోగ్యంతో ఉన్నవారు అత్యంత జాగ్రత్తగా ఉండాలి. జనంతో ఎక్కువ రద్దీ ఉండే ప్రాంతాలు, కార్యక్రమాలకు దూరంగా ఉండాలి. ఒకవేళ తప్పనిసరిగా వెళ్లాల్సిన పరిస్థితి వస్తే మాస్కులు ధరించాలి. చిన్నారులు, గర్భిణులూ ఇదే రకమైన జాగ్రత్తలు పాటించాలి అని మంత్రి విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ ప్రయాణికులపై నిఘా ఉంచాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. అంతర్జాతీయ ప్రయాణికులకు తమ రాష్ట్రంలో ఎంట్రీ పాయింట్లు బెంగళూరు, మంగళూరు ఉన్నాయని, అక్కడ గట్టి నిఘా ఉంచామని చెప్పారు. అంతర్జాతీయ ప్రయాణికులపై నిఘా ఉంచడానికి తీసుకున్న చర్యల్ని పరిశీలించేందుకు త్వరలోనే తాను ఆయా ప్రాంతాలకు వెళతానని మంత్రి చెప్పారు. మరోవైపు, పలు దేశాల్లో కొవిడ్ కేసులు విజృంభిస్తుండటంతో కర్ణాటక ప్రభుత్వం ఇప్పటికే అప్రమత్తమైంది. ఇందులో భాగంగా కొవిడ్ కట్టడికి పలు మార్గదర్శకాలు విడుదల చేసింది. అలాగే వృద్ధులు రద్దీ ప్రదేశాల్లో తిరగవద్దని కోరింది. బార్లు, రెస్టారెంట్లు, పబ్‌లలోకి వెళ్లే వారికి రెండు డోసుల వ్యాక్సినేషన్ తప్పనిసరి. సీటింగ్ సామర్థ్యానికి మించి లోపలికి అనుమతించరాదని హెచ్చరించింది. డిసెంబర్ 31న కొత్త సంవత్సర వేడుకల సమయాన్ని రాత్రి 1 గంటలకు కుదించిన విషయం తెలిసిందే.



> అయినప్పటికీ వృద్ధులు, పిల్లల పట్ల జాగ్రత్త
>
> హెచ్చరించిన కర్ణాటక ఆరోగ్య మంత్రి డాక్టర్ సుధాకర్

# పుతిన్ విమర్శకుడు, రష్యన్ కోటీశ్వరుడి అనుమానాస్పద మృతి



**న్యూఢిల్లీ, డిసెంబర్ 27:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విమర్శకుడు, కోటీశ్వరుడైన పావెల్ ఆంటనోవ్ అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఒడిషాలోని ఓ త్రీస్టార్ హోటల్ కిటికీలోంచి కిందికి జారి పడిపోవడంతో మరణించినట్లు చెబుతున్నారు. ఇదే హోటల్‌లో వ్లాదిమిర్ బిడెనోవ్ అనే ఆయన స్నేహితుడు కూడా మరణించారు. పావెల్ ఈ నెల 25న మరణించగా, బిడెనోవ్ 22న మరణించారు. పావెల్ తన 65వ జన్మదినోత్సవం జరుపుకునేందుకు ఒడిషాలోని రాయగడకు వచ్చారని తెలుస్తోంది. రాయగడ ఎస్పి వివేకానందశర్మ వెల్లడించిన వివరాల ప్రకారం..ఈ హోటల్‌లో ఈ నెల 21న నలుగురు వ్యక్తులు దిగారు. డిసెంబర్ 22న బిడెనోవ్ మరణించారు. పోస్టుమార్టం నివేదికనుబట్టి ఆయన గుండెపోటుతో మరణించారు. ఆయన అంత్యక్రియలు కూడా పూర్తయ్యాయి. స్నేహితుడి మరణంతో పావెల్ మానసికంగా కృంగిపోయినట్లు భావిస్తున్నారు. ఈ నెల 25న పావెల్ మరణించారు. అయితే, ఆయన ప్రమాదవశాత్తు కిందపడి మరణించారా..? ఆత్మహత్యకు పాల్పడ్డారా..? అన్నది స్పష్టం కావాల్సి ఉన్నది. మరో అనుమానం కూడా కొందరి నుంచి వ్యక్తమవుతోంది. గతంలో పుతిన్‌ను విమర్శించిన కొందరు ఇలాగే అనుమానాస్పదంగా మృతి చెందారని చెబుతున్నారు. దాంతో, ఆ కోణంలోనూ పావెల్ మరణం గురించి ఆలోచిస్తున్నారు. వీరి మరణాలపై దర్యాప్తు జరుపుతామని ఒడిషా పోలీసులు కూడా తెలిపారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 156

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,77,459

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 156 కేసులు నమోదయ్యాయి. మృతి లేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడి న మొత్తం బాధితుల సంఖ్య 4,46,77,459కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,43,342 మంది కోలుకోగా 3421మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,696కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,36,526కి చేరగా,79,87,957మంది వరకు కోలుకున్నారు. 1,48,415మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,107కి చేరింది.అందులో 67,55,185మంది కోలుకున్నారు.71,551మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,821కి చేరింది.అందులో 40,30,285మంది కోలుకున్నారు. 40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,367కి చేరింది.అందులో 35,56.267 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# మరింత ముదిరిన మహా, కర్ణాటక సరిహద్దు వివాదం




**ముంబై, డిసెంబరు 27:** మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల మధ్య బార్డర్ వివాదం మరింత ముదురుతోంది. సరిహద్దులో ఉన్న గ్రామాలు తమవంటే తమవే అని ఇరు రాష్ట్రాలు వాదించుకుంటున్న నేపథ్యంలో మంగళవారం మహారాష్ట్ర అసెంబ్లీ కీలక తీర్మానానికి ఆమోద ముద్రవేసింది. కర్ణాటక సరిహద్దుపై మంగళవారం మహారాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తీర్మానం ప్రవేశపెట్టారు. బెల్గాం, బీదర్ సహా మరఠీ మాట్లాడే 865 గ్రామాల్లోని ప్రతి అంగుళం మహారాష్ట్రకే చెందుతుందని తీర్మానం చేశారు. సిఎం ప్రవేశపెట్టిన ఈ తీర్మానం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. బెల్గాం, కార్వార్, బీదర్, నిపానీ, భాల్కీలోని ప్రతి అంగుళం మహారాష్ట్రలో భాగమని ఇందుకోసం అవసరం అయితే సుప్రీంకోర్టులోనూ పోరాటం చేస్తామని మహారాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే వచ్చే యేడాది కర్ణాటక అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఇష్యూపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోక్యం చేసుకున్నప్పటికీ, బిజెపి ప్రభుత్వాలు అధికారంలో ఉన్న ఈ రెండు రాష్ట్రాల మధ్య వివాదం మరింత తీవ్రం కావడం రాజకీయంగా దుమారం రేపుతోంది. కాగా సరిహద్దు విషయంలో మహారాష్ట్ర అనవసరంగా వివాదాలు సృష్టిస్తోందని కర్ణాటక సిఎం ఇప్పటికే ఎటాక్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు కట్టుబడి ఉన్నామని గత వారం కర్ణాటక ప్రభుత్వం కూడా తీర్మానం చేసింది. ఈ నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య ఏర్పడిన సరిహద్దు వివాదం చలికాలంలోనూ రాజకీయ వేడి రాజేస్తోంది. ఈ ఇష్యూ చివరకు ఎటువైపు దారితీస్తుందో అనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

మరోవైపు ఈ వివాదంపై బిజెపి ప్రభుత్వాలను ఇరు రాష్ట్రాల్లోని ప్రతిపక్షాలు కార్నర్ చేస్తున్నాయి.

# బ్రెయిన్ తినే అమీబాతో తొలి మరణం

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** మాయదారి కరోనా రోగం మళ్లీ ప్రపంచాన్ని భయపెడుతోంది. ఇప్పటికే చాలా దేశాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదవుతున్నాయి. ఇదిలా ఉండగా మరో రోగం ప్రజలను భయాందోళనకు గురి చేస్తోంది. మనిషి మెదడుపై నేరుగా ప్రభావం చూపే నెగ్లేరియా ఫోవ్లేరి అనే వ్యాధి ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. అమిబా జాతికి చెందిన ఈ సూక్ష్మజీవి మనిషి మెదడును తినేస్తుంది. ప్రపంచంలోని పలు దేశాల్లో ఇప్పటికే ఈ కేసులు నమోదు కాగా తాజాగా తొలి మరణం సంభవించింది. దక్షిణ కొరియాలో ఈ వ్యాధితో బాధపడుతోన్న ఓ వ్యక్తి మరణించాడు. కొరియా డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ఏజెన్సీ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. థాయిలాండ్ నుంచి తిరిగి వచ్చిన 50యేళ్ల కొరియన్ వ్యక్తి ఈ వ్యాధితో బాధ పడుతున్నట్లు గుర్తిం చారు. దక్షిణ కొరియాలో నమోదైన తొలి నెగ్లేరియా కేసు ఇదే. నాలుగు రోజుల పాటు థాయ్‌లాండ్‌లో ఉన్న తర్వాత ఆ వ్యక్తి డిసెంబర్ 10వ తేదీన కొరియాకు వచ్చాడని, ఆ మరుసటి రోజు ఆసుపత్రిలో చేరాడని అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా, ఈ వ్యాధి తొలిసారి 1937లో అమెరికాలో వెలుగులోకి వచ్చింది. సాధారణంగా ఈ అమీబా మంచినీటి సరస్సులు, నదులు, కాలువల్లో నివసిస్తుంటాయి. ఆ నీటిని తాగిన సమయంలో అమీబా శరీరంలోకి ప్రవేశించి మెదడును చేరుకుంటుంది. మెదడును లక్ష్యంగా చేసుకొని ఈ అమీబా అటాక్ చేస్తుంది. ఈ వ్యాధి బారినపడిన వారిలో తొలుత తలనొప్పి, వికారం, వాంతులు వంటి ప్రారంభ లక్షణాలు కనిపిస్తాయి. తర్వాత క్రమేపి జ్వరం, వాంతులు, మెడ గట్టిగా మారడం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. శుభ్రమైన నీటిని తాగాలని కొరియా డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ఏజెన్సీ సూచిస్తోంది. ఇదిలా ఉండగా, ఈ మహమ్మారికి సంబంధించిన కేసులు భారత్‌లోనూ నమోదయ్యాయి. అమెరికా, భారత్, థాయ్‌లాండ్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా 2018 నాటికి మొత్తం 381 కేసులు వెలుగులోకి వచ్చాయి. అమెరికాలో అత్యధికంగా 1962 నుంచి 2021 వరకు 154 కేసులు నమోదయ్యాయి. అయితే ఈ వ్యాధి బారినపడిన వారిలో మరణాల రేటు 97 శాతంగా ఉండడం భయాందోళన కలిగించే అంశంగా చెప్పొచ్చు.



# ఎఐఎడిఎంకె పార్టీ అంతర్గత వ్యవహారాల్లో బిజెపి జోక్యానికి తావు లేదు

**చెన్నై, డిసెంబరు 27:** ఎఐఎడిఎంకె పార్టీ అంతర్గత వ్యవహారాల్లో బిజెపి జోక్యం చేసుకోలేదని పార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె. పళనిస్వామి మంగళవారం అన్నారు. చెన్నైలోని ఎఐఎడిఎంకె పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎంపిలు, ఎమ్మెల్యేలు, పార్టీ అధికార ప్రతినిధులు, పార్టీ జిల్లా కార్యదర్శులు, సీనియర్ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ మేరకు సూచించారు. పార్టీ ముఖ్యులతో ఈ సమావేశం దాదాపు గంటకుపైగా నిర్వహించారు. పార్టీపై పళనిస్వామి చేసిన పరిశీలన ఓ సూచన వంటిదని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఎఐఎడిఎంకె పార్టీ జాతీయ పార్టీ బిజెపితో తనకు తానే దూరంగా ఉంటున్నదని మీడియాలో కథనాలు వచ్చిన దృష్ట్యా పార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి పళనిస్వామి సూచన ప్రధాన్యత సంతరించుకున్నది. అంతేకాకుండా.. దాదాపు పది రోజుల క్రితం కడలూరులో జరిగిన నిరసన ప్రదర్శనలో సివి షణ్ముగం మాట్లాడుతూ డిఎంకె తన మిత్రపక్షాలను వదిలేసి బిజెపితో జత కడుతున్నదని అన్నారు. ఓ భారీ సదస్సు నిర్వహించే విషయమై పళనిస్వామి మాట్లాడుతూ.. పార్టీ సీనియర్ నాయకులతో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ప్రిసీడియం చైర్మన్ తమిళ్‌మాగన్ హుస్సేన్, పార్టీ సీనియర్ నాయకులు కె.పి.మునుస్వామి, నాథన్ ఆర్.విశ్వనాథన్, దిండిగల్ సి.శ్రీనివాసన్ మాట్లాడారు. అయితే ఈ సమావేశంలో ఇతర అంశాలతోపాటు 2024లో నిర్వహించనున్న లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధమవడం, బూత్‌స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం వీటితోపాటు సామాజిక మాధ్యమాల్లో క్రియాశీలకంగా ఉండాల్సిన ప్రాముఖ్యతపై కూడా చర్చించారు. సమావేశంలో జరిగిన చర్చల గురించి మాజీ మంత్రి, ఆర్గనైజేషన్ కార్యదర్శి డి. జయకుమార్ మీడియాకు వివరించారు. ఈ సమావేశంలో ఎఎంఎంకె ప్రధాన కార్యదర్శి టిటిబి దినకరన్, వి.కె.శశికళ, మాజీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి ఒ. పనీ న్నర్‌సెల్వం గురుంచి ఎటువంటి చర్చ జరగలేదన్నారు. ఇకపోతే.. ఎన్నికల్లో పొత్తు పెట్టుకొనే అంశం చర్చించడాని కి చాలా సమయముందని, తగిన సమయంలో పార్టీ వాటి గురించి నిర్ణయం తీసుకుంటుందని వారు అన్నారు.

> పార్టీ సమావేశంలో కె. పళనిస్వామి

# పాకిస్థాన్ నుంచి ఉగ్రవాదాన్ని తరిమికొడతా

## పిఎం షెహాబాజ్ షరీఫ్




**ఇస్లామాబాద్, డిసెంబరు 27:** పాకిస్తాన్ నుంచి ఉగ్రవాదాన్ని తరిమికొడతామని ఆ దేశ ప్రధాని షెహబాజ్‌షరీఫ్ ప్రకటించారు. పాక్‌లో ఇటీవల ఉగ్రదాడులు పెరిగిపోయిన నేపథ్యంలో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో పాక్‌లోని డేరా ఇస్మాయిల్‌ఖాన్ జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ దేశంలో ఉగ్రవాదం పెరుగుతోందని, అతి త్వరలోనే దానిని పూర్తిగా అణచివేస్తామని షెహబాజ్ పేర్కొన్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా రాష్ట్ర ప్రభుత్వాలు, భద్రతా దళాలు కలిసి పనిచేసి దానిని నిర్మూలిస్తాయన్నారు. దేశంలో ఉగ్రవాదం పరిస్థితిపై షరీఫ్ త్వరలో నేషనల్ సెక్యూరిటీ కమిటీ మీటింగ్‌కు పిలుపునిచ్చారు. బన్ను దాడి ఘటనతో తన హృదయం బద్దలైందన్నారు. ఈ కాంపౌండ్‌లోకి చొరబడిన ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయని చెప్పారు. దేశ ఆర్థిక పరిస్థితిపై షరీఫ్ మాట్లాడుతూ ఆర్థిక కష్టాల నుంచి దేశాన్ని బయటపడేయాలని ఫెడరల్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపెక్‌లో భాగంగా నిర్మించిన 50 కిలోమీటర్ల రోడ్డును, చష్మా హైడల్ పవర్ ప్రాజెక్టు వంటి వాటిని ప్రారంభించారు. మరోవైపు షరీఫ్ ప్రభుత్వంపై పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్ తీవ్ర విమర్శలు చేశారు. తమ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని పూర్తిగా నియంత్రించిందన్నారు. లాహోర్‌లోని జమాన్ పార్క్‌లో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తన హయాంలో దేశాన్ని ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యాటక ప్రాంతంగా మార్చినట్లు ఇమ్రాన్ ప్రకటించారు.

# సంక్రాంతి సరకుల పేరుతో మోసానికి పాల్పడిన
# వలంటీర్ శ్రీలేఖపై బాధితుల ఆగ్రహం

## శ్రీలేఖపై గుర్ల స్టేషన్‌లో కేసు నమోదు - బాధితులు ఎక్కడైనా ఫిర్యాదు చేయవచ్చు - ఏజెంట్లపై దాడులు చేయొద్దు : డిఎస్పీ

**నెల్లిమర్ల, డిసెంబరు 27 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లాలో సంక్రాంతి సరుకుల పేరుతో ఘరానా మోసానికి పాల్పడిన వలంటీర్ పతివాడ శ్రీలేఖ వ్యవహారంపై బాధితులు ఆక్రందనలు మార్మోగుతున్నాయి. తమకు న్యాయం చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయిల్లో మోసపోయిన తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. శ్రీలేఖను అరెస్టు చేసి ఆమె వద్ద నుంచి సొమ్ము రికవరీ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రధానంగా శ్రీలేఖ అత్తవారి ఊరు నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో వందలాది మంది బాధితులు ఆమె ఇంటి వద్ద మంగళవారం ఆందోళన చెందారు. అలాగే తమ బాధను అదే గ్రామంలో



కొండగుంపాంలో ఆందోళన చేస్తున్న బాధితులు

ఉన్న వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ దృష్టికి కూడా తీసుకువెళ్లారు. ఇదిలా కొనసాగుతుండగా గుర్ల మండలానికి చెందిన పలువురు బాధితులు మంగళవారం కూడా అక్కడి పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. శ్రీలేఖ బాధితులు జిల్లా వ్యాప్తంగా ఉన్నా తొలుత నెల్లిమర్ల, గుర్ల మండలాల్లో నుంచే బాధితులు ఇంత వరకు ముందుకు వచ్చారు. మిగిలిన ప్రాంతాల్లో మరో రెండు రోజుల్లో బయటకు వచ్చే అవకాశం ఉంది.

శ్రీలేఖపై కేసు నమోదు : శ్రీలేఖ మోసం వ్యవహారంపై గుర్ల పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదయింది. దాదాపుగా అక్కడి నుంచే విచారణ జరిగే అవకాశం ఉంది. శ్రీలేఖపై ఏ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు అందినా గుర్ల పోలీసులకు అప్పగించి విచారణ బాధ్యతను వారికే అప్పగించేందుకు ఉన్నతాధికారులు సూచించినట్లు తెలుస్తుంది. అయితే సుమారు 10,800 మంది నుంచి సొమ్ము వసూలు చేసినట్లు శ్రీలేఖ నేరుగా చెప్పిన నేపథ్యంలో బాదితుల వివరాల కోసం పోలీసులు ఎదురుచూస్తున్నారు. ఇంత వరకు అందిన ఫిర్యాదుల ప్రకారం కేవలం 20 ఫిర్యాదులు కూడా లేకపోవడంతో ఇంకా అధిక శాతం వివరాలు పోలీసులకు తెలియాల్సి ఉంది. బాధితుల పూర్తి వివరాలు తెలిస్తే విచారణ మరింత సులభమవుతుందని పోలీసుల అభిప్రాయంగా ఉంది. శ్రీలేఖపై కేసు నమోదు చేసిన విషయాన్ని బొబ్బిలి డిఎస్‌పి బి.మోహనరావు ప్రభాతవార్త వద్ద ధృవీకరించారు.

అసలు మోసం చేసిందెవరు ? ఈ భారీ కుంభకోణంలో అసలు బాధితులకు ఎవరు మోసం చేశారన్న విషయంపై తీవ్ర స్థాయిలో అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇప్పటికే నిందితురాలు శ్రీలేఖ పోలీసులకు లొంగిపోతూ తాను వసూలుచేసిన సొమ్మును తన సమీప బంధువు విజయనగరం మండలం కొండకరకాం గ్రామానికి చెందిన మజ్జి అప్పలరాజుకు అందజేశానని, ఆ సొమ్ము తీసుకున్న అప్పలరాజు తనను మోసం చేశాడని పోలీసులకు నివేదించింది. ఈ విషయాన్ని బాధితులు నమ్మలేకపోతున్నారు. శ్రీలేఖ తప్పించుకునేందుకే ఈ కథ అల్లిందా అనే అనుమానాలను రేకెత్తిస్తున్నారు. పోలీసులు అప్పలరాజును పట్టుకుని వాస్తవాలను వెలికి తీయాల్సి ఉంది. అలాగే ఖాతాదారుల నుంచి వసూలు చేసిన సొమ్ముతో శ్రీలేఖభూములు, బంగారం , స్థిరాస్తులు కూడా కొనుగోలు చేసి ఉంటుందని బాధితులు అనుమానిస్తున్నారు. పోలీసులు ఈ కేసులో పారదర్శకంగా వ్యవహారించి వాస్తవాలు వెలికితీయాలని, సొమ్ము ను రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని వారంతా కోరుతున్నారు.

శ్రీలేఖకు ఆరు అక్కౌంట్లు ? శ్రీలేఖ తన వద్ద ఉన్న సొమ్ముతో ఆరు బ్యాంకుల్లో అక్కౌంట్లు తెరిచి లావాదేవీలు చేసినట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో వెల్లడయినట్లు తెలుస్తున్నది. ఇటీవలే ఆమె సుమారు 50లక్షల రూపాయిల వరకు విత్‌డ్రా చేసినట్లు సమాచారం. ఈ లావాదేవీలను నిలుపుదల చేసి ఏడాది పాటు జరిగిన లావాదేవీలను విచారణ చేస్తే సొమ్మును అప్పలరాజుకు ఇచ్చిందా ? లేదా వేరే వ్యక్తులకు బదిలీ చేసిందా ? అనే విషయం స్పష్టమవుతుందని బాధితులు చెబుతున్నారు. ఏది ఏమయినా పోలీసుల విచారణపైనే బాధితులకు న్యాయం అంశం ఆధారపడిఉందన్నది సుస్పష్టం.

అదృశ్య శక్తుల వివరాలనువెలికి తీయాలి : పతివాడ అప్పారావు, వైసిపి నాయకుడువలంటీర్ నియామకం కూడా నిబంధనలకు విరుద్ధంగానే జరిగింది. గ్రామంలో నివసించకపోయిన నెల్లిమర్లలో నివసిస్తున్న శ్రీలేఖను తీసుకువచ్చి గ్రామంలో వలంటీర్‌గా నియమించారు. ఇంతటి భారీ కుంభకోణంలో శ్రీలేఖకు వెన్నంటి అదృశ్య వ్యక్తులు తప్పనిసరిగా ఉంటారు. ఆ వ్యక్తులను పోలీసులు గుర్తించి వెలికి తీయాలి. బాధితులకు న్యాయంచేయాలి. బాధితులు ఎక్కడైనా ఫిర్యాదు చేయవచ్చు : బి.మోహనరావు, డిఎస్‌పి, బొబ్బిలి శ్రీలేఖ వ్యవహారంలో బాధితులు ఎక్కడ ఉన్నా దగ్గరలో ఉన్న పోలీస్‌స్టేషన్‌కు గాని లేదంటే అదే గ్రామంలోని మహిళా సంరక్షణ కార్యదర్శికి గాని ఫిర్యాదు అందజేయవచ్చు. ఏజెంట్లు గాని, ఖాతాదారులు నేరుగా గాని ఫిర్యాదు చేయవచ్చు. కాని ఏజెంట్లపై దాడులకు దిగితే చర్యలు తీసుకోవడం తప్పదు. ఫిర్యాదులో ఫిర్యాదు దారు వివరాలతో పాటు సొమ్ము చెల్లించిన వివరాలు, ఆధారాలు, ఫోన్ నంబరు తెలియజేయాలి. ఇప్పటికే శ్రీలేఖపై గుర్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదుచేయడం జరిగింది.

# ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు అన్ని వర్గాలు ఐక్యంగా ఉండాలి
## టిడిపి నేత అచ్చెన్నాయుడు

**మంగళగిరి, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య ఫలాలన కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందని తెలుగుదేశం పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మంగళవారం రాష్ట్రంలోని సమాజంలో అన్నివర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టేందుకు ఉమ్మడి వేదికపైకి రండి. రాష్ట్ర ప్రాయోజిత ఉగ్రవాదం ప్రజాస్వామ్యాన్ని కాపాడే అంశంపై ఇక్కడ ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశంలో అచె ్చన్నాయుడు మాట్లాడుతూప...సీఎం జగన్మోహనరెడ్డి సంపూర్ణ నిషేదం విధిస్తానని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోనికి వచ్చారన్నారు. తన ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా చేర్చారు. అయితే రాష్ట్రంలో కల్తీ మద్యం సేవించి చాలామంది ప్రాణాలు కోల్పోయారనేది వాస్తవం అని టిడిపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు అన్నారు. జగన్‌రెడ్డి హాయాంలో ప్రజలు, ముఖ్యంగా దళితులు, ముస్లింలు సమాజంలోని అణగారిన వర్గాలు స్వేచ్ఛను కోల్ ్పయారని గమనించిన ఆయన ఈ వర్గాలన్నింటిపై జగన్ మోహన్‌రెడ్డి ప్రతీకార దోరణిని అవలంబిస్తున్నారని అన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి త్వరలో మెమోరాండం సమర్పించడానికి సిద్ధంగా ఉన్నందున, టిడిపి రాష్ట్ర శాఖ అధ్యక్షులు, మాచర్లలో ఇటీవల అశాంతితో ప్రభావితమైన వారిని పరామర్ ్శించడానికి అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేయాలన్నారు.

# తెలంగాణలో నేటి నుండి రైతుబంధు నిధులు విడుదల

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త** యాసంగి సీజనుకు సంబంధించి రైతు బంధు నిధులను బుధవారం నుండి విడుదల చేస్తున్నట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు వీటి వివరాలను మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 10వ విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 70.54 లక్షల మంది రైతులకు సంబంధించి 1,53,53,000 ఎకరాలకు గాను మొత్తం 7,676.61 కోట్ల రూపాయలను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ 10వ విడతతో ఇప్పటి వరకూ రైతు బంధు కింద 65,559.28 కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లవుతుందని పేర్కొన్నారు. రైతు కేంద్రంగా పాలన సాగుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. తెలంగాణ పథకాలు దేశమంతా అమలు చేయాలని రైతులు నినదిస్తున్నారని తెలిపారు. రైతుల విషయంలో కేంద్రం దృక్పథం మారాలని పేర్కొన్నారు. గతంలో కంటే ఈసారి ఏకంగా సుమారు లక్ష మంది వరకు కొత్త రైతుల పేర్లు రైతుబంధు పథకంలో వచ్చి చేరాయి. ఈ ఏడాది డిసెంబర్ 20వ తేదీ లోపు రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారు పెట్టుబడి సాయానికి అర్హులుగా ప్రభుత్వం పేర్కొంది. రిజిస్ట్రేషన్ పూర్తయి ధరణి రికార్డులో పేర్లు ఎంటర్ అయిన రైతులకు బేషరతుగా యాసంగి రైతు బంధు పథకాన్ని వర్తింప చేస్తున్నామని అధికారులు ప్రకటించారు.

## ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లిస్తున్న ప్రభుత్వం
# కార్యాలయం వద్ద నిరసన ర్యాలీ
## టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రామారావు



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** తాడేపల్లిలోని ఎస్సీ ఫైనాన్స్ డైరెక్టరేట్ కార్యాలయం వద్ద బుధవారం ఉదయం జరగనున్న నిరసన ర్యాలీకి రాష్ట్రం నలుమూలల నుంచి దళితులంతా పెద్ద ఎత్తున తరలిరావాలని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమర్తి రామారావు పిలుపునిచ్చారు. మంగళవారం జంగారెడ్డిగూడెంలోని తన కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళిస్తూ ఈ ప్రభుత్వం దళితులకు తీరని అన్యాయం చేసిందన్నారు. దళితులకు జరుగుతున్న అన్యాయాలపై సమరశంఖం పూరించి బుధవారం జరగబోయే నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఎస్సీ ఫైనాన్స్ డైరెక్టరేట్ కార్యాలయానికి తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట జంగారెడ్డిగూడెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొల్లమందల శ్రీనివాస్, అధికారప్రతినిధి తాళ్ళూరు వెంకటేశ్వరరావు, తలారి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ నూతన కేలండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి కొట్టు సత్యనారాయణ

# శాశ్వత ప్రాతిపదికన మాస్టర్ ప్లాన్‌తో అభివృద్ధిపనులు

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం సమగ్రాభివృద్ధికై మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం జమ్మిదొడ్డి మీటింగ్‌హాలు నందు 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్‌లో ప్రసాదాల పోటు, అన్నదాన భవనం, క్యూలైన్ కాంప్లెక్స్, మల్టీ లెవెల్ బిల్డింగ్‌లో పార్కింగ్ సౌకర్యాలు కల్పించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఇంద్రకీలాద్రితో పాటు రాష్ట్రంలో ప్రధాన దేవాలయాలు కూడా మాస్టర్ ప్లానులు రూపొందించి అభివృద్ధి చేసేందకు చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా మాస్టర్ ప్లాన్ రూపొందిస్తే ద్వారకా తిరుమల, మోపిదేవి, కాణిపాకం, శ్రీకూర్మం, అరసవెల్లి వంటి దేవాలయాలు అభివృద్ధి చేస్తామన్నారు. తిరుమల తరహాలో వాస్తుకు అనుగుణంగా దుర్గ గుడిలో ప్రసాదాల పోటు ఆగ్నేయంలో నిర్మిస్తామన్నారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చిన భక్తుల వాహనాలు జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పార్కింగ్ చేసుకునే విధంగా కనకదుర్గానగర్‌లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. టోల్ ప్లాజా తరహాలో కనకదుర్గానగర్‌లో పటిష్ట పరిశీలన తర్వాత మాత్రమే భక్తులు వాహనాలను పార్కింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సిబిఆర్ఎ రూపొందించిన మాస్టర్ ప్లాన్ ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టిన అనంతరం నూతన సంవత్సరంలో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఘాట్‌రోడ్డులో తాత్కాలిక క్యూలైన్లు కాకుండా కనకదుర్గా నగర్ నుంచి రాజగోపురం వరకు ఫ్లై ఓవర్ బ్రిడ్జి మెట్లు డిజైన్ చేస్తున్నామన్నారు. భక్తులు సేద తీరేందుకు మల్టీ లెవెల్ బిల్డింగ్ పైన స్థలాన్ని కేటాయిస్తామన్నారు. తాత్కాలిక ఏర్పాట్లు అనే మాట లేకుండా శాశ్వత ప్రాతిపదికన మాస్టర్ ప్లాన్‌లో అన్ని ఏర్పాట్లు ఫోన్ చేస్తున్నామన్నారు. దసరా భవానీ దీక్షల సమయంలో సైతం భక్తులు రహదారిపై రాకుకుండా క్యూలైన్ల కాంప్లెక్స్‌లో ప్రవేశించి భక్తులు అమ్మవారి దర్శనం చేసుకునే వెళ్లే విధానం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

# జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభానికి సన్నాహాలు



షిపింగ్ హార్బర్ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

**బిట్రగుంట(నెల్లూరు), డిసెంబరు 27 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని బోగోలు మండలం జువ్వలదిన్నెలో నిర్మిస్తున్న షిపింగ్ హార్బర్ పూర్తి కాగానే వచ్చే నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిచే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వి.యన్.చక్రధర్‌బాబు చెప్పారు. జువ్వలదిన్నెలో నిర్మాణంలో వున్న షిపింగ్ హార్బర్ నిర్మాణ పనులను మంగళవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ షిపింగ్ హార్బర్ పనులు యుద్ధప్రాతిపదికపై పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పలు పథకాలతో ఇక్కడ నిర్మించబోయే షిపింగ్ హార్బర్‌లో వారికి ఉపాధి కల్పిస్తామన్నారు. ఇప్పటి వరకు జరిగిన పనులపై ఆరా తీసిన ఆయన వీటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకారుల అభివృద్ధి కోసం 9 షిపింగ్ హార్బర్‌లను సియం జగన్మోహన్‌రెడ్డి మంజూరు చేయగా అతి తక్కువ వ్యవధిలోనే జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్ నిర్మాణ పనులు పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్ చొరవ చూపించడం ప్రశంసనీయమన్నారు. ఈ హార్బర్ నిర్మాణం పూర్తయితే మత్స్యకారులు వలస వెళ్లే ఇబ్బందులు వుండవని రామాయపట్నం పోర్టు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ నియోజకవర్గం అంతా పారిశ్రామిక వాతావరణం ఏర్పడి అనుబంధ పరిశ్రమలు నెలకొల్పే అవకాశం వుందన్నారు.

జిల్లాలో పెన్షన్ విషయంలో లబ్దిదారులు ఆందోళన వద్దు: జిల్లాలో సామాజిక భద్రతా పెన్షన్ విషయంలో లబ్దిదారులు ఆందోళన చెందవద్దని అర్హత కల్గిన వారందరికి మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు పేర్కొన్నారు. ఆయన మంగళవారం సాయంత్రం జువ్వలదిన్నె, ముంగమూరు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామసభలు జరుగుతున్న వైనంపై సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయక బృందాల పనితీరు ఆరా తీయడంతో పాటు సామాజిక పెన్షన్ల తనిఖీ గురించి విచారించి ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాడు-నేడు పనులు అనుకున్న సమయానికి పూర్తి చేయాలని, ముంగమూరు గ్రామ సచివాలయ నూతన బిల్డింగ్ పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట కావలి ఆర్డీవో శీనానాయక్, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట్రావు, తహాశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎండివో గోవిందరావు, మత్స్యశాఖ అధికారులు, వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

# జనవరి నుంచి విశాఖ - దక్షిణాదిల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** ప్రయాణికులరద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ తూర్పు తీర ప్రాంతాలైన భువనేశ్వర్, విశాఖపట్నంల నుంచి సికింద్రాబాద్, తిరుపతి, బెంగుళూరు కంటోన్‌మెంట్, మహబూబ్ నగర్ ప్రాంతాలకు పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 08579 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 04 నుంచి ఫిబ్రవరి 22 వరకు ప్రతి బుధవారం సికింద్రాబాద్ నుంచి సాయంత్రం 7 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 07 గంటలకు విశాఖ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి విశాఖ వెళ్లే నెంబర్ 08580 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 5 నుంచి ఫిబ్రవరి 23 వరకు ప్రతి గురువారం సాయంత్రం 7:40 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 6:40 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. విశాఖ నుంచి మహబూబ్ నగర్ వెళ్లే నెంబర్ 08585 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 03 నుంచి ఫిబ్రవరి 28 వరకు ప్రతి మంగళవారం సాయంత్రం 05:35 గంటలకు విశాఖ నుంచిబయల్దేరి, మరుసటి రోజు ఉదయం 10:30 గంటలకు మహబూబ్ నగర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మహబూబ్ నగర్ నుంచి విశాఖ వెళ్లే నెంబర్08586 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 04 నుంచి మార్చి 01 వరకు ప్రతి బుధవారం సాయంత్రం 6:20 గంటలకు మహబూబ్ నగర్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:50 గంటలకు విశాఖ చేరుకుంటుంది. విశాఖ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 08583 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 02 నుంచి ఫిబ్రవరి 20 వరకు ప్రతి సోమవారం సాయంత్రం 7:10 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:15 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి విశాఖ వెళ్లే నెంబర్ 08584 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 03 నుంచి ఫిబ్రవరి 28 వరకు ప్రతి మంగళవారం రాత్రి 9:55 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి మరుసటిరోజు ఉదయం 10:15 గంటలకు విశాఖ చేరుకుంటుంది. విశాఖపట్నం నుంచి బెంగుళూరు కంటోన్‌మెంట్ వెళ్లే నెంబర్ 08543 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 1 నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రతి ఆదివారం మధ్యాహ్నం 3:55 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం9:15 గంటలకు బెంగుళూరు కంటోన్‌మెంట్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగుళూరు కంటోన్‌మెంట్ నుంచి విశాఖ పట్నం వెళ్లే నెంబర్ 08544 ప్రనత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 02 నుంచిఫిబ్రవరి 27వరకు ప్రతి సోమవారంమధ్యాహ్నం 3:50 గంటలకు బెంగుళూరు కంటోన్‌మెంట్ ఋంచి బయల్దేరి మరుసటిరోజు ఉదయం 11:00 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. భువనేశ్వర్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్02809 వీక్లీ సూపర్ ఫాస్ట్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 7 నుంచి ఫిబ్రవరి 25 వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 1:55 గంటలకు భువనేశ్వర్ నుంచి బయల్దేరి ఆదివారం ఉదయం 7:50 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 02810 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 08 నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రతి ఆదివారం రాత్రి 8:00 తిరుపతి నుంచి బయల్దేరి సోమవారం సాయంత్రం 4:30 గంలకు భువనేశ్వర్ చేరుకుంటుంది. ఈ రైలు సర్వీసులు మార్గ మధ్యంలో విజయనగరం, విశాఖపట్నం, దువ్వాడ రైల్వేస్టేషన్లలో నిలుస్తోంది.

# ప్రభుత్వం దివాళా తీయడంవల్లే పించన్ల రద్దు

## వైఎస్సార్సీ నాయకులే పింఛన్లు రద్దు చేసి డ్రామాలు చేస్తున్నారు - సోమిరెడ్డి, బీదా, అజీజ్

**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో వేలాది పింఛన్లు రద్దు చేయడంతో వాటిని ఉపసంహరించుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు తెలుగుదేశం పార్టీ నేతలు, మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పరసా రత్నం, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్ అజీజ్ తదితర టీడీపీ నేతలు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 20వేలకు పైగా పింఛన్లు రద్దు చేస్తున్నట్లు లబ్దిదారులకు నోటీసులు ఇచ్చారని తీవ్రంగా ఆరోపించారు. పేదోళ్లకు మూడెకరాల మాగాణి ఉందని, పదెకరాల మెట్ట ఉందని, 300 యూనిట్లకు పైగా కరెంటు వాడారని పింఛన్లకు ఎసరు పెట్టారని దుయ్యబట్టారు. నోటీసులు అందుకున్న వారికి కూడా జనవరి 1 పింఛన్లు అందిస్తామని డీఆర్‌డీఏ పీడీ చెబుతున్నారన్నారు. కానీ కలెక్టర్ మాత్రం రెండు రోజుల్లో విచారణ పూర్తి చేసి నోటీసుల్లోని సమాచారం కరెక్ట్ అయితే పింఛన్లు ఆపేస్తామంటూ స్పష్టంగా చెప్పారన్నారు. 20వేల మందికి సంబంధించి రెండు రోజుల్లో సక్రమమైన విచారణ జరుగుతుందని మాకు నమ్మకం లేదని ఆరోపించారు. ఈ రోజు పింఛన్లే పోతున్నాయి రేపు వారికి అమ్మఒడి, వాహనమిత్ర, చేదోడు, విద్యాదీవెన వంటి పథకాలను కూడా ఆపేయబోతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దివాళా తీయడంతోనే ఇలాంటి కుట్రలకు పాల్పడి పేదలకు పథకాలు నిలిపేయబోతున్నారని విమర్శించారు. పేదలకు అండగా తెలుగుదేశం పార్టీ నిలబడుతుందని, పింఛన్లు రద్దయితే సచివాలయం స్థాయి నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు అందరినీ నిలదీస్తామని హెచ్చరించారు. పేదల నోట్లో మట్టి కొట్టే ఈ ప్రయత్నాలు ప్రభుత్వానికి తగవని హితవు పలికారు. వేలాది మంది పేదలు నష్టపోతుంటే జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని, సొంత వ్యాపారాల్లో మునిగి తేలుతున్నారని విమర్శలు చేశారు. వైసీపీ ప్రజా ప్రతినిధులకు రియల్ ఎస్టేట్లు, లేఅవుట్‌లు, గ్రావెల్, ఇసుక, టోల్‌గేట్లు, తిప్పలు, కొండలు తప్ప ప్రజల కష్టాలు కనబడడంలేదని తెలిపారు. మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో జిల్లాలో ఇరిగేషన్ శాఖ భారీ కుంభకోణాలకు నిలయంగా మారిందన్నారు. ఒక పనికే రకరకాల కేటగిరీల్లో బిల్లులు పెట్టుకుని కోట్లకు కోట్లు ప్రజల సొత్తు కాజేశారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకుంటే సరి లేకుంటా న్యాయ పోరాటం తప్పదని హెచ్చరించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 65వేల ఎకరాల సీజేఎఫ్ఎస్ భూములకు సంబంధించిన డీకేటీ పట్టాలు పంపిణీ చేశామని గుర్తు చేశారు. సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి అసైన్‌మెంట్ కమిటీ ఆమోదించిన పట్టాల పంపిణీని అడ్డుకున్నారని, ఆ సమస్యను పరిష్కరించాలని కోరామన్నారు. భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు విత్తనాల పంపిణీ అస్తవ్యస్తంగా జరుగుతుందని పేర్కొన్నారు. యూరియా బ్లాక్ మార్కెట్‌లో వెళ్లిపోతుంటే వ్యవసాయశాఖా మంత్రి ఏం చేస్తున్నారో ఆయనే చెప్పాలనని ప్రశ్నించారు. ఆర్‌బీకేలకు వచ్చిన విత్తనాలు, యూరియాలను వైసీపీ నేతల ఇళ్లలో దించుకుని వారే పంచుకుంటున్నారని వివరించారు. ప్రజా సమస్యల విషయంలో తెలుగుదేశం పార్టీ రాజీపడే ప్రసక్తే లేదని, ఇక నిరంతరం పోరాటాలే తప్పవన్నారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ విచిత్రమైన నిబంధనల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా 1.96 లక్షల పింఛన్లను వైసీపీ ప్రభుత్వం తొలగించే ప్రయత్నం చేస్తుందన్నారు. 250 రూపాయలు పెంచుతామని చెప్పి దాదాపు నాలుగేళ్ల వెయ్యి రూపాయల లెక్కన వైసీపీ ప్రభుత్వం ప్రజలకు కోతేసిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఇష్టానుసారంగా పింఛన్ల తొలగింపు కార్యక్రమం చేపట్టిందని, రేషన్‌కార్డుల పరిస్థితి గందరగోళంగా ఉందని, చిత్తశుద్ధితో పని చేయాలని, వెరిఫికేషన్‌కు సమయం తీసుకుని ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వ లోపాల వలన, ప్రభుత్వం చేస్తున్న తప్పులకు పేద ప్రజలను బలి చేయొద్దని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గాల్లో శాసనసభ్యులకు తెలియకుండా అధికార యంత్రాంగం అడుగు బయట పెట్టలేని, పేపర్‌పై పెన్ను పెట్టలేని పరిస్థితులు ఉన్నాయని, అలాంటి పరిస్థితుల్లో గ్రామస్థాయి అధికారులు ఏ విధంగా పింఛన్లు తొలగించగలరని ప్రశ్నించారు. ఇతర పార్టీల మీటింగులకు వెళ్లిన ఎమ్మార్వో ఆఫీసులకు వెళ్లి వినతిపత్రాలు సమర్పించిన పెన్షన్లు తొలగిస్తాం.. రేషన్ కార్డులు తొలగిస్తాం.. సంక్షేమ పథకాలు ఆపేస్తామని బెదిరించే వైసీపీ లాంటి ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదని చెప్పారు. కలెక్టర్ యూరియా తెప్పించానని చెబుతున్నారని, అసలు వైసీపీ నాయకుల ఇళ్లలో తప్ప



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సోమిరెడ్డి, బీదా, అజీజ్

మరెక్కడా యూరియా దొరకడంలేదని ఆరోపించారు. జిల్లాలో వైసీపీ నాయకుల అనుమతులు లేకుండా, ప్రజలు కూడా ఏమి చేసుకోలేని పరిస్థితిలో ఉన్నారని, ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లకు కూడా ఒక ట్రక్కు మట్టి తెచ్చుకునే పరిస్థితులు లేవన్నారు. పింఛన్లను వైసీపీ వారే తొలగిస్తూ పింఛన్లు తొలగించడానికి వారు వ్యతిరేకమని చెబుతున్నారని, పింఛన్లు తొలగిస్తే టీడీపీ ఒప్పుకోదని, వెరిఫికేషన్ సమయాన్ని తీసుకుని యధావిధిగా పింఛన్లను మంజూరు చేయాలన్నారు. పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాల లోపాల వలన తొలగించిన పెన్షన్లు కాదని, ఒక ప్రణాళిక ప్రకకారం నెల్లూరు జిల్లాలో 20వేల పెన్షన్లు తొలగించారన్నారు. సంక్షేమ పథకాలకు రూ.50వేల కోట్లు ఖర్చు పెడుతున్నారని, అయితే వివిధ రూపాల్లో పేదల కడుపు కొట్టి పదివేల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని కొల్లగొడుతున్నారని ఆరోపించారు. కార్పొరేషన్ అధికారులు 400 పింఛన్లు రద్దయ్యాయని చెబుతున్నారని, కార్పొరేషన్ పరిధిలో సుమారు 9వేల పెన్షన్లు రద్దయ్యాయని పేర్కొన్నారు. పింఛన్ల తొలగించాలన్న దురాలోచనతో పాటు పింఛనుదారుల కుటుంబంతో సంబంధం లేని వ్యక్తి ఆధార్ కార్డు నమోదు చేసి కరెంటు బిల్లు 300 దాటిందని చూపి ప్రణాళిక ప్రకారం రద్దు చేశారని తెలిపారు. జిల్లా అధికారులు రెండు రోజుల్లో సర్వే చేసి వాటిని పరిష్కరిస్తామని చెబుతున్నారని, రెండు రోజుల్లో అదంతా జరిగే పని కాదని మేము చేశాం కానీ, పని అవ్వలేదని చెప్పడానికి మాత్రమే ఇలా చేస్తున్నారని విమర్శించారు. పెన్షన్ సమస్య పరిష్కారం కాకపోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వారితో పాటు కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, పార్లమెంటు టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, ఊరందూరు సురేంద్రబాబు, రాజానాయుడు, పెంచలనాయుడు, జలదంకి సుధాకర్, సాబీర్‌ఖాన్, అస్లాం, సత్తార్, గోడ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీట్లు.. దేశంలో తెలంగాణది అగ్రస్థానం



- బి-కేటగిరిలో స్థానిక విద్యార్థులకు 85 శాతం రిజర్వేషన్
- సిఎం కెసిఆర్ నిర్ణయాలతో ఆరోగ్య తెలంగాణ
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు తీసు కుంటున్న నిర్ణయాల కారణంగా తెలంగాణలోనే ఉంటూ వైద్య విద్యను అభ్యసించేందుకు అవకాశాలు విస్తృతమయ్యాయని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు తెలిపారు. ఎంబీబీఎస్ సీట్ల విషయంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. సూపర్ స్పెషాలిటీ వైద్యంతోపాటు వైద్యవిద్యను రాష్ట్రంలో మరింత పటిష్టం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు సత్ఫలిస్తున్నాయన్నారు. కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుతోపాటు.. బి-కేటగిరీ సీట్లలో స్థానిక విద్యార్థులకు 85 శాతం రిజర్వేషన్ కల్పించడం.. ఎస్టీ రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచడం వంటి విప్లవాత్మకమైన చర్యలతో డాక్టర్ కావాలనే తెలంగాణ విద్యార్థుల కలను సుసాధ్యం చేస్తున్నాయన్నారు. చైనా, ఉక్రెయిన్, రష్యా, ఫిలిప్పైన్స్ వంటి దూరదేశాలకు వెళ్లి వ్యయప్రయాసలకోర్చి, పరిచయం లేని భాషల్లో ఎంబీబీఎస్ విద్యను అభ్యసించే కష్టాలు విద్యార్థులకు తప్పుతున్నాయని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాలతో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థికభారం నుంచి ఉపశమనం లభిస్తుందన్నారు. తెలంగాణ లోనే ఉంటూ డాక్టర్ విద్యను అభ్యసించేందుకు అవకాశాలు విస్తృతం కాగా.. వైద్య సేవలు మారుమూల జిల్లాల్లోని ప్రజలకు సైతం చేరువ అవుతున్నాయని మంత్రి స్పష్టం చేశారు. ఇక జనాభా ప్రాతిపదికన ఎంబీబీఎస్, పీజీ సీట్ల విషయంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం గొప్ప విషయమన్నారు. సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు ఆరోగ్య తెలంగాణ లక్ష్యాన్ని మరింత చేరువ చేస్తున్నాయన్నారు.

## కైకాల, చలపతిరావు కుటుంబసభ్యులను పరామర్శించిన టిడిపి అధినేత చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 27:** సీనియర్ నటుడు కైకాల సత్యనారాయణ ఇటీవల కన్ను మూసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..



కైకాల సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రబాబు మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లో కైకాల నివాసానికి వెళ్లారు. నవరస నటనా సార్వభౌముడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కైకాల కుటుంబ సభ్యులను పరామర్శించారు. సత్యనారాయణ మృతి బాధాకరమని, ఆయన మృతితో తెలుగు సినీ పరిశ్రమ గొప్ప నటుడిని కోల్పోయిందన్నారు.

సీనియర్ ఎన్టీఆర్‌తో 100కు పైగా సినిమాల్లో నటించడం అరుదైన రికార్డ్ నెలకొల్పారని చెప్పారు. సత్యనారయణ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. 1996లో టిడిపి నుంచి ఎంపీగా గెలిచారని గుర్తు చేశారు. కైకాల కుటుంబ సభ్యులకు చంద్రబాబు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటీవల మృతి చెందిన మరో సీనియర్ నటుడు చలపతిరావు కుటుంబ సభ్యులను కూడా చంద్రబాబు పరామర్శించారు. చలపతిరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. చలపతిరావు కుమారుడు రవిబాబుతో మాట్లాడారు.

## ఇద్దరు పిల్లలను వాగులోకి తోసిన తల్లి

### వారిద్దరు మృతి

**కామారెడ్డి, డిసెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ శివారులోని పెద్దపూల్ కెనాల్‌లో ఇద్దరు చిన్నారులు మృతి చెందడం మిస్టరీగా మారింది. పిల్లల తల్లి వీరిద్దరినీ నీటిలో తోసేసినట్లు తెలుస్తోంది. అయితే ఆమె చెబుతున్న వివరాలకు పొంతన లేకపోవడంతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మహారాష్ట్రలోని ఉద్గీర్ పట్టణానికి చెందిన చౌహాన్ మోహన్, అరుణ దంపతులకు యువరాజ్ (4), అనోన్య(6 నెలలు) పిల్లలు ఉన్నారు. అయితే కొంతకాలంగా అరుణ భర్తతో గొడవలు పడుతున్నట్లు సమాచారం. దీనితో నిజామాబాద్ నగర శివారు నాగారంలోని గొల్లగుట్ట తండాలోని తల్లిగారింటి వద్ద ఆమె ఉంటోంది. కాగా అరుణకు ఆమె భర్త ఫోన్‌చేసి వెంటనే ఉద్గీర్‌కు రావాలని చెప్పాడు. దీనితో భర్త వద్దకు వెళతానని అరుణ సోమవారం సాయంత్రం బయలుదేరింది. బాన్సువాడ శివారు ప్రాంతంలో ఉన్న పెద్దపూల్ కెనాల్‌లోకి పిల్లలను విసిరేసింది. స్థానికులు ఈ విషయాన్ని గమనించి వెంటనే వాగులోకి దూకి పిల్లలను బయటకు తీసి ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అయితే వారిద్దరూ అప్పటికే మృతి చెందారని డాక్టర్లు ధృవీకరించారు. సమాచారం అందుకున్న డిఎస్పీ జగన్నాథరెడ్డి, సిఐలు మహేందర్‌రెడ్డి ఆసుపత్రికి వెళ్లి దర్యాప్తు చేపట్టారు. తల్లి అరుణను ప్రశ్నించగా నిజామాబాద్ నుంచి ఆటోలో వస్తుండగా డ్రైవర్ తనపై అఘాయిత్యం చేయడానికి ప్రయత్నించాడని, దీనితో పిల్లలను వాగులోకి తోసేసినట్లు చెప్పింది. అయితే అమె చెబుతున్న కథనం సరికాదని పోలీసులు భావిస్తున్నారు. ఈ ప్రాంతంలోని సిసి పుటేజీలను పరిశీలించగా ఆటో వెళ్లినట్లు ఎక్కడా దృశ్యాలు నమోదు కాలేదు. దీనితో ఈ ఘటనలో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అరుణ సరిగ్గా సమాధానాలు ఇవ్వలేని స్థితిలో ఉండటంతో వివిధ కోణాల నుంచి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అరుణను మాతాశిశు కేంద్రానికి తరలించారు. ప్రస్తుతం అనుమానాస్పద మృతి కేసుగా నమోదుచేసి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

- పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), డిసెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డులో జరిగిన అవకతవకలపై న్యాయవిచారణ జరిపించి, ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులు మల్లు రవి, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు వద్ద తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అధ్యక్షులు శివసేనారెడ్డి సమరదీక్ష చేపట్టగా వారు మద్దతు తెలిపి, నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షలకు హాజరైన అనేక మంది అభ్యర్థులు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం మార్కులు కలిపి, పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు న్యాయం చేయాలని, లేనిపక్షం అభ్యర్థులు చేసే పోరాటాలకు తమ పార్టీ మద్దతు సంపూర్ణంగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం శివసేనారెడ్డి మాట్లాడుతూ మిలటరీకి, వేరే రాష్ట్రాలలో పోలీస్ అభ్యర్థులకు లేని నిబంధనలు తెలంగాణాలో పోలీస్ అవ్వాలనుకునే అభ్యర్థులకు పెట్టి ఇబ్బందులకు గురిచేయటం దారుణమని ధ్వజమెత్తారు. తెలంగాణ పోలీస్ బోర్డు చేసిన తప్పిదం వల్ల లక్షల మంది జీవితాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలు చదువుకుని, అనేక ట్రైనింగ్‌లు తీసుకున్న అభ్యర్థుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ స్టేట్ లెవెల్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇచ్చిన తప్పుడు ప్రశ్నల వల్ల దాదాపు లక్షమంది అభ్యర్థులు నష్టపోయే ప్రమాదం ఉందని, ఆ మార్కులు అభ్యర్థులకు కలపాలని హైకోర్టు తీర్పు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయకపోవటం దారుణమన్నారు. తెలంగాణ ప్రభుత్వం



యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలోని సమరదీక్షకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు

స్పందించి, హైకోర్టు తీర్పు అమలుచేసి, అభ్యర్థులకు న్యాయం చేసేవరకు తెలంగాణ యూత్ కాంగ్రెస్ పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. ఈ సమరదీక్షలో ఉపాధ్యక్షులు ప్రభాకర్, ప్రవల్లికనాయక్, శివకుమార్‌రెడ్డి, వెంకట్, ప్రదీప్, సునిత, దివ్య తదితరులు పాల్గొన్నారు.



బస్‌డిపో వెనుక కాలనీలో నిరుపేదలను కలుసుకుని వివరాలు తెలుసుకుంటున్న చాడ వెంకటరెడ్డి

## పేదల ఇళ్ల నిర్మాణానికి ఆరు లక్షలు కేటాయించాలి

### నిరుపేదలను కలిసిన సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ

**హుస్నాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త :** హుస్నాబాద్‌లోని బస్ డిపో వెనకగల కాలనీలోనూ అలాగే మాజీ ఎంపిపి స్వర్గీయ కోమటి రాజవీరు కాలనీలోనూ సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి అక్కడి ఇళ్లులేని నిరుపేదలను కలుసుకుని వారి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి నిరుపేదలు తమ బాధలు ఆయనకు విన్నవించుకున్నారు. ఇళ్ల సర్వే విషయంలో అధికారపార్టీ నాయకులు తమకు ఏమీ సంబంధం లేదంటూనే మరోవైపు సర్వే చేస్తున్న అధికారులతో కలిసి తిరగడం పలు అనుమానాలకు తావిస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణం ఖర్చుపై చాడ వెంకటరెడ్డి స్పందిస్తూ 6లక్షల రూపాయలను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

తెలంగాణ సాయుధ పోరాట వీరుడు బద్దం ఎల్లారెడ్డి 44వ వర్ధంతి సందర్భంగా చాడ వెంకటరెడ్డి హుస్నాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఇటీవల ఆనారోగ్యంతో మరణించిన పొట్లపల్లి గ్రామ సర్పంచ్ దేవసాని సుశీల భర్త దేవ సాని రాజారెడ్డి కుటుంబాన్ని సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి పరామర్శించి ఓదార్చారు. రాజారెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

## నాసిరకం భోజనంతో పలువురు విద్యార్థులకు అస్వస్థత

- రాత్రి పూట జెఎన్‌టియు గేటు ముందు ధర్నా
- ప్రిన్సిపాల్ హామీతో విరమణ

**సుల్తాన్‌పూర్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** కొద్దిరోజులుగా నాణ్యత లేని భోజనం పెడుతుండటంతో ఇబ్బందులు పడుతున్నామని, సోమవారంరాత్రి భోజనం అనంతరం పలువురు విద్యార్థులకు వాంతులు కావడంతో ఆగ్రహించిన విద్యార్థులు రాత్రి పది గంటలకు తీవ్ర చలిలోనే జెఎన్‌టియు క్యాంపస్ బయటకు వచ్చి ధర్నాకు దిగారు. తమకు రెండు వారాలుగా నాణ్యతలేని భోజనం పెడుతున్నారంటూ వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజనం విషయంలో నాణ్యత పాటించని మెస్ కాంట్రాక్టర్‌ను వెంటనే తొలగించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. తమకు క్వాలిటీ లేని భోజనం అందిస్తుండటంతోనే పలువురు విద్యార్థులకు వాంతులు అయి అస్వస్థతకు గురయ్యారని విద్యార్థులు తెలపారు. ప్రిన్సిపాల్ వచ్చి తమకు ఈ విషయంలో హామీ ఇస్తేగాని ధర్నా విరమించేదిలేదని విద్యార్థులు భీష్మించుకు కూర్చున్నారు. ఈ విషయం జెఎన్‌టియు ప్రిన్సిపాల్ నర్సింహకు సమాచారం అందించటంతో ఆయన ఆ రాత్రి జెఎన్‌టియుకు వచ్చి ధర్నా చేస్తున్న విద్యార్థులను సముదాయించారు. ఇకనుంచి భోజనం విషయంలో ఎలాంటి సమస్య లేకుండా చూస్తామని, అవసరమైతే మెస్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామని విద్యా ర్థులను సముదాయించి, భరోసా ఇవ్వటంతో విద్యార్థులు ధర్నా విరమించారు.



హాస్టల్‌లో విద్యార్థుల నుంచి వివరాలు సేకరిస్తున్న ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్

### మిషన్ భగీరథ నీటివల్లే సమస్య: జెఎన్‌టియు ప్రిన్సిపాల్ నర్సింహా

హాస్టల్‌లో విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత లేదనే విషయం సరైందికాదని, అయితే కొద్దిరోజులుగా తాము మిషన్ భగీరథ నీళ్లను తాగుతున్నామని, ఈ నీటివల్లే విద్యార్థులకు ఈ సమస్య వచ్చి ఉండవచ్చని జెఎన్‌టియు ప్రిన్సిపల్ నర్సింహా తెలిపారు. విద్యార్థులకు అందించే భోజనం విషయంలో మెస్ కమిటీ ఉంటుందని, ఇప్పటివరకు భోజనంలో సమస్యలుంటే ఆ కమిటీ వారు తమ దృష్టి తీసుకువస్తారని ఆయన పేర్కొ న్నారు. ఏదిఏమైనప్పటికీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విషయంలో మెస్ కాంట్రాక్టర్‌కు కఠినమైన ఆదేశాలు ఇస్తామని, అందుకు స్పందించకుంటే ఆ కాంట్రాక్టర్‌ను తొలగించేందుకు సిఫారసు చేస్తామని ఆయన తెలిపారు.

### నాణ్యమైన భోజనం అందించాల్సిందే: అందోలు ఆర్డీవో

జెఎన్‌టియు హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం విషయంలో తలెత్తిన సమస్యపై రాత్రిపూట విద్యార్థులు ధర్నా చేయటంతో మంగళవారం ఉదయమే అందోలు ఇన్‌చార్జి ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ జెఎన్‌టియు సుల్తాన్‌పూర్‌లో విచారణ చేపట్టారు. అన్ని వివరాలను ఆయన విద్యార్థులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో మెస్ కమిటీ సభ్యులనుంచి వివరాలు సేకరించటంతోపాటు హాస్టల్‌లోకి వెళ్లి విద్యార్థులతో నేరుగా మెస్‌లో అందిస్తున్న భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

## హైదరాబాద్ శివార్లలో దారుణం

# నగల కోసం వృద్ధురాలి దారుణహత్య

**సరూర్‌నగర్, డిసెంబరు 27, ప్రభాత వార్త:** హైదరాబాద్ శివార్లలో దారుణం జరిగింది. బంగారు, వెండి ఆభరణాల కోసం ఓ వ్యక్తి.. తనకు పరిచయ మున్న ఒక వృద్ధురాలిని దారుణంగా కడతేర్చాడు. సదరు వృద్ధురాలిని ఏకంగా గొడ్డలితో నరికిచంపి ఎటువంటి ఆనవాళ్లు దొరకకుండా ఉండేం దుకు మృతదేహాన్ని ముక్కలు ముక్కలు చేసి కాల్చి బూడిద చేయ డమే కాకుండా దాన్ని డ్రైనేజీలో పారబోసాడు.



వృద్ధురాలు కనిపించ కుండా పోయిన రెండు నెలల తర్వాత ఈ దారుణం బయటపడడం గమనార్హం. నగల కోసం నిందితుడు ఈ ఘాతుకానికి పాల్పడడం స్థానికంగా కలకలం రేపింది. ఈ హత్యోదంతంలో ఓ మహిళ కూడా సహక రించినట్లు తెలిసింది. ఎట్టకేలకు రెండునెలల తర్వాత వృద్ధురాలి అదృశ్యం మిస్టరీ వీడడం గమనార్హం. స్థానికంగా తీవ్ర సంచలనం రేకెత్తించిన ఈ ఘటన రాచకొండ పోలీస్ కమీషనరేట్ కిందకు వచ్చే బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ ఉదంతానికి సంబంధించిన పూర్తి వివరాలు గ్రామస్తుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. బాలాపూర్ గ్రామానికి చెందిన బొర్ర బాలమ్మ (62) హైదరాబాద్ వాటర్ వర్క్స్‌లో బహదూర్‌పురా ఏరియాలో అటెండర్‌గా పని చేసి రెండు సంవత్సరాల క్రితం రిటైర్ అయ్యింది. అయితే బాలాపూర్‌లోనే ఎస్సీ బస్తీలో ఆమె ఇంటి పక్కనే కేశంపేట్ మండలం తొమ్మిదిరేకులకు చెందిన రాములు అనే వ్యక్తి స్వంత ఇంట్లో నివసిస్తూ బాలాపూర్, మల్లాపూర్ వ్యవసాయ బావుల వద్ద కూలీగా పని చేస్తున్నాడు. ఇదిలా ఉండగా గత అక్టోబర్ నెలలో వచ్చిన సూర్యగ్రహణం తర్వాత ఇంటిని శుద్ధి చేయడానికి రాములుతో తెప్పించుకున్న ఆవు పేడతో బాలమ్మ ఇంటిని శుద్ధి కూడా చేసుకుంది. ఆ తర్వాత అక్టోబర్ 27 నుండి బాలమ్మ కనిపించకుండా పోయింది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో బాలాపూర్ పిఎస్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు కింద నమోదు చేసుకున్నారు. అయితే రోజులు, వారాలు, దాదాపు రెండు నెలలు గడుస్తున్నా బాలమ్మ ఆచూకీ మాత్రం దొరకలేదు. ఎట్టకేలకు రాములుపై అనుమానంతో పోలీ సులు విచారణ జరిపి సిసి కెమెరాలు పరిశీలించగా బాలాపూర్ ఆర్‌సిఐ రోడ్డులో వెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. దీంతో నిందితుడిని అదుపు లోకి తీసుకొని విచారణ జరపగా ఘోర హత్యోదంతం వెలుగు చూసింది. నిందితుడితోపాటు లలిత అనే మహిళ ఈ హత్యలో పాలుపంచుకున్నట్లు తెలిసింది. బాలమ్మ ధరించిన పాతకాలం బంగారు గుండ్లు, గంటీలు, కమ్మలు.. అదేవిధంగా వెండి వడ్డాణం, కాళ్ల కడియాల కోసం నిందితులు బాలమ్మను మల్లాపూర్ సమీపంలోని వ్యవసాయ బావి వద్ద గొడ్డలితో నరికిచంపడమే కాకుండా ముక్కలు చేసి కాల్చి బూడిదను స్థానిక దేవతల గుట్ట పరిసరాల్లోని కాలనీల డ్రైనేజీల్లో ఆ బూడిదను పారేసారు. అరెస్టు చేసిన నిందితుల వద్ద నుండి వృద్ధురాలి ఆభరణాలను పోలీసులు స్వాధీ నం చేసుకున్నట్లు తెలిసింది. పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో వృద్ధురాలి దారుణహత్య విచారణ జరుగుతున్నది.



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కొక్కిరాల సురేఖ

## కాంగ్రెస్ పార్టీ పోలింగ్ బూత్ కమిటీల నియామకం

**హాజీపూర్, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతకి ఓటు హక్కు కలిగించే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రమించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పిలుపునిచ్చారు. సోమవారం హాజీపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామ బూత్ స్థాయి కమిటీ ఎన్నికల సమావేశంలో సురేఖ పాల్గొని పార్టీ భవిష్యత్తుపై మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ... మరో ఏడాదిలో ఎన్నికల సమర శంఖం పూరించే అవకాశాలు మెండుగా ఉన్నట్లు సంకేతాలు అందుతున్న తరుణంలో పాటుపడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.

ఓటు హక్కుపై 18 ఏండ్లు నిండిన యువకులను జాగృతం చేయాలని సూచించారు. 18 ఏండ్లు నిండిన యువకులకు ఓటు హక్కు కల్పించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుకుగా వ్యవహరించాలని కోరారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు పాటుపడాలన్నారు. దీనికోసం గ్రామ కమిటీలను ఎన్నుకున్నట్లు తెలిపారు. హాజీపూర్ మండల కేంద్రం గౌరవ అద్యక్షుడిగా బైరి రాజయ్య, అధ్యక్షుడిగా మల్యాల రాజేశం, ఉపాధ్యక్షులుగా రావుల దుర్గయ్య ప్రధాన కార్యదర్శిగా నరసయ్య, 105వ బూతు అద్యక్షుడిగా ఎల్లయ్య 106వ బూతు అద్యక్షుడిగా మల్యాల తిరుపతి ఎన్నికైనట్లు డీసీసీ అద్యక్షురాలు కొక్కిరాల సురేఖ వెల్లడించారు. హాజీపూర్ మండలంలోని టీకానపల్లి గ్రామ కమిటీ గౌరవ అద్యక్షునిగా బాలమల్లు, అద్యక్షునిగా తవుడు సతీష్, ఉపాధ్యక్షుడిగా ఓరుగంటి తులసయ్య ప్రధాన కార్యదర్శిగా పంసలా రవి, 107వ బూతు అద్యక్షుడిగా బి. సత్తయ్య, 108వ బూత్ అద్యక్షుడిగా తవుడు సురేష్ ఎన్నికైనట్లు తెలిపారు.

## ఒకటి, రెండు రోజుల్లో గ్రూప్-2 నోటిఫికేషన్

- 783 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఒకటి, రెండు రోజుల్లో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) శుభవార్తను అందించనుంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న గ్రూప్-2 ఉద్యోగాల భర్తీ కోసం నోటఫికేషన్‌ను జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఉద్యోగాల్లో కొన్నింటిని గ్రూప్-2లో చేరుస్తూ ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో గ్రూప్-2లో పోస్టుల సంఖ్య పెరిగింది. ఈ నేపథ్యంలో 783 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-2 నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసే అవకాశం ఉంది. ఇప్పటికే గ్రూప్-4 నోటిపికేషన్‌ను 9168 పోస్టులకు జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వివిధ ప్రభుత్వశాఖల్లోని పోస్టుల ఖాళీల కోసం వివిధ నోటిఫికేషన్లను జారీ చేస్తున్న టీఎస్‌పీఎస్‌సీ ఇప్పుడు 783 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-2 నోటిఫికేషన్‌ను జారీ చేసే అవకాశం ఉంది.

## పోలీసు పోస్టుల భర్తీల్లో ఆరోపణలపై రిక్రూట్‌మెంట్ బోర్డు వివరణ

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు భర్తీలలో భాగంగా అభ్యర్థులకు జరుగుతున్న పిఎంటి, పిఈటి పరీక్షలపై వస్తున్న విమర్శలకు పో లీసు నియామక మండలి మంగళవారం నాడు వివరణ ఇచ్చింది. అర్హత పరీక్షల్లో గెలుపొందిన అభ్యర్థులకు నిబంధనల మేరకు పిఎంటి, పిఈటీ అంశాలలో పరీక్షలు ని ర్వహిస్తున్నామని, ఇవి సాధారణంగానే వున్నాయని, ఎవరూ ఇబ్బందులు పడడం లేదని నియామక మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా హైదరా బాద్, సైబరాబాద్, రాచకొండ, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్లగొం, సిద్దిపేట్‌లలో పిఎంటి, పిఈటీ జరుగుతున్నాయని, సంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్‌లలో ఇవి పూర్తయినట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 70 శాతం అభ్యర్థులు పిఎంటి, పిఈటీలలో పాల్గొన్నారని, మిగతా వారికి మరో ఎనిమిది లేదా తొమ్మిది రోజుల్లో వీటిని పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు. కాగా పిఎంటి, పిఈటీ నిర్వహణపై వస్తున్న విమర్శలపై ఆయన వివరణ ఇస్తూ ఇవి సాధారణంగానే వున్నాయని తెలిపారు. గతంలో ఐదు అంశాలలో పోటీలు వుండగా ఇప్పుడు మూడింటికి కుదించామని ఆయన పేర్కొన్నారు. పిఎంటి, పిఈటీ నిర్వహణ కేంద్రాల వద్ద సిసి కెమెరాలుల వున్నాయని, అంతా పారదర్శకంగానే జరుగుతోందని, ఎక్కడా ఎలాంటి అక్రమాలకు తావులేకుండా వుందని ఆయన తెలిపారు. లాంగ్‌జంప్, షార్ట్‌పుట్ అంశాలలో మూడుసార్లు అవకాశం

**సాధారణంగానే పిఎంటి, పిఇటి**
**54 శాతానికిపైగా అభ్యర్థులు ఉత్తీర్ణత సాధిస్తున్నారు**
**గర్భిణుల ఈవెంట్లను వాయిదా వేసిన బోర్డు**

ఇస్తున్నామని, లాంగ్‌జంప్‌లో పురుషులు 83 శాతం, మహిళలు 80 శాతం విజయం సాధిస్తున్నారని, షార్ట్‌పుట్‌లో పురుషులు 93 శాతం, మహిళలు 96 శాతం విజయం సాధిస్తున్నారని ఆయన తెలిపారు. అభ్యర్థుల ఎత్తు కొలతలకు డిజిటల్ పద్దతి వాడుతుండడం వల్ల ఎవరికి నష్టం లేదని మండ లి ఛైర్మన్ తెలిపారు. మొత్తం మీద పిఎంటి, పిఈటీ పోటీలలో 54 శాతం వరకు ఉత్తీర్ణత సాధిస్తున్నారని, ఇది గతంలో జరిగిన భర్తీలో వున్న 52 శాతానికంటే ఎక్కు వేనని ఆయన తెలిపారు. కాగా భర్తీల సమయంలో కోర్టుల ఆదేశాలను పాటిస్తున్నామని, ఎక్కడా ఉల్లంఘనలు లేదని ఆయన వెల్లడించారు. కోర్టుల ఆదేశాల విషయం లో అభ్యర్థులు తమకు తెలిసిన వారివద్ద వివరాలు తెలుసుకోవాలని, అడ్డగోలుగా ప్రచారం చేసేవారి మాటలను నమ్మవద్దని ఆయన కోరారు. కాగా పిఎంటి, పిఈటీలకు అర్హత సాధించిన గర్భిణీలకు ప్రస్తుతం వీటిని నిర్వహించడం లేదని, కోర్టు ఆదేశాలతో వీరికి రాత పరీక్షలకు అనుమతిస్తున్నామని మండలి ఛైర్మన్ తెలిపారు. అయితే ఈ విషయంలో సదరు మహిళలు నియామక మండలికి ఒక లేఖ అందించాల్సి వుంటుందని, దీని తరువాత రాత పరీక్షల్లో వీరు ఉత్తీర్ణులయితే తుది ఫలితాలు వచ్చిన నెల రోజుల వ్యవధిలో వీరు పిఎంటి, పిఈటీలలో విజయం సాధించాల్సి వుంటుందని, దీని తరువాత వచ్చిన మార్కుల ఆధారంగా ఉద్యోగం లభిస్తుందని ఆయన తెలిపారు. గర్భిణీలు పిఎంటి, పిఈటీలలో ప్రస్తుతం మినహాయింపు పొందేందుకు పోలీసు నియామక మండలికి లేఖ అందించాల్సి వుంటుందని, లేఖలు అందించని వారికి తుది రాత పరీక్షకు అనుమతి ఇవ్వబోమని ఆయన తెలిపారు. కాగా పిఎంటి, పిఈటీ పోటీలలో విజయం సాధించిన అభ్యర్థులకు త్వరలోనే తుది రాత పరీక్షలు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థిని ఎంపిక

**లక్షెట్టిపేట, ప్రభాతవార్త :** డిసెంబరు 16 నుండి 19 వరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంచిర్యాల కబడ్డీ అసోసియేషన్ నిర్వహించిన 32వ ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ పోటీల్లో లక్షెట్టిపేట గురుకుల విద్యార్థినీ డి. అనూష మంచిర్యాల జిల్లా జట్టు తరపున పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 32వ సబ్ జూనియర్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎం.లలితకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ జట్టు తరపున డి. అనూష ఈ నెల 27 నుండి 31 వరకు జార్ఖండ్‌లో నిర్వహించే జాతీయస్థాయి పోటీలో పాల్గొననున్నట్లు పిఇటి మల్లికామమత తెలిపారు. ఈ విద్యార్థినిని సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శి సర్ రోనాల్డ్ రాస్, స్పోర్ట్స్ ఆఫీసర్ డాక్టర్, రామ్ లక్ష్మణ్, మంచిర్యాల జిల్లా కబడ్డీ అధ్యక్షుడు నడిపెల్లి దివాకర్‌రావు తదితరులు అభినందించారు.



అనూష

**యంగ్, లవ్‌లీ హీరో ఆది సాయికుమార్ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఇపుడు టాప్‌గేర్ వేసి మరో యాక్షన్ థ్రిల్లర్ మూవీతో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు.. కె.శశికాంత్ దర్శకత్వంలో కెవి శ్రీధర్‌రెడ్డి నిర్మాణసారథ్యంలోఈ టాప్‌గేర్ మూవీ తెరకెక్కింది. ఆదిత్య మూవీస్, ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో శ్రీ ధనలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సర్వహంగులతో ఈసినిమానురూపొందించారు.. ఈచిత్రం ఈనెల 30 విడుదల కానుంది.ఈ నేపథ్యంలో బుధవారం ఆది సాయికుమార్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం...**

# ‘టాప్‌గేర్’ టెక్నికల్‌గా అద్భుతం

**ఒకే ఏడాది మూడు సినిమాలు వచ్చాయి.. దీనిపై మీ స్పందన ?**
కరోనా వల్ల అన్ని సినిమాలు ఆలస్యమయ్యాయి.. అందుకే అన్నీ ఒకేసారి వస్తున్నాయి.. ఇక సమ్మర్‌లోపెద్దసినిమాలు రావటంతో డేట్స్ అడ్జస్ట్ అవ వ్వలేదు..చిన్న సినిమాలకు ప్రసుతతం డేట్స్ దొరకటం కష్టంగా



మారింది.. అందుకే ఈ ఏడాదిలో నా నుంచి మూడు చిత్రాలు వచ్చాయి...

**టాప్‌గేర్ సినిమా కథలో ఏ అంశం నచ్చింది? సినిమాను ఎందుకు ఎంచుకున్నారు?**
టాప్ గేర్‌కథ నాకు బాగా నచ్చింది.. క్యాబ్ డ్రైవర్. అతని జీవితంలో చిన్న సమస్యల . అది పెద్దగా మారటం.. ఒక్కరోజులో ఈ కథ జరుగుతుంది.. మా టీం అందిరకీ ఈ కథ నచ్చింది. అందుకే ఈసినిమాను చేశా..

**టాప్‌గేర్ టైటిల్ ఆసక్తికరంగా ఉంది. ఈ ఆలోచన ఎవరిది?**
టాప్‌గేర్ అనే టైటిల్‌నుముందుగా అనుకోలేదు.. కానీ హీరో క్యారెక్టర్ మాత్రం టాప్ గేర్‌లోనే ఉంటుంది.. హీరో టాప్‌గేర్ వేయాల్సి వస్తుంది.. ఒకసారి టాప్‌గేర్ అని అనుకున్నాం.. చాలా స్టైలిష్‌గా ఉందని ఆ టైటిల్‌ను ఫిక్స్ చేశాం..

**ఈచిత్రం పూర్తిగా సస్పెన్స్ థ్రిల్లర్‌గా సాగుతుందా?**
టాప్ గేర్ అనేది కంప్లీట్ సస్పెన్స్ థ్రిల్లర్ ఏమీ కాదు.. ఒకుర్రాడు తనకు సంబంధం లేని చిక్కుల్లో ఇరుక్కుంటే ఏం అవుతుంది? దాన్నుంచి ఎలా బయటపడతాడు.. అనేది చూపిస్తాం.. ఐడియా కొత్తగా ఉంటే నేను సినిమాలను ఎంచుకుంటాను.. ఐడియా బాగుంటే సగం సినిమా హిట్ అయినట్టే... మిగతాది అంతా స్క్రీన్‌ప్లేలో ఉంటుంది. అయినా జనాలకు ఇపుడు ఏది నచ్చుతుందనేది అంచనా వేయలేకపోతున్నాం.

**పూర్తి మాస్ సినిమాలు చేయాలని అభిమానులు కోరుతుంటారు. మరి ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నారా?**
ఇపుడు మాస్ స్టోరీలంటే అర్థం మారింది.. కేజీఎఫ్ సినిమా వచ్చి అంతా మార్చేసింది..అలాంటి సినిమాలే ఇపుడు మాస్‌కు నచ్చుతున్నాయి.. ఇపుడు చేస్తే అలాంటి సినిమానే చేస్తాను. రెగ్యులర్‌కమర్షియల్ చిత్రాలను చేయను.

**కొత్త కథలు, ప్రయోగాలు చేసేందుకు ఆసక్తిగానే ఉన్నారా? ప్రస్తుతం చేస్తున్న సినిమా సంగతులు ఏంటి?**
కొత్త కథ చేయాలని, ప్రయోగాలు చేయాలని ఉంటుంది. ప్రస్తుతం నేను ఒక వెబ్‌సిరీస్ చేస్తున్నాను.. జీ5 కోసం నేనుచేయబోతున్న వెబ్‌సిరీస్‌లో ఎవ్వరూ ఊహించనటువంటి పాత్రను పోషిస్తున్నాను. కానీ నా వద్దకు వచ్చే కథలన్నీ కమర్షియల్ యాంగిల్‌లోనేఉంటాయి.. కానీ నాకు రియలిస్టిక్ సినిమాలు చేయాలని ఉంటుంది.

**భవిష్యత్ సినిమాల గురించి చెప్పండి?**
నేను ప్రస్తుతం లక్కీ మీడియాకు ఓ సినిమా చేస్తున్నాను. జీ5 కోసం చేసిన వెబ్‌సిరీస్ షూటింగ్ అయ్యింది. వచ్చేనెల్లో ప్రమోషన్స్ మొదలుపెడతారు.. సినిమాకు తక్కువ కాకుండా ఉంటుంది. మొదటి సీజన్‌లో ఎనిమిది ఎపిసోడ్స్ ఉంటాయి.

**మీ తండ్రి సినిమాలైనా, పాటల్లో ఏదైనా రీమేక్ చేయాలని అనుకుంటున్నారా?**
నాన్నగారి పాటను రీమేక్ చేయాలని ఉంది.. అసలేంద గుర్తుకురాలేదు. అనే పాటను రీమేక్ చేయాలని ఉంది. కానీ ఆ సిట్యూవేషన్ పడాలి.. అయితే ఆ సాంగ్‌ను రీమేక్ చేస్తే మళ్లీ కృష్ణవంశీగారే తీయాలి

---



# ఫ్యాన్స్‌కు గ్లామర్ ట్రీట్

‘పుష్ప’ బ్యూటీ శ్రీవల్లిగా పేరొందిన కన్నడ భామ రష్మిక మందన్న బాలీవుడ్‌లో ఓ రేంజ్‌లోదూసుకు పోతోంది..తను నటించిన ప్రతి చిత్రంలో కూడ తన ప్రతిభను నిరూపించుకుంటూనే వస్తోంది.. తాజాగా తన మార్క్‌అందాలతో అభిమానులకు గ్లామర్ ట్రీట్ ఇస్తోందని అన్పిస్తోంది.. తాజాగా కొత్త ఫోటో షూట్ లో ఫ్యాన్స్‌కు పిచ్చెక్కించేస్తోంది.. సోషల్ మీడియాలో ఆమె హవా మామూ లుగా లేదనే టాక్ విన్పిస్తోంది.. నిత్యం సోషల్ మీడియాలో ఫాలోవర్స్‌ను డిజప్పాయింట్ చేయకుండా స్కిన్‌షోతో ఆమె ఫొటో షూట్‌లో అదరగొడు తున్నాయి.. రీసెంట్‌గా బట్టర్‌ఫ్లై డ్రెస్‌లో వవ్వా అన్పించిందనే కామెంట్లు విన్పిస్తున్నాయి.



---

# ‘అన్నపూర్ణ ఫొటో స్టూడియో’

విజయవంతమైన చిత్రాలను నిర్మించిన బిగ్ బెన్ సినిమాస్ సంస్థ తన 6వ చిత్రానికి అన్నపూర్ణ ఫొటో స్టూడియో అనే టైటిల్‌న ఖరారుచేశారు. యష్ రంగినేని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో చైతన్యరావ్, లావణ్య హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు.. చెందుముద్దు ఈచిత్రాన్ని రూపొందిస్తు న్నారు.. గ్రామీణ నేపథ్యంలో సాగే క్రైమ్ కామెడీ చిత్రమిది.. తాజాగా ఈచిత్రం కాన్సెప్ట్ పోస్టర్,



టైటిల్‌ను ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ చేతులమీదుగా విడుదలచేశారు.. అన్నపూర్ణ ఫొటో స్టూడియో అనే టైటిల్ ఆకట్టుకుంటోంది.. ఈసందర్భగా హరీశ్ శంకర్ మాట్లాడారు. ఈచిత్రం 80శాతం బ్యాక్‌డ్రాప్‌తోపాటు క్రైమ్ కామెడీ జానర్ ఆకట్టుకుంటుందని ఊహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు చెందు ముద్దు, హీరో చైతన్యరావ్, హీరోయిన్ లావణ్య మాట్లాడారు.

---

# ‘వీరసింహారెడ్డి’ మూవీతో నా కలనెరవేరింది..

**గాడ్ ఆఫ్ మాసన్ నటసింహ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం వీరసింహారెడ్డి. వచ్చే ఏడాది జనవరి 12న ఈచిత్రం విడుదలకు సిద్ధమైంది.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రాన్ని మైత్రీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే అల్బమ్ చార్ట్‌బస్టర్ హిట్ అయ్యింది. టాప్ ఫామ్‌లో ఉన్న థమన్ సంగీతం అందిస్తున్నారు.. తాజాగా థర్డ్‌సింగిల్ విడుదలైన మా బావ మనోభావాలు.. పాట సెన్సేషనల్ సాంగ్ ఆఫ్ ది ఇయర్‌గా అలరిస్తోంది. ఈపాటలో బాలయ్య సరసన చంద్రిక రవి సందడి చేసింది. ఆమె డ్యాన్సులు మాస్‌ను మెస్మరైజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమెతో ఇంటర్వ్యూ విశేషాలు**

**ఈచిత్రంలోని ‘మా బాబ మనోభావాలు’ పాట విడుదలైన గంటల్లోనే 10 మిలియన్ వ్యూస్‌ను క్రాస్ చేసి బ్లాక్‌బస్టర్ అయ్యింది.. ఈ ఘన విజయం ఎలా అన్పిస్తుంది?**
చాలా ఆనందంగా ఉంది. ఆస్ట్రేలియాలో ఓచిన్న టౌన్‌లోపుట్టాను.. అయతే మా కుటుంబ మూలాలు దక్షిణ భారత దేశంలో ఉన్నాయి. చిన్నప్పటి నుంచి సౌత్ సినిమాలు చూస్తూ పెరిగాను.. నా కెరీర్‌లో ఇంత త్వరగా ఇంత పెద్ద అవకాశం వస్తుందని అనుకోలేదు. బాలకృష్ణగారి సినిమాలో అవకాశం రావటం నా కల నెరవేరినట్టయ్యింది..

**మీరు ఆస్ట్రేలియాలో పెరిగారు కదా.. ఒకసౌత్ కల్చర్‌కి సంబంధించిన పాటకు ఇంత చక్కగా ఎలా పెర్ఫార్మ్‌చేయగలిగారు ?**
ఈవిషయంలో మా పేరెంట్స్‌కు కృతజ్ఞతలు చెప్పుకోవాలి.. ఆస్ట్రేలియాలో పుట్టినప్పటికీ ఇంట్లో సౌత్ ఇండియన్‌కల్చరే ఉండేది.. నాకు మూడేళ్లు ఉన్నప్పుడే భరతనాట్యం, కూచిపూడి, కథక్ లాంటి నృత్యరూపకాలు నేర్పిం చారు. అలాగే వెస్టర్న్ కల్చర్స్‌కు సంబంధించిన డాన్సులు కూడ నేర్చుకున్నాను. మా అమ్మగారు మంచి డ్యాన్సర్,, నాన్నగారు తబలా వాయిస్తారు. ఈ రకంగా సౌత్ ఇండియన్ కల్చర్, ఆర్ట్ అనేది నా జీవితంలో అంతర్భాగం అయ్యింది.



**బాలకృష్ణగారితో పనిచేయటం ఎలా అన్పించింధి?**
బాలకృష్ణగారితో పనిచేయటం ఒక కల నెరవేరినట్టయ్యింది.. బాలకృష్ణగారే సినిమాలు చూస్తూ పెరిగాను.. ఆయన అంటే ఎంతో అభిమానం, స్కీన్ షేర్‌చేసుకోవటమే కాదు బాలకృష్ణగారితో డాన్స్ చేయటం ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతి.. జీవితం సినిమాల పట్ల బాలకృష్ణగారికి ఉన్న పరిజ్ఞానం ఆమోఘం... ఎన్నో గొప్ప విషయాలను పంచుకున్నారు.. ఈ జ్ఞాపకాలను జీవితాంతం గుర్తుపెట్టుకుంటాను..

**బాలకృష్ణ వంటి బిగ్‌స్టార్‌తో పనిచేయటం మీకు మొదటిసారి కదా.. పాటకి, డ్యాన్స్‌లకు , సోషల్‌మీడియా నుంచి ఎలాంటి స్పందన వస్తోంది?**
చాలా అద్భుతమైన స్పందన వస్తోంది. పాటను ప్రేక్షకులు ఎంతగానోప్రేమిస్తున్నారు.. వారి ప్రేమ, నాకు గొప్ప కాన్ఫిడెన్స్‌ని ఇచ్చింది.. ఈ పాట నాజీవితాన్ని గొప్పగా మార్చింది.. ఇదంతా బాలకృష్ణగారి వలనే సాధ్యమైంది.

**మా బావ మనోభావాలు.. పాట చిత్రీకరణలో మీరు ఎదుర్కొన్న సవాల్ ఏమైనా ఉందా?**
పాట చిత్రీకరణ మరో రోజులో ముగుస్తుందనగా, నా వెన్ను కాస్త బెణికింది.. నొప్పిబాధ పెట్టింది.. ఈ సంగతి సెట్‌లోఎవరికీ చెప్పలేదు.. డ్యాన్సర్స్ అంతా అద్భుతంగా పెర్ఫార్మ్ చేస్తునానరు. వారి ఎనర్జీని మ్యాచ్ చేయటానికి నొప్పిలోనే నా శక్తిమేరకు కృషిచేశాను.. ఎందుకంటే ఇలాంటి అవకాశం జీవితంలో ఒకసారి వస్తుంది.. షూటింగ్ పూర్తయిన తర్వాత దర్శకుడు గోపీచంద్‌గారు, కొరియోగ్రాఫర్ కి నొప్పి గురించి చెప్పాను.. నొప్పితోబ ఆధపడుతున్నావ్.. అని మాకసలు తెలీదు.. చాలా అద్భుతంగా చేశావు అని అన్నారరు.. పాట విడుదలైన తర్వాత వచ్చిన రెసా న్స్ చూస్తే కష్టానికి తగిన ఫలితం దక్కిందనిపించింది.

**ఒక కోస్టార్‌గా బాలకృష్ణకి డ్యాన్సర్‌గా ఎన్ని మార్కులు వేస్తారు?**
బాలకృష్ణగారు అద్భుతమైన డ్యాన్సర్. నూటికి నూరు మార్కులు వేస్తాను. ఆయనతోకలిసి డాన్స్ చేయటం నా అదృష్టం

**మీరు మలయాళీ కదా. తెలుగు ఇండస్ట్రీలో పనిచేయటం ఎలా అన్పించింది?**
నిజానికి నేను సగం మలయాళీ సగంత తమిళ్, ఇండియన్ సినిమాను చూస్తూ పెరిగాను.. తెలుగు చిత్ర పరిశ్రమ గొప్ప స్థితిలోఉంది.. తెలుగులో సినిమాలో భాగం కావటం గర్వంగా ఉంది.

**మీకొత్త సినిమాలు గురించి?**
కొన్ని తమిళ సినిమాలు చేస్తున్నా. అలాగే ఒక తెలుగు సినిమా చర్చల దశలో ఉంది.. అలాగే యుఎస్‌లో కొన్ని షో కూడ ప్లానింగ్‌లో ఉన్నాయి.

---



# స్టార్ కపుల్ సంతోషం!

మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్. ఉపాసన జోడీ చూడముచ్చటగా ఉంటుందనే సంగతి తెలిసిందే. ఇపుడు తల్లిదండ్రులు అవ్వబోతున్న నేపథ్యంలో చాలా సంతో షం వారిలో కన్పిస్తోంది. కాగా క్రిస్మస్ సందర్భంగా తీసుకున్న ఈ ఫొటో సోషల్‌మీడియాలో రామ్‌చరణ్ ఉపాసన షేర్ చేసి అభిమానులతో ఆనందాన్ని పంచుకున్నారు.. బ్లాక్ డ్రెస్‌లో కన్పిం చారు.. గర్భిణీలు సాధారణంగా మరింతగా అందంగా కన్పిస్తారని, ఉపాసన కూడ చాలా అందంగా ఉన్నారంటూ ఫ్యాన్స్ సోషల్‌మీడియాలో మాట్లాడుతూ ఉన్నారు.. కెరీర్ పరంగా చూస్తే రామ్‌చరణ్ ప్రస్తుతం శంకర్ దర్శక త్వంలో ఓచిత్రం చేస్తున్నారు.

---

# ‘ఖుషి’ ఫాన్స్ మళ్లీ సెలబ్రేట్ చేసుకునే అవకాశం: ఎఎం రత్నం

తెలుగు సినిమా చరిత్రలో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్లలో ఒకటిగా నిలిచిన చిత్రం ఖుషి.. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ , భూమిక చావ్లా జంటగా నటించారు. ఈచిత్రం 2001లో విడుదలైన సంచలన విజయం అందుకుంది.. ఇపుడు ఈచిత్రానిన డిసెంబర్ 31న ప్రపంచ వ్యాప్తంగా భారీగా రీరిలీజ్ చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు. శ్రీ సూర్య మూవీస్ పతాకంపై ఎఎం రత్నం నిర్మించారు.



ఈచిత్రానికి మణిశర్మ సంగీతం అందించారు. కాగా రెండు దశాబ్దాల తర్వాత కూడ అదే కొత్త ఆనుభూతినిస్తోంది.. రీ రిలీజ్ కోసం విడుదల చేసిన ఖుషి ప్రత్యే ట్రైలర్ అభిమానులను రెండు దశాబ్దాల వెనక్కి తీసుకెళ్లింది.. ఈసందర్భంగా ఖుషి జ్ఞాపకాలను నిర్మాత ఎఎం రత్నం మీడియాతోపంచుకున్నారు. ఇద్దరు వ్యక్తుల ఇగోల చుట్టూ తిరిగే సున్నితమైన కథ అయినప్పటికీ ఖుషి బయటకు మాత్రం ఒక రెగ్యులర్‌రొమాంటిక్ ఫిల్మ్‌గా కన్పిస్తుందన్నారు. ప్రతి ఒక్కరికీ అహం ఉంటుంది.. అది మన ఆలోచనలను నిజాయితీగా వ్యక్తపరచకుండా అవుతుంది.. ఖుషి విడుదలకు ముందే తమ్ముడు , తొలి ప్రేమ, బద్రి వంటి విజయాలతో పవన్‌కల్యాణ్ పెద్దస్టార్‌గా ఉన్నారు.. అయితే దర్శకుడు ఎస్‌జె సూర్య తన ప్రతిభనను ఈసినిమాలో చాలా చక్కగా ఉపయోగించుకున్నారన్నారు. పవన్‌కల్యాణ్ స్వయంగా కొరియోగ్రఫీ చేసిన యాక్షన్ సీక్వెన్సులు ఖుషికి ప్రధాన హైలెట్‌గా నిలిచాయన్నారు. వేవీ బలవంతంగా చొప్పించినట్టు ఉండవు అన్నారు. సహజంగా రూపొందించిన యాక్షన్ సన్నివేశాలు సినిమాలో కలిసిపోయాయన్నారు.

---

# కిచ్చా సుదీప్ ‘హెబ్బులి’ రెడీ

సిఎంబి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎం.మోహన శివకుమార్ సమర్పణలో సి.సుబ్రహ్మణ్యం నిర్మించిన చిత్రం హెబ్బులి.. ఎన్.కృష్ణ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. కిచ్చా సుదీప్ , అమలా పాల్ నటించిన ఈచిత్రం కన్నడలో విడుదలైన ప్రశంసలందుకుంది.. ఈచిత్రం బాక్సాఫీసు వద్ద కమర్షియల్ యాక్షన్ థ్రిల్లర్‌గా విజయం సాధించింది.. ప్రస్తుతం ఈ చిత్రం తెలుగులో డబ్బింగ్ , సెన్సార్ కార్యక్రమాలన్నీ పూర్తిచేసుకుంది.. విడుదలకు సిద్ధమైందని మేకర్స్ తెలిపారు. వి.రవిచం




ద్రన్, పి.రవిశంకర్, కబీర్ దుహన్ సింగ్, గని కిషన్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈసినిమాలో శంకర్, రవికిషన్, సంపత్‌రాజ్ నెగిటివ్ రోల్స్‌లో కన్పిస్తున్నారు.. ఎ.కరుణాకర్ సినిమాటోగ్రఫీ అందించారు.. డబ్బింగ్ , సెన్సార్ పనులను పూర్తిచేసుకుని తెలుగులో ప్రేక్షకులను అలరించేందుకు రాబోతోంది.

# అత్యంత ప్రభావశీల మహిళలు

తమదైన ప్రతిభతో ఎంచుకున్న రంగంలో రాణించడమే కాదు.. ఇతరులకూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు ఎందరో మహిళలు. ప్రముఖ వార్త సంస్థ బిబిసి ఇలా ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో ప్రభావం చూపిన 100 మంది మహిళల జాబితాను ఏటా విడుదల చేస్తుంటుంది. ఈసారి 10వ సీజన్ నేపథ్యంలో వివిధ రంగాల్లో తమదైన ముద్ర వేస్తున్న 100 మంది అత్యంత ప్రభావశీల మహిళల జాబితాను విడుదల చేసింది. ఇందులో మన దేశానికి చెందిన నలుగురు మహిళలు చోటు దక్కించుకోవడం విశేషం.





**బాలీవుడ్ నుంచి హాలీవుడ్‌కి..** 200 సంవత్సరంలో ప్రపంచ సుందరిగా నిలిచిన బాలీవుడ్ నటి ప్రియాంకా చోప్రా 2002లో తన సినీ కెరీర్‌ను ప్రారంభించింది. అంచెలంచెలుగా ఎదిగిన ఆమె ఓ దశలో బాలీవుడ్‌లో అగ్రతారగా వెలుగొందింది. దాదాపు 60కి పైగా చిత్రాల్లో నటించిన ఈ మాజీ ప్రపంచ సుందరి. హాలీవుడ్‌లో అడుగుపెట్టిన మొదటి దక్షిణాసియా తారగా ఘనత సాధించింది. ప్రియాంక 2015లో క్వాంటికో అనే అమెరికన్ టివి సిరీస్‌లో ప్రధాన పాత్ర పోషించింది. ఈ క్రమంలో తన అందంతోనే కాకుండా అభినయంతోనూ అక్కడి అభిమానుల మనసు దోచుకుంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ 'లవ్ ఎగైన్' అనే హాలీవుడ్ చిత్రంలో నటిస్తోంది. ప్రియాంక కేవలం నటిగానే కాకుండా.. 'పర్పుల్ పెబుల్ పిక్చర్స్' పేరుతో సొంతంగా నిర్మాణ సంస్థను స్థాపించి నిర్మాతగానూ తనదైన ముద్ర వేసింది. ఇలా చిత్ర పరిశ్రమలో తన సేవలకు గుర్తింపుగా పలు అవార్డులతో పాటు ప్రతిష్టాత్మకమైన పీపుల్స్ ఛాయిస్ అవార్డును సైతం అందుకుంది. ప్రస్తుతం ప్రియాంక యునిసెఫ్ గుడ్‌విల్ అంబాసిడర్‌గానూ కొనసాగుతోంది. ఈ క్రమంలో బాలల హక్కులు, బాలికా విద్య కోసం పలు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇలా అటు వృత్తిలో, ఇటు సేవలో తిరుగులేదనిపిస్తోన్న పిసి.. తాజాగా 'బిబిసి వందమంది ప్రభావశీల మహిళల' జాబితాలో చోటుదక్కించుకుంది.

**అంతరిక్ష అంచులను తాకి..** రోదసీలోకి వెళ్లి భూమిని చూడాలనే కోరిక చాలామందికి ఉంటుంది. కానీ, ఇది కొందరికి మాత్రమే సాధ్యమవుతుంది. భారత సంతతికి చెందిన శిరీషా బండ్ల గతేడాది అంతరిక్ష సంస్థ 'వర్జిన్ గెలాక్టిక్' ద్వారా తన చిన్ననాటి కలను నిజం చేసుకుంది. తెలుగు మూలాలున్న శిరీష 'వివిఎస్ఎస్ యూనిటీ-22' మిషన్‌లో భాగంగా అంతరిక్ష అంచులను తాకింది. తద్వారా ఈ ఘనత సాధించిన రెండో భారతీయ మహిళగా రికార్డుల కెక్కింది. చిన్నప్పటి నుంచి అతరిక్షంపై మక్కువ పెంచుకున్న శిరీష. ఏరోనాటికల్ ఇంజినీరింగ్ చదవడానికి యూఎస్ వెళ్లింది. ఆపై వివిధ అంతరిక్ష సంస్థల్లో పనిచేసిన ఆమె. 2017 నుంచి వర్జిన్ గెలాక్టిక్ సంస్థలో పనిచేస్తోంది. ప్రస్తుతం ఈ సంస్థ ఉపాధ్యక్షురాలి (ప్రభుత్వ వ్యవహారాలు, రీసెర్చ్ ఆపరేషన్స్)గా కొనసాగుతోందామె. ఇలా అంతరిక్ష రంగంలో ఆమె చేస్తోన్న కృషికి గుర్తింపుగా 'బిబిసి వంద మంది ప్రభావశీల మహిళల' జాబితాలో స్థానం సంపాదించుకుందామె.



**తన రచనకు 'బుకర్ ....** ప్రతి ఒక్కరూ తమ రంగంలో అత్యుత్తమంగా నిలవాలని ప్రతిష్టాత్మక అవార్డులు అందుకోవాలని ఉవ్విళ్లూరుతుం టారు. కానీ అది కొందరికి మాత్రమే సాధ్యమవుతుంది. అలాంటి ఘనతను ప్రముఖ రచయిత్రి గీతాంజలి శ్రీ ఈ ఏడాది సొంతం చేసుకున్నారు. గీతాంజలి 2018లో 'రేత్ సమాధి' పేరుతో హిందీ నవలను రచించారు. ఈ నవలను అమెరికా అనువాదకు రాలు డైసీ రాక్‌వెల్ 'టూంబ్ ఆఫ్ శాండ్' పేరుతో ఆంగ్లంలోకి తర్జుమా చేశారు. 2022కిగాను ఈ నవల 'అంతర్జాతీయ బుకర్ ప్రైజ్'ను సొంతం చేసుకుంది. ఈ క్రమంలో ఈ ఘనత సాధించిన తొలి హిందీ నవలా రచయిత్రిగా గీతాంజలి గుర్తింపు పొందారు. అలాగే ఈ నవలకు సంబంధించిన ఫ్రెంచ్ అనువాదం ఫ్రెంచ్ సాహిత్య పురస్కారానికి కూడా షార్ట్‌లిస్ట్ అయ్యింది. ఇలా గీతాంజలి రచించిన ఇతర నవలలు సైతం పలు భారతీయ భాషల్లోనే కాకుండా విదేశీ భాషల్లోకీ తర్జుమా అయ్యాయి. గీతాంజలి తన రచనలతోనే కాకుండా.. 'వివాధి' అనే నాటక రంగ సంస్థతో కూడా కలిసి పనిచేశారు. ఈ క్రమంలో తాజాగా బిబిసి విడుదల చేసిన వందమంది ప్రభావశీల మహిళల జాబితాలోనూ స్థానం సంపాదించుకున్నారీ గ్రేట్ రైటర్.



**విధికి ఎదురీత...** పెళ్లి, పిల్లలు.. ప్రతి మహిళ జీవితంలో ఇవి కీలక దశలు.. అందమైన మలుపులు. కానీ స్నేహా జవాలే విషయంలో మాత్రం పెళ్లి ఓ పీడకలగానే పరిణమించిందని చెప్పాలి. పిల్లాడు పుట్టాక కూడా భర్త, ఆయన సోదరుడు అదనపు కట్నం కోసం ఆమెను వేధించేవారు. ఓ రోజు వీళ్లిద్దరూ ఆమెపై కిరోసిన పోసి నిప్పంటించారు. కాలిన గాయాలతో బయటపడిన ఆమెకు 20 సర్జరీలు అయ్యాయి. మొహం గుర్తుపట్టలేనంతగా మారిపోయింది. దీంతో ఇంట్లో, కుటుంబ సభ్యుల మధ్య ఉన్నా నాలుగ్గోడలకే పరిమితమవ్వాల్సిన దుస్థితి ఆమెది. ఆమె భర్త తన కొడుకుని తీసుకొని అతను బయటికి వెళ్లి పోయాడు. విధి తనకు విసిరిన సవాలును ధైర్యంగా ఎదుర్కోవాలని నిర్ణయించుకుంది. ఒంటరిగా కుమిలిపోకుండా తన కెరీర్‌ని పునర్నిర్మించుకోవాలనుకుంది. ఈ క్రమంలోనే టారట్ కార్డ్ రీడర్ (జోస్యం చెప్పడం), స్క్రిప్ట్ రైటర్ ఉద్యోగాలను ఎంచు కుంది. ఆపై సమాజ సేవకురాలి గానూ గుర్తింపు పొందిన ఆమె.. ఈ సమాజంలో వివిధ రకాలుగా హింసను ఎదుర్కొం టోన్న మహిలల జీవితాల్ని జాతీయ, అంతర్జాతీయ వేదికలపై నాటకాల రూపంలో ప్రదర్శిస్తోంది. ఈ క్రమంలోనే.. 2012 నిర్భయ ఘటనపైన తెరకెక్కిన నాటికలోనూ ప్రధాన పాత్ర పోషించింది. స్నేహ. ఇలా విధికి ఎదురీది తన జీవితాన్ని తాను పునర్నిర్మించుకున్న ఆమె.. తాజాగా బిబిసి విడుదల చేసిన అత్యంత ప్రభావశీల మహిళల జాబితాలో చోటుదక్కించుకుంది. ❑

# 13వ పాశురం



**పుళ్ళిన్ వాయ్ కీణ్డానై ప్పొల్లావరక్కనై**
**క్కిళ్ళిక్కళైన్దానై క్కీర్తిమై పాడిప్పోయ్**
**పిళ్ళైకళెల్లారుమ్ పావైక్కళమ్ పుక్కార్**
**వెళ్ళియెళున్దు వియాళ పోదరిక్కణ్ణినాయ్**
**కుళ్ళక్కుళిర క్కుడైన్దు నీరాడాదే**
**పళ్ళిక్కిడత్తియో పావాయ్ నీనన్నాళాల్**
**కళ్ళమ్ తవిర్న్దు కలన్దేలో రెమ్బావాయ్॥**

పదమూడవపాట

**బకుని చంపినవాని భజనలేచేయుచు**
**గోపికల గుంపొకటి గోపాలు చేరే**
**మల్లెపుష్పాన నల్లటి మధుపమట్లు**
**కనులున్న కన్నెకా! కదలిరావేమి?**

## తిరుప్పావై

**శుక్రోదయంబయ్యె చూడవేమి?**
**తెల్లవారవచ్చె తెలియదేమి?**
**పక్షులే లేచినవి. పరుగులే తీసినవి**
**చల్లటి తీర్థాన తాపములు నశియించ**
**జలకమాడగరమ్మ పడకవీడిలెమ్మ!**
**ఇన్నినాళ్లకు మనకొచ్చె ఈ మంచిదినము**

**భావం:** లోన తుమ్మెదలు గల తామరపూలను పోలిన కనులదానా, లేడివంటి చూపులు కలదానా, శుక్రుడు ఉదయిస్తున్నాడు. గురుడు అస్తమిస్తు న్నాడు. పక్షులు కూయుచున్నవి. బకాసురుని నోరును చీల్చిన కృష్ణుణ్ణి, రావణాసురుని పదితలలు నరికిన రాముడిని పూజిస్తూ గోపికలు వ్రత క్షేత్రమునకు చేరినారు. ఓ సుకుమారి, ఇంకా స్నానము చేయక పడుకొని యుంటివేమి? ఇది మంచిరోజు. కప టము వీడుము. మాతో కలిసి ఆనందము అనుభవింపుము. అనుచు వెలుపలి గోపికలు మరొక గోపికను ఈ రోజు లేపుతున్నారు. అని కీర్తించి, ఆ గోపికను లేవమని కోరుతున్నారు.

**ఫలం:** అజ్ఞానం తొలగుతుంది. ❑

# మాతృత్వాన్ని సంతోషంగా..

కాబోయే తల్లి ప్రసవం తర్వాత మాతృత్వాన్ని సంతోషంగా ఆస్వాదించాలంటే శారీరక, మానసికారోగ్యం తప్పనిసరి అంటున్నారు మానసిక నిపుణులు.అదెలాగో చెబుతున్నారు.




**ఒత్తిడి..** కాబోయే తల్లిలో ఒత్తిడి సహజం. మనసులో ఎన్నో భయాలుంటాయి. వీటితోపాటు ప్రస్తుత ఆహారపు అలవాట్లు, జీవనవిధానంతో మరింత ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉంది. దీన్నుంచి బయటపడాలంటే మెడిటేషన్' చాలా మంచిదని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఒత్తిడిని దూరం చేయడంతోపాటు భావోద్వేగాలను అదుపులో ఉంచుతుంది. అలాగే ఆందోళన, మానసికంగా దిగులు ప్రతికూల ఆలోచనలను దరిచేరకుండా కాపాడుతుంది. సానుకూలంగా ఆలోచించేలా చేసి, మనసును ఉల్లాసంగా మారుస్తుంది.

**యోగా..** శరీరాన్ని, మనసునూ తేలికగా ఉంచే శక్తి యోగాకు ఉంది. అవయవాలన్నీ ఆరోగ్యంగా, రక్తప్రసరణ సవ్యంగా జరిగేలా చేయగలదు. శ్వాస సమస్యలను దూరంగా ఉంచుతుంది. అతి నీరసం, కండరాలు పట్టేయడం, పాదాల వాపు వంటి సమస్యలను దరి చేరనివ్వదు. మెదడును ప్రశాంతంగా ఉంచుతుంది. గర్భం దాల్చినప్పుడు సాధారణంగా కనిపించే రక్తంలో పెరిగే చక్కెర స్థాయులు, అధిక రక్తపోటు వంటి సమస్యలను అదుపులో ఉంచుతుంది. శరీరంలోని ప్రతి కణాన్నీ రిలాక్స్‌డ్‌గా మార్చేస్తుంది. శరీరంలోని వేడిని సమతుల్యం చేస్తూ, గర్భంలోని శిశువుకు ఆక్సిజన్ తగినంతగా అందేలా తోడ్పడుతుంది. అధిక బరువుని అదుపులో ఉంచుతుంది.

**సంగీతంతో..** మ్యూజిక్ థెరపీని అలవరుచుకోవాలి. నిద్రకు ముందు, ఖాళీ సమయంల్లో మనసుకు నచ్చిన సంగీతాన్ని వింటే శరీరం, మనసు రిలాక్స్‌డ్‌గా ఉంటాయి. ఒత్తిడి, ఆందోళనను దూరం చేస్తుంది. అలాగే కెరొటినాయిడ్స్, పొటాషియం, ఇ,సి విటమిన్లు, సెరటోనిన్ ఉండే ఆహార పదార్థాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. పుట్టబోయే పాపాయి ఆరోగ్యంగా ఉంటుంది. ❑

## చెలి చిట్కా



గ్లాసు నీళ్లలో చెంచా మెంతులను నానబెట్టి మర్నాడు తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. జీవక్రియ మెరుగ్గా ఉంటుంది. ❑

# బీరకాయ పచ్చడి



**కావల సిన వస్తువులు :** బీరకాయ ముక్కలు - 2 కప్పులు, పచ్చిమిర్చి - 4-5, జీలకర్ర - 1 టీ స్పూన్, మినప్పప్పు- 1 టీ స్పూన్, సెనగపప్పు- 2 టీస్పూన్ సెనగపప్పు-2 టీస్పూన్‌లు, నువ్వులు : 3 టీస్పూన్‌లు పుదీనా ఆకులు - 8-10 చింతపండు - నిమ్మకాయంత, ఉప్పు - తగినంత, నూనె - 4 టీస్పూన్‌లు పసుపు - చిటికెడు , ఆవాలు/జీలక ర్ర - 1/4 టీస్పూన్, కరివేపాకు - 2 రెబ్బలు

**తయారుచేసే విధానం :** బీరకాయ పొట్టు తీసి చిన్న ముక్కలుగా తరిగి పెట్టుకోవాలి. కడాయి వేడిచేసి జీలకర్ర, మినపప్పు, నువ్వులు దోరగా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. రెండు చెంచాల నూనె వేసి కాగిన తర్వాత బీరకాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, పుదీనా ఆకులు, పసుపు, చింతపండు రెక్కలు వేసి కలిపిమూత పెట్టి చిన్నమంట మీద మగ్గనివ్వాలి. ముక్కలు పూర్తి మగ్గిన తర్వాత దింపేయాలి. చల్లారిన తర్వాత ముందుగా వేయిం చుకున్న దినుసులు బరకగా పొడి చేసుకుని బీరకాయ మిశ్రమం వేసి కొద్దిగా కచ్చాపచ్చాగా రుబ్బుకోవాలి. చిన్న గిన్నెలో మిగిలిన నూనె వేడి చేసి ఆవాలు, జీలకర్ర వేసి చిటపటలా డాక కరివేపాకు వేసి పచ్చడిలో కలపాలి. ❑

# చెవి రింగులూ ముఖ్యమే..





అందంగా కనిపించడానికి దుస్తుల ఎంపిక ఒక్కటే సరిపోదు. వాటి మీదకు నప్పే చెవిపోగులూ ముఖ్యమే అంటారు స్టైలిస్టులు. అప్పుడే తళుకులీనొచ్చని చెబుతారు. మరి చెవులకు ఎలాంటి నగలు ఎంచుకోవాలో చెబుతున్నారిలా.



◆ చెవి పోగులు ఎన్నున్నా ఇయర్ కఫ్‌ల ప్రత్యేకతే వేరు. వీటిలో అటు సంప్రదాయ, ఇటు ఆధునిక ఆహార్యాల మీదకు అమరిపోయే డిజైన్లెన్నో ఉన్నాయి. కాస్త ఇన్న చెవులు ఉన్నవారు వీటిని పెట్టుకుంటే నిండుగా కనిపించేలా చేస్తాయి.

◆ ఒకప్పుడు అమ్మ, అమ్మమ్మలు మాత్రమే పెట్టుకునే దిద్దులను ఇప్పుడు అమ్మాయిలూ ఇష్టపడుతున్నారు. సింపుల్‌గా, స్టైలిష్ లుక్‌తో ఉండే రకాలని ఎంచుకుని హుందాగా కనిపిస్తున్నారు. ఆఫీసులకు ఇవి బాగా నప్పుతాయి. ముఖ్యంగా ముత్యం, స్టోన్ వంటివి పొదిగిన దిద్దులు.. కఫ్తాన్‌లూ, కాలర్‌లేని లాప్‌లూ, ట్యాంక్‌టీలకు జతగా మెప్పిస్తాయి. అదే సంప్రదాయ రకాల మీదకైతే స్టేట్‌మెంట్ స్టోన్ స్టడ్స్ అదిరిపోతాయి.





◆ మోనోక్రోమాటిక్ (ఏకరంగు) దుస్తుల మీదకు స్టోన్ హూప్స్, షోల్డర్‌డస్టర్ ఇయర్ రింగ్స్ బాగుంటాయి. అచ్చంగా స్టడ్స్‌ని ఎంచుకోవాల్సి వస్తే కాస్త పెద్ద పరిమాణంలో ఉండేవి తీసుకోండి. ఇవి కాక్‌టెయిల్ పార్టీల వేళ చూపు తిప్పుకోనివ్వకుండా చేస్తాయి. సంప్రదాయ దుస్తుల మీదకు చిన్న రింగులు, దిద్దులు, జుంకాలు బాగుంటాయి. రాత్రిపూట జరిగే వేడుకలకు క్రిస్టల్స్, రాళ్లతో చేసినవి పెట్టుకుంటే ఆ అందమే వేరు.



# పనిలో ఆసక్తి లేదా..

పని మొదలుపెట్టాలి అనిపించడం లేదు.. విసుగ్గా ఉంది.. ఉద్యోగ విషయంలో ఇలాంటి భావనలొస్తున్నాయా? ఎంతసేపూ కంప్యూటర్, ఆ నాలుగు గోడలనీ చూసూ కూర్చొంటే అనాసక్తి కాక ఏం కలుగుతుంది? అదుకే కాస్త సృజనాత్మకతకు పనిచెప్పేయండి. పని ప్రదేశమూ ఉత్సాహం కలిగించడం ఖాయం.



◗ డెస్క్ దగ్గర మొక్కను చేర్చేయండి. పూలతో ఉంటే ఇంకా మంచిది. కుండీ కూడా ఫెయింటింగ్ ఉండేలా చూసుకోండి. కొత్త అందమే కాదు.. మనసుకీ ప్రశాంతత. ఎండ లేకపోయినా బతకగలిగే, తక్కువ నిర్వహణ అవసరమైన మొక్కలను ఎంచుకోవాలి లేదంటే అదనపు శ్రమ అవుతుంది .

◗ నచ్చిన రాళ్ల తోడుంటే నరకమైనా సౌకర్యంగానే ఉంటుంది కదూ! అందుకే మీరు ప్రేమింప వాళ్ల ఫొటోకు సిస్టమ్ పక్కన చోటివ్వండి. చూడగానే మూడ్ మారిపోయే వాటికీ చోటివ్వొచ్చు . అలా అని ఫ్రేములతో నింపేయకండి గడిబిజిగాకనిపిస్తే తర్వాత మీకే చిరాకు. చిన్న చిన్న ఫొటోలను, అంటించుకునే వీలున్నవైతే మంచిది. 3. ఒక్కోసారి గడుపు ముంచుకొస్తున్నా పని మ్రామం కదలదు. దీంతో ఒకత్తి. మీకు నచ్చే, ముందుకు నడిపించే చిన్న చిన్న కోట్‌లను కళ్ల ముందు ఉంచుకోండి. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

◗◗. సీరియస్‌గా అనిపిస్తుంది కాబట్టే.. పని ప్రదేశమంటే కృష్ణమన్న బావన కలగుతుంది. వాటర్ బాటిల్, కాఫీకప్.. పూలతో, కార్టూన్లతో ఉన్నవి ఎంచుకోండి. ఇన్నతనంలోకి వెళ్లొచ్చు. క్యూట్ బొమ్మల క్యాలెండర్‌ని తెచ్చుకున్నా ఆహ్లాదంగా ఉంటుంది.

◗ పెన్నులు, పేపర్లు, క్లిప్‌లు.. ఎన్ని అవసరం? ప్రతిదానికీ వెతుక్కోవడం చిరాకు. ఆర్గనైజర్లను తెచ్చిపెట్టుకోండి. వాటిలో సక్రమంగా సర్దుకుంటే చూడటానికీ బాగుంటుంది. మనసుకీ ప్రశాంతత. ◗ మరిచిపోవడం ఒత్తిడికి ప్రధాన కారణం. గుర్తుంచుకోవడానికి స్టిక్ నోట్‌లను తెచ్చుకోండి. ఆ మర్చిపోం అనుకోక ప్రతిదీ రాసి సిస్టమ్‌కి పెట్టుకోండి. వాటినీ కాస్త భిన్నరంగులు, పూలతో ఉన్నవి ఎంచుకుంటే చేసే పని మీదా ప్రేమ పుడుతుంది. అన్నీ చిన్న మార్పులే. పాటించి చూడండి ఉత్సాయం ఖాయం. ❑

# రక్తాన్ని శుద్ధిచేసే..

ఉదయాన్నే బద్ధకంగా నిద్రలేవడం, వ్యాయామం చేసిన తరువాత కూడా అలసటగా ఉండడం అప్పుడప్పుడు కనిపించేదే. యాంటి ఆక్సిడెంట్లతో కూడిన బీట్‌రూట్ జ్యూస్‌తో శక్తి, ఉత్సాహం వస్తుదని అంటున్నారు డాక్టర్స్‌లు.

**కావలసినవి:** బీట్‌రూట్- ఒకటి, క్యారెట్-ఒకటి, పిడికెడు కొత్తిమీర, దానిమ్మ గింజలు-సగం కప్పు, కరిఏపాకు రెమ్మలు - ఏడు లేదా ఎనిమిది, పుదీనా ఆకులు కొన్ని, అల్లం- చిన్నముక్క, నిమ్మకాయ-సగం


**తయారీ :** వీటన్నిటిని మిక్సీలో వేసి గ్రైండ్ చేయాలి. తరువాత గ్లాసులో వడబోసి, నిమ్మరసం పిండాలి.

**లాభాలివి :** - ఈ ఎనర్జీ డ్రింక్ జీవక్రియలను మెరుగు పరుస్తుంది. దీనిలోని పైటోన్యూట్రియెంట్స్ జీర్ణాశయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ డ్రింక్ రక్తాన్ని శుద్ధి చేస్తుంది. రాడికల్స్‌ను తొలగించి చర్మాన్ని యవ్వనంగా ఉంచుతుంది. ఎర్రరక్తణాల సంఖ్యను పెంచుతుంది. దాంతో హీమోగ్లోబిన్ శాతం పెరుగుతుంది. ఈ డ్రింక్ ఈసుకం ఉంటే తొందరగా ఆకలి వేయదు. ❑

## ముగ్గులకు ఆహ్వానం

**మా చిరునామా:** ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ : cheli@vaartha.com

**21 చుక్కలు 1 వచ్చే వరకు ( చుక్క వదిలి చుక్క)**






ఎ.రమ



**17 చుక్కలు 5 వరుసలు ఇటు అటు వదిలి 5 వరకు**



శ్వేత సంబరాజు
బోడుప్పల్
హైద్రాబాద్



# వచ్చే యేడాది సంపాదనలో కోహ్లీని మించిపోనున్న ఆటగాళ్లు

**ముంబయి:** భారత క్రికెట్‌లో బాగా సంపాదించే ఆటగాళ్లలో విరాట్ కోహ్లి ఒకడు. అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడైన అతనికి ఐపిఎల్‌లో భారీగానే డబ్బు దొరుకుతోంది. ఆరంభం నుంచి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతోనే ఉన్న కోహ్లికి 2018, 2021 వరకు ఏటా రూ.17 కోట్లు ఫీజు దక్కేది. అయితే గతేడాది తన ఫీజును రూ.15 కోట్లకు కోహ్లి తగ్గించుకున్నాడు. అదే సమయంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో రూ.17 కోట్ల ఒప్పందం చేసుకున్న కెఎల్ రాహుల్ ఐపిఎల్‌లో టాప్ సంపాదనపరుడిగా రికార్డు నెలకొల్పాడు.

అయితే ఈ సారి మినీ వేలంలో మరికొందరు ఆటగాళ్లు కోహ్లి కన్నా పెద్ద డీల్స్ దక్కించుకున్నారు. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ శామ్‌కర్రాన్ కోసం మినీ వేలంలో గట్టి పోటీ నెలకొంది. అతన్ని కొనుగోలు చేయడానికి బడా ఫ్రాంచైజీలన్ని ప్రయత్నించాయి. చివరకు రూ.18.5 కోట్లకు పంజాబ్ కింగ్స్ అతన్ని దక్కించుకుంది. ఈ క్రమంలోనే ఐపిఎల్ చరిత్రలోనే అత్యంత భారీ ధరకు అమ్ముడుపోయిన ఆటగాడిగా కూడా కర్రాన్ రికార్డు సృష్టించాడు. ఈ యేడాది గాయం కారణంగా ఐపిఎల్‌కు దూరమైన కర్రాన్ అంతకుముందు అంటే 2021లో అతని శాలరీ 5.5 కోట్లు కావడం గమనార్హం. ఆస్ట్రేలియా యువ ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ కూడా ఈ సారి భారీ ధర పలికాడు. తొలిసారి ఐపిఎల్ వేలంలో పాల్గొంటున్న అతన్ని ముంబై ఇండియన్స్ జట్టు రూ. 17.5 కోట్లకు కొనుగోలు చేసింది. ఇటీవల రిటైర్ అయిన కీరన్ పొలార్డ్ స్థానాన్ని అతనితో భర్తీ చేయాలని ముంబై యాజమాన్యం భావిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇంతకుముందు చెప్పినట్లు లక్నో సూపర్ జెయింట్స్ జట్టు గతేడాది రాహుల్‌తో రూ.17 కోట్లకు ఒప్పందం చేసుకుంది. దీంతో అతను కోహ్లినీ దాటేశాడు. గత సీజన్‌లో లక్నో సారథిగా ఆకట్టుకున్న రాహుల్ ఆ జట్టును ఎలిమినేటర్ వరకూ తీసుకెళ్లాడు. కానీ బెంగళూరు చేతిలో ఓడిపోవడంతో ఇంటి దారి పట్టాల్సి వచ్చింది. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ కోసం కూడా మినీ వేలంలో గట్టి పోటీ నెలకొంది. అయితే చివరకు చెన్నై సూపర్ కింగ్స్ జట్టు అతన్ని రూ.16.25 కోట్లకు కొనుగోలు చేసింది. ఎంఎస్‌ధోని నాయకత్వంలో ఉన్న చెన్నై జట్టు స్టోక్స్ చేరికతో మరింత బలంగా మారిందని అభిమానులు భావిస్తున్నారు. గతేడాది సన్‌రైజర్స్ తరపున పేలవ ప్రదర్శన చేసిన పూరన్‌ను ఆ ఫ్రాంచైజీ విడుదల చేసింది. అయితే బ్యాటుతో రెచ్చిపోయే సత్తా ఉన్న పూరన్ కోసం మినీ వేలంలో ఫ్రాంచైజీలు గట్టిగానే పోటీ పడ్డాయి. లక్నో సూపర్ జెయింట్స్ జట్టు అతన్ని రూ.16 కోట్లకు కొనుగులో చేసింది. ముంబై ఇండియన్స్ సారథి రోహిత్ శర్మ శాలరీ కూడా కోహ్లి కన్నా ఎక్కువే. అతన్ని ముంబయి జట్టు రూ.16 కోట్లకు రిటైన్ చేసుకుంది. గతేడాది చాలా చెత్త ప్రదర్శన చేసిన ముంబై జట్టు ఈ సారి ఎలాగైనా మంచి ప్రదర్శనతో ట్రోఫీ నెగ్గాలని ప్రయత్నిస్తోంది. రోహిత్ కూడా గతేడాది పెద్దగా రాణించలేదు. ఈ సారి ఎలాగైనా తను కూడా రాణించాలని ఆశ పడుతున్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్ సారిధిగా గతేడాది విఫలమైన రవీంద్ర జడేజా కూడా భారీ జీతం తీసుకుంటున్నాడు.

చెన్నై ఫ్రాంచైజీ అతన్ని రూ.16 కోట్లకు రిటైన్ చేసుకుంది. అయితే మినీ వేలానికి ముందు జడ్డూను చెన్నై రిలీజ్ చేసేస్తుందని వార్తలు వచ్చాయి. కానీ వాటిలో నిజం లేదని ఆ ఫ్రాంచైజీ యాజమాన్యం కొట్టిపారేసింది. గతేడాది మెగా వేలంలో అందరికీ షాకిస్తూ ఇషాన్ కిషన్‌కోసం ముంబై యాజమాన్యం రూ.15.25 కోట్లు ఖర్చు పెట్టింది. యువ ప్లేయర్ అంత భారీ ధర పలకడం చూసి అంతా ఆశ్చర్యపోయారు. అయితే తన ధరకు కిషన్ గతేడాది న్యాయం చేయలేకపోయాడు. ఈ యేడాది మంచి ఫామ్‌లో ఉన్న అతను ముంబైకి మంచి ఆరంభాలు ఇవ్వడంపై కాన్‌సన్‌ట్రేట్ చేయాలని డిసైడ్ అయినట్లు కనిపిస్తోంది.

## పాకిస్థాన్ మాజీ క్రికెటర్‌కు

# ఘోర అవమానం

### పిసిబి కొత్త చైర్మన్‌పై రమీజ్ రజా తీవ్ర ఆరోపణలు



**ఇస్లామాబాద్:** పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మాజీ చైర్మన్ రమీజ్ రజాకు తీవ్ర అవమానం జరిగింది. ఇప్పటి వరకు చైర్మన్ గిరీ వెలగబెట్టిన రమీజ్ రజాకు తన కార్యాలయంలోని వస్తువులను తీసుకునేందుకు అవకాశం లేకుండా పోయింది. దీనంతటికీ కారణం కొత్త పిసిబి చైర్మన్ నజామ్ సేథి అని రజా తీవ్ర ఆరోపణలు చేశాడు. తన యూట్యూబ్ ఛానల్‌లో రమీజ్ రజా మాట్లాడారు. కేవలం ఒక్క వ్యక్తి కోసం పిసిబి రాజ్యాంగం మార్చడం దారుణమని వ్యాఖ్యానించాడు. అలాగే తనకు సంబంధించిన వస్తువులను తీసుకోవడానికి కూడా అనుమతించడం లేదని మండిపడ్డాడు. కేవలం ఒకే ఒక్క వ్యక్తిని తీసుకురావడానికి రాజ్యాంగాన్ని మార్చిన వైనం పాకిస్తాన్ క్రికెట్ బోర్డులో ఉంది. ప్రపంచంలో ఎక్కడా ఇలాంటిది చూడలేదు. అదీనూ పాకిస్తాన్‌లో పర్యటించడానికి విదేశాలు వచ్చినప్పుడు సీజన్ మధ్యలో మార్పు చేయడం హేయమైన చర్య. పాక్ తరఫున అత్యధిక టెస్టులు ఆడిన వారిలో ఒకరైన దిగ్గజ క్రికెటర్‌ను చీఫ్ సెలెక్టర్ పదవి నుంచి తప్పించిన సేథి అర్ధరాత్రి 2 గంటల సమయంలో నన్ను తీసేస్తున్నట్లు ట్వీట్ చేశాడు. ఇదే నన్ను తీవ్రంగా బాధించింది. ఒక్కసారి కూడా బ్యాట్ పట్టని వ్యక్తి నన్ను అర్ధాంతరంగా తప్పించి పదవిలోకి వచ్చాడు. పాక్ క్రికెట్‌ను ఉన్నత స్థానాలకు తీసుకెళ్తామని చెబుతున్న ఆ వ్యక్తి కేవలం తన ప్రతిష్టను పెంచుకోవడానికే మొగ్గు చూపుతాడు. మూడేళ్ల కాలపరిమితితో పిసిబి చైర్మన్‌గా వచ్చిన తనను కేవలం 12 నెలలకే పంపించడంపై కారణాలు కూడా వెల్లడించకపోవడం సరైంది కాదని రమీజ్ రజా అభిప్రాయపడ్డాడు. మూడేళ్లపాటు ఉండాల్సిన పదవి నుంచి 12 నెలలకే ఎలాంటి కారణం చెప్పకుండా తప్పించడం తీవ్ర నిరుత్సాహానికి గురి చేసింది. రాజకీయ వ్యక్తిని పదవిలోకి తెచ్చారు. ఇది పాక్ క్రికెట్‌కు ఎలాంటి ప్రయోజనం చేకూర్చదు. కెప్టెన్, జాతీయ జట్టు, సెలెక్షన్ టీమ్, క్రికెట్ బోర్డు ఇలా వ్యవస్థ మీద తీవ్ర ఒత్తిడి ఉంటుంది. నేను ఈ విషయాన్ని అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించేందుకు ప్రయత్నిస్తూనే ఉంటా. అసలు కొత్తగా వచ్చిన వారికి క్రికెట్‌పై ఎలాంటి ఆసక్తి లేదు. పిసిబి రాజ్యాంగాన్ని నాశనం చేసేస్తారు. ఇది రాజకీయ ప్రతీకారంగా మారింది. దీనికి పిసిబి బలిపశువు కానుంది అని రమీజ్ రజా తీవ్ర వ్యాఖ్యలు చేశాడు.



# భారత్‌కు కలిసొచ్చిన 50 ఓవర్ల ఫార్మాట్

**న్యూఢిల్లీ:** ఈ యేడాదిలో భారత జట్టు తమ చివరి క్రికెట్ మ్యాచ్ ఆడేసింది. ఢాకాలోని షేర్ ఎ బంగ్లా స్టేడియం వేదికగా జరిగిన టెస్టు మ్యాచ్‌లో పోరాడి గెలిచింది. దీంతో 2022లో తమ క్యాంపెయిన్‌ను విజయంతో ముగించినట్లయింది. అయితే ఈ యేడాది మొత్తం చూసుకుంటే ఒక్కో ఫార్మాట్లో భారత జట్టు ఒక్కోలా ప్రదర్శన చేసింది. ఒకసారి 2022లో టీమిండియా అన్ని ఫార్మాట్లలో ఎలా రాణించిందంటే టీమిండియా ఈ యేడాది కొద్దోగొప్పో ఫర్వాలేదనిపించిన ఫార్మాట్ టెస్టులే. ఏడాది ఆరంభంలో ఇంగ్లండ్ చేతిలో ఒక టెస్టు మ్యాచ్ ఓడిన భారత్ ఆ తర్వాత సౌతాఫ్రికా చేతిలో రెండు టెస్టు మ్యాచ్‌ల్లో ఓటమి పాలైంది. ఆ తర్వాత స్వదేశంలో శ్రీలంకపై సిరీస్ వైట్ వాష్ చేసింది. తాజాగా బంగ్లాదేశ్‌పై కూడా సిరీస్ క్లీన్ స్వీప్ చేసింది. ఈ ఏడాది మొత్తం ఏడు టెస్టు మ్యాచ్‌లు ఆడిన భారత జట్టు అందులో నాలుగు గెలిచింది. అయితే సౌతాఫ్రికా, ఇంగ్లండ్ వంటి బలమైన జట్ల చేతిలో ఓడిపోవడం గమనార్హం. గెలిచిన టెస్టుల్లో భారత ప్రత్యర్థులు పసికూన జట్లు అయిన శ్రీలంక, బంగ్లాదేశ్. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో భారత్‌కు బాగా అచ్చొచ్చిన ఫార్మాట్ 50 ఓవర్ల ఫార్మాటే. కానీ ఈ ఏడాది ఈ ఫార్మాట్లో కూడా భారత్ ఆశించినంతగా రాణించలేదు. ఈ క్యాలెండర్ ఇయర్‌లో భారత జట్టు మొత్తం 24 వన్డేలు మ్యాచ్‌లు ఆడింది. వీటిలో 14 మ్యాచుల్లో టీమిండియా విజయాలు నమోదు చేసింది. రెండు మ్యాచులు ఫలితం తేలలేదు. మిగిలిన ఎనిమిది మ్యాచుల్లో ఓటములు చవిచూసింది. ఏడాది చివర్లో న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌లతో జరిగిన వన్డే సిరీసుల్లో భారత్ ఓడిపోవడం కూడా ఈ ఏడాది భారత అభిమానులకు మింగుడు పడని విషయమే. ఇక ఎగ్జయిటింగ్‌గా ఉండే టీ 20 ఫార్మాట్‌లో భారత జట్టు రికార్డు అంతంతమాత్రంగానే ఉండటం గమనార్హం. ఈ ఏడాదిలోనే ఆసియా కప్, టీ20 వరల్డ్ కప్ కూడా జరిగిన సంగతి తెలిసిందే. దీంతో భారత జట్టు మొత్తం 40 అంతర్జాతీయ టి20 మ్యాచులు ఆడింది. వీటిలో వెస్టిండీస్‌తో ఆడిన 8 మ్యాచుల్లో ఏడింట భారత్ పై చేయి సాధించింది. అదే సమయంలో ఇంగ్లండ్, సౌతాఫ్రికా వంటి బలమైన జట్లపై మాత్రం అంత గొప్ప రికార్డు సాధించలేదు. ఈ జట్లపై భారత్ విజయాల శాతం 50 శాతంగా ఉంది. అయితే ఓవరాల్‌గా చూసుకుంటే 40 మ్యాచుల్లో భారత జట్టు 28 విజయాలు నమోదు చేసింది. సౌతాఫ్రికాతో జరగాల్సిన ఒక మ్యాచ్ ఫలితం తేలకపోగా న్యూజిలాండ్‌తో జరిగిన ఒక మ్యాచ్ డిఎల్ఎస్ విధానంలో డ్రా అయింది.

# మ్యాచ్‌లో అన్రిచ్ నోర్జేను ఢీకొట్టిన స్పైకామ్!

### మైదానంలోనే కుప్పకూలిన ఆటగాడు

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న రెండో టెస్ట్‌లో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. ఈ మ్యాచ్ అధికారిక బ్రాడ్‌కాస్టర్ ఫాక్స్ స్పోర్ట్స్‌కు చెందిన స్పైడర్ క్యామ్ సౌతాఫ్రికా స్టార్ పేసర్ అన్రిచ్ నోర్జేను బలంగా ఢీకొట్టింది. దాంతో అతను మైదానంలో కుప్పకూలాడు. అదృష్టవశాత్తు అతనికి గాయాలు కాకపోయినా ఈ అనూహ్య ఘటనకు సంబంధించిన వీడియో




నెట్టింట వైరల్‌గా మారింది. ఈ విచిత్రకర ఘటనపై బిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆట రెండో రోజు ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకుంది. బ్యాక్‌వార్డ్ స్క్వేర్ లెగ్‌లో ఫీల్డింగ్ పొజిషన్‌కు అన్రిచ్ వెళుతుండగా వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన ఒక స్పైడర్ కెమెరా అతడిని బలంగా ఢీకొట్టింది. దాంతో అతను ఒక్కసారిగా కిందపడిపోయాడు. ఊహించని పరిణామంతో షాక్ తిన్న అన్రిచ్ నేల మీద అలానే ఉండిపోయాడు. అతను పడిపోవడం చూసి దక్షిణాఫ్రికా ఆటగాళ్లు పరుగున వచ్చారు. ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ కూడా వచ్చి అన్రిచ్ పరిస్థితి తెలుసుకున్నాడు. మైదానంలో 360 డిగ్రీ వ్యూ కోసం స్పైడర్ కెమెరాలను ఉపయోగిస్తారు. ఇవి ఫీల్డర్ల మీద నుంచి వెళుతూ సమాచారాన్ని చేరవేస్తాయి. అయితే ఫాక్స్ స్పోర్ట్స్‌లో పరోక్షంగా ఆసీస్‌కు అండగా నిలుస్తుందని, ఉద్దేశ పూర్వకంగానే అన్రిచ్ నోర్జను గాయపరచాలని చూసిందని ఓ నెటిజన్ ఆరోపించాడు. ఫస్ట్ స్పెల్‌లో అన్రిచ్ ఆస్ట్రేలియా ఆటగాళ్లను వణికించాడని, దాంతో ఇలా చేశారని కామెంట్ చేశాడు. ఇంకొందరు స్పైడర్ క్యామ్ వాడవద్దని పేర్కొన్నారు. ఈ మ్యాచ్‌లో డేవిడ్ వార్న్ డబుల్ సెంచరీతో చెలరేగడంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 91 ఓవర్లలో 3 వికెట్లకు 386 పరుగులు చేసింది. 45,1 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఆస్ట్రేలియా, భారీ స్కోర్ దిశగా దూసుకెళుతోంది. వార్నర్‌కు తోడుగా స్టీవ్ స్మిత్ 85తో రాణించాడు. ప్రస్తుతం క్రీజులో ట్రావిస్ హెడ్, అలెక్స్ క్యారీ ఉన్నారు. ప్రస్తుతం ఆసీస్ ఆధిక్యం 197 పరుగులకు చేరింది. సౌతాఫ్రికా బౌలర్లలో అన్రిచ్ నోర్జే, రబడా తలో వికెట్ తీసారు. డేవిడ్ వార్నర్‌తో పాటు కామెరూన్ గ్రీన్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగారు.


# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ సానుకూల సంకేతాలు మంగళవారం సూచీలకు దన్నుగా నిలిచాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన మార్కెట్లు కాసేపటికే ఒడుదుడుకుల్లోకి జారుకున్నాయి. మధ్యాహ్నం తర్వాత కొనుగోళ్ల అండతో పుంజుకొని ఇంట్రాడే గరిష్టాలకు చేరాయి. విదేశీయులపై ఉన్న క్వారంటైన్ ఆంక్షల్ని సడలించడం ద్వారా చైనా జీరో కొవిడ్ విధానికి పూర్తిగా స్వస్తి పలికినట్లైంది. దీంతో వ్యాపార కార్యకలాపాలకు అడ్డంకులు తొలగిపోయే అవకాశం ఉందన్న అంచనాలు మార్కెట్ల సెంటిమెంటును పెంచాయి. ఈ కారణంతోనే ఆసియా-పసిఫిక్ సూచీలు కూడా మంగళవారం పుంజుకున్నాయి. ఉదయం సెన్సెక్స్ 60,861.41 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 361.01 పాయింట్లు పెరిగి 60,927.43 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 18,089.80 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 117.70 పాయింట్ల లాభంతో 18,132.30 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.81 వద్ద స్థిరపడింది. టాటా స్టీల్, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టి, ఏసియన్ పెయింట్స్, విప్రో, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంకు, టైటాన్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టెక్నోక్రాట్ ఇండస్ట్రీస్ బైబ్యాక్‌ను ప్రకటించింది. ఒక్కో షేరును రూ.1000 వద్ద 15 లక్షల ఈక్విటీ షేర్లను కొనుగోలు చేస్తామని తెలిపింది. షేరు విలువ మంగళవారం 1.85 శాతం పెరిగి రూ.905.15 వద్ద నిలిచింది. అదీని టోటల్ గ్యాస్ నుంచి రూ.75 కోట్లు విలువ చేసే ఆర్డర్ లభించిన నేపథ్యంలో ట్రైమ్ టెక్నోప్లాస్ట్ షేరు ధర ఇంట్రాడేలో 19శాతానికిపైగా పెరిగింది. చివరికి 5.78 శాతం పెరిగి రూ.88.70వద్ద నిలిచింది.



# జొమాటో ఐపిఒ భేష్

**ముంబై, డిసెంబరు 27:** దేశంలోని ఫుడ్ డెలివరీ వ్యాపారంలో అగ్రగామిగా కొనసాగుతున్న జొమాటో స్టార్టప్ గత యేడాది మార్కెట్లోకి ఐపిఒగా వచ్చింది. అయితే ఆ సమయంలో చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్లు ఈ కంపెనీ ఐపిఒలో డబ్బు పెట్టుబడిగా పెట్టేందుకు ముందుకొచ్చారు. అయితే లిస్టింగ్ సమయంలో షేర్లు పొందిన వారు మంచి లాభాలను ఆర్జించారు కూడా. అలా ఒక వ్యక్తి ఏకంగా కోట్లు సంపాదించారు. భారత్ పే సహ వ్యవస్థాపకుడు అష్నీర్ గ్రోవర్ వ్యాపార ప్రపంచంలో పరిచయం అవసరం లేని వ్యక్తి. గ్రోవర్ కూడా జొమాటో ఐపిఒలో పెట్టుబడి పెట్టారు. అయితే జొమాటో షేర్ల లిస్టింగ్ రోజున కేవలం 8 నిమిషాల్లోనే రూ.2,25 కోట్లను ఆయన ఆర్జించారు. ఈ విషయాలను ఆయన తాజాగా వెల్లడించారు. ఇందుకోసం జొమాటో షేర్లలో దాదాపు రూ.100 కోట్లను ఇన్వెస్ట్ చేసినట్లు వెల్లడించారు. ఆ తర్వాత కోటక్ గ్రూప్‌తో వివాదం కారణంగా నైకా ఐపిఒలో బెట్టింగ్‌లో కోల్పోయినట్లు తన పుస్తకంలో వెల్లడించారు. జొమాటో ఒక్కో షేరు ఇష్యూ ధర




రూ.76కు కంపెనీ విడుదల చేయగా, లిస్టింగ్ సమయంలో షేర్లు రూ.115 వద్ద మార్కెట్లోకి వచ్చాయి. అష్నీర్ గ్రోవర్ తాను కొన్ని షేర్లను రూ.136 ధర వద్ద విక్రయించారు. ఆ సమయంలో వడ్డీ ఖర్చులతో కలుపుకుని ఒక్కో షేర్ ధర రూ.82-85 వద్ద ఉంది. అలా ఆయన మొత్తంగా రూ.2.25 కోట్లను ఆర్జించారు. అయితే జొమాటో షేర్లనుంచి బంపర్ లాభాలను ఆర్జించిన తర్వాత షేర్ ధర క్రాష్ కావడంతో గ్రోవర్ రూ.25 లక్షల నష్టాన్ని చవిచూశారు. టెక్ స్టార్టప్ షేర్లు ప్రస్తుతం ఇష్యూ సమయంలో ఉన్న ధర కంటే తక్కువకు ట్రేడవుతున్నాయి.

# భారత్‌ను వదిలి వెళ్లిపోతున్న సంస్థలివే!

**ముంబై, డిసెంబరు 27:** భారీ వ్యాపారాల ఆశలతో భారత మార్కెట్లో ప్రవేశించిన పలు బహుళజాతి దిగ్గజాలు (ఎంఎన్‌సి) తమ అంచనాలకు తగ్గట్టుగా ఇక్కడ పరిస్థితులు కనిపించకపోతుండడంతో ఆలోచనలో పడుతున్నాయి. నిష్క్రమించడమో లేక వ్యాపారాల పరిమాణాన్ని తగ్గించుకోవడమో చేస్తున్నాయి.

గత దశాబ్ద కాలంలో నిష్క్రమించిన హోల్సిమ్, ఫోర్డ్, కెయిర్న్, డైచీ శాంకో వంటి సంస్థల బాటలోనే తాజాగా జర్మనీ హోల్‌సేల్ దిగ్గజం మెట్రో కూడా చేరింది. స్థానికంగా తీవ్ర పోటీ నెలకొనడం, అంతర్జాతీయంగా మార్కెట్ ప్రాధాన్యతలుచ వ్యాపార విధానాలు మారిపోతుండడం, పన్నుపరమైన వివాదాల్లో ఏకపక్ష నిర్ణయాలు, పెరిగిపోతున్న నష్టాలు మొదలైనవి ఎంఎన్‌సిల నిష్క్రమణకు కారణాలుగా ఉంటున్నాయని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ఎనిమిదేళ్ల క్రితం ఫ్రాన్స్‌కి చెందిన క్యారీఫోర్ భారత్‌లో తమ హోల్‌సేల్ వ్యాపారాన్ని మూసేసింది. 19యేళ్ల కింద భారీ అంచనాలతో భారత మార్కెట్లోకి అడుగుపెట్టిన మెట్రో ప్రస్తుతం తమ వ్యాపారాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్‌కి విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ వ్యాపారంలో మార్జిన్లు అత్యంత తక్కువగా ఉండడమే క్యారీఫోర్ వంటి ఎంఎన్‌సిలు నిష్క్రమిస్తుండటానికి కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. దేశీయంగా రిటైల్ రంగంలో రిలయన్స్ వంటి బడా కంపెనీలకు అనుకూలంగా కన్సాలిడేషన్ చోటు చేసుకుంటోందని వారు తెలిపారు. దేశీయ సంస్థల హవా పెరుగుతుండడంతో ఎంఎన్‌సిల వాటా తగ్గుతూ వివిధ రంగాల్లో పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. పర్యావరణ అనుకూల వ్యాపారాలపై దృష్టిపెట్టేందుకే భారత్‌లో వ్యాపారాన్ని విక్రయిస్తున్నట్లు హోల్సిమ్ పేర్కొంది. ఇలా ఆయా ఎంఎన్‌సిల వ్యాపార కారణాల వల్లే అవి నిష్క్రమిస్తున్నాయే తప్ప నియంత్రణ సంస్థలు, చట్టాలపరమైన అంశాల వల్ల కాదని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడ్డాయి. అలాగే అంతర్జాతీయంగా మాతృ సంస్థ పాటించే విధానాలకు అనుగుణంగా ఇక్కడి వ్యాపార నిర్వహణ లేకపోవడం వల్ల కూడా కొన్ని ఎంఎన్‌సిలు తప్పుకోవాలని నిర్ణయం తీసుకుంటున్నట్లు పేర్కొన్నాయి. మార్జిన్లు అంతగా లేకపోవడానికి తోడు భౌతిక స్టోర్స్ ద్వారా నిర్వహించే వ్యాపారాలకు ఆన్‌లైన్ మాధ్యమాల నుంచి పోటీ పెరగడం కూడా ఇందుకు కారణమని అభిప్రాయపడ్డాయి.




# చందాకొచ్చర్ దంపతుల పిటిషన్ తిరస్కరణ!

**ముంబై, డిసెంబరు 27:** విడియోకాన్ గ్రూప్ మోసపూరిత రుణాల వ్యవహారంలో ఐసిఐసిఐ బ్యాంకు మాజీ సిఇఒ చందాకొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్‌లను ముంబై కోర్టులో తిరస్కరణ ఎదురైంది. గత వారాంతం సిబిఐ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ అత్యవసర విచారణ జరపాలని కొచ్చర్ దంపతులిద్దరూ వేసిన పిటిషన్‌ను కోర్టు నిరాకరించింది. వచ్చే నెల 2వ తేదీన సాధారణ విచారణ నిమిత్తం కోర్టుకు రావాలని సూచించింది. ఐసిఐసిఐ బ్యాంకు మోసపూరిత రుణాల మంజూరు చేసిన కేసులో ఈ నెల 23న సిబిఐ కొచ్చర్ దంపతులను అరెస్ట్ చేసింది. ప్రత్యేక కోర్టు ఇద్దరినీ మూడు రోజుల రిమాండ్ విధించగా, అదనపు గడువు కావాలని సిబిఐ అప్పీల్‌చేయగా, కోర్టు 28వ తేదీ వరకు రిమాండ్ పొడిగించింది. ఇదే సమయంలో కొచ్చర్ దంపతులు మనీలాండరింగ్ కేసులో సిబిఐ అరెస్ట్ అక్రమమని, దీనిపై అత్యవసర విచారణ నిర్వహించాలని ముంబై కోర్టును ఆశ్రయించారు. దీనికి కోర్టు నుంచి తిరస్కరణ ఎదురైంది.




# వాణిజ్యం

# బులియన్ మార్కెట్ కళకళ

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** సానుకూల ప్రపంచ పవనాల మధ్య మంగళవారం బంగారం ధర ఎక్కువగా ట్రేడవుతోంది. ఈ క్రమలో వెండి ధర కూడా 0.25శాతం పెరిగింది. మల్టీ కమోడిటీ ఎక్చేంజ్‌లో బంగారం ఫిబ్రవరి ఫ్యూచర్స్ రూ.76 లేదా 0.14శాతం పెరిగి 10 గ్రాములకు రూ.54,753 వద్ద ట్రేడవుతున్నాయి. అలాగే ఎంసిఎక్స్‌లో వెండి ఫ్యూచర్స్ కిలో రూ.175 పెరిగి రూ.69,250 వద్ద ట్రేడవుతోంది. డాలర్ దూకుడు తగ్గడం కూడా బంగారం ధరల పెరుగుదలకు కారణంగా నిలుస్తోంది. మిశ్రమ యుఎస్ ఆర్థిక డేటా, ముడి చమురు లాభాల తర్వాత బులియన్లు వారి కనిష్ట స్థాయిల నుంచి కోలుకున్నాయి. ఫెడ్ వడ్డీరేట్ల పెంపును నెమ్మదింప చేస్తుందని మార్కెట్లు ఆశతో ఉన్నాయి. అయితే ఈ క్రమంలో బంగారం ధర రూ.55వేల స్థాయిని తిరిగివ చేరకుంటుందని వారు అంచనా వేస్తున్నారు. సుదీర్ఘ క్రిస్మస్ వారాంతం తర్వాత ట్రేడింగ్ కొంత మందగించింది. అంతర్జాతీయంగా అనేక సమస్యలు ఉన్నప్పనటికీ, ఆందోళనల మధ్య సురక్షితమైన స్వర్గధామంగా ఉన్న బంగారం డిమాండ్ బలంగా ఉంటుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర హైదరాబాద్‌లో రూ.54,480 వద్ద, విజయవాడలో రూ.54,480, బెంగళూరులో రూ.54,510, చెన్నైలో రూ.55,480, ఢిల్లీలో రూ.54,630, ముంబైలో రూ.54,480, కోల్‌కతాలో రూ.54,480 వద్ద కొనసాగుతున్నాయి. కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.745వేలు,



విజయవాడలో రూ.74వేలు, ముంబై, చెన్నైలలో 71,100 రూపాయల, కోల్‌కతాలో 74,100 రూపాయల వద్ద ఉన్నాయి.

# సిఇఒ, ఐటి ఫ్రెషర్స్ వేతనాల్లో తేడాలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** మిగిలిన రంగాలతో పోలిస్తే ఐటి పరిశ్రమ వృద్ధి అత్యంత వేగవంతంగా పెరుగుతోంది. ఐటి కంపెనీల్లోని ఉద్యోగుల వేతనాలు కూడా అదేస్థాయిలో ఉంటాయి. అయితే ఇటీవల ఓ నివేదిక ప్రకారం, గత పదేళ్ల కాలంలో ఐటి రంగంలోని కంపెనీల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, ఫ్రెషర్ల మధ్యజీతాల పెరుగుదలలో భారీవ్యత్యాసం ఉందని తేలింది. ఐటి సంస్థల సిఇఒల వేతనం 10యేళ్లలో ఏకంగా 1,500 శాతం పెరగడం విశేషం. కంపెనీల సిఇఒలు, ఫ్రెషర్ల సగటు జీతాల విశ్లేషణ, ఆదాయ డేటా ఆధారంగా గత 10యేళ్లలో ఫ్రెషర్ల జీతాలు కేవలం 46.94 శాతం పెరిగితే సిఇఒల జీతం మాత్రం 1,492.27 శాతం పెరిగినట్లు నివేదిక పేర్కొంది. ఇన్ఫోసిస్ మాజి సిఎఫ్ఒ, బోర్డు సభ్యుడు టివి మోహన్ దాస్ పాయ్ దీనిపై స్పందిస్తూ, 10-12 యేళ్ల క్రితం కంపెనీలు ఫ్రెషర్లకు చెల్లించే రూ.3.5-4 లక్షల జీతమే ఇప్పుడూ ఇస్తున్నాయి. ఇదే సమయంలో మేనేజర్లు, సీనియర్ల జీతం మాత్రం 4-7రెట్లు పెరిగిందన్నారు. హెచ్‌సిఎల్ టెక్ మాజీ సిఇఒ వినీత్‌నాయర్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ స్థాయిలో సిఇఒలు, ఫ్రెషర్ల జీతాల మధ్య తేడా ఉండడం దురదృష్టకరం. సంస్థ అభివృద్ధిలో ఉద్యోగులు పోషించే కీలకపాత్రను గుర్తించాలి. కంపెనీల మార్కెటింగ్ ఖర్చులో కొంత ఉద్యోగులకు కేటాయిస్తేసంస్థల రాబడి అనేక రెట్లు పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.